

epaper.prajakalam.in
www.prajakalam.in

ప్రజా కలం

PRGI No: APTEL/26/A6182

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

గురువారం | 30-07- 2026 | సంపుటి: 01, సంచిక: 05, గుంటూరు. | పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

తయారీ రంగంపై తైవాన్ ఆసక్తి

సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌తో ఆ దేశ కంపెనీల ప్రతినిధుల బృందం భేటీ పారిశ్రామిక విధానాలు వివరించిన సీఎం

అమరావతి జూలై 29 (ప్రజా కలం ప్రతినిధి)

ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు నవ అధునాతన, సాంకేతిక రంగాల్లో పెట్టుబడులకు తైవాన్ కంపెనీలు ఆసక్తి చూపా యి. ఏపీతో భాగస్వామ్యాన్ని మరింత పెంచుకునే దిశగా ఆ దేశ పారిశ్రామిక ప్రతినిధుల బృందం సీఎం చంద్రబాబుతో చర్చలు జరిపింది. తైవాన్ కం పెనీలు, పరిశ్రమలకు చెందిన ఉన్నతస్థాయి ప్రతినిధుల బృందం బుధవారం సచివాలయంలో సీఎంను కలిసింది. తైవాన్‌కు చెందిన డెల్టా ఎలక్ట్రానిక్స్, బెన్ క్యూ, సీబీటీసీ బ్యాంక్, డైమెర్కో, మాస్టర్ హిల్, నాన్ పావోరెసిన్స్, ఎవర్ క్లియర్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్, షెంగ్ హుయ్ టెక్, టెక్ టాప్ ఇంజనీరింగ్, కేఎస్ టెర్మినల్స్, శాండ్‌సన్, జిలీ కనస్ట్రక్షన్స్ అండ్ ఇంజనీరింగ్, కపెల్లా స్టోర్స్ వంటి అంతర్జాతీయ స్థాయి సంస్థల ప్రతినిధులు వివిధ అంశాలపై చర్చలు జరిపారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పారిశ్రామిక అనుకూల విధానాలు, ప్రపంచస్థాయి మౌలిక వసతులు, పోర్టులు, ఎయిర్‌పోర్టులు, రైలు, రోడ్డు మార్గాలు వంటి పటిష్ఠ లాజిస్టిక్స్ నెట్‌వర్క్ సహా ఏపీలోని తయారీరంగ ఎకో సిస్టమ్ గురించి ఆ బృందానికి సీఎం చంద్రబాబు వివరించారు. ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు, ఐటీ అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్ సహా ఎగుమతి ఆధారిత పరిశ్రమలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడిదారులకు వేగంగా అనుమతులు జారీ చేయడంతో పాటు పూర్తి స్థాయి ప్రోత్సాహాన్ని అందించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భారత్‌లో తమ దేశానికి చెందిన సంస్థలు ఇప్పటికే తయారీ రంగంలో కీలకంగా ఉన్నాయని తైవాన్ ప్రతినిధులు సీఎంకు వివరించారు. ఏపీలో తమ కార్యకలాపాలను విస్తరించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించారు. తయారీ రంగం, సాంకేతికత, పారిశ్రామికాభివృద్ధిలో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని, ఈచర్చల సందర్భంగా అంగీకారం కుదిరింది.

శిక్షణపై లోకేశ్‌తో చర్చ

మంత్రి లోకేశ్‌తో తైవాన్ ప్రతినిధుల బృందం ప్రత్యేకం గా భేటీ అయ్యింది. ఏపీలో మా నవ వనరుల అభివృద్ధి, నైపుణ్యాల కల్పన, విద్యాపరమైన సహకారంపై చర్చించారు. తై వాన్‌కు చెందిన మాన్యుఫ్యాక్చరింగ్, టెక్నాలజీల్లో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా ఏపీ యువతకు తగిన నైపుణ్యం, సాంకేతిక శిక్షణ సహా, ఉన్నత విద్యకు సహకారంపై ప్రత్యేకంగా మాట్లాడారు. ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్ల తయారీ, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఇండస్ట్రియల్ ఆటోమేషన్, హెల్త్‌కేర్, ఇతర అత్యున్నత నైపుణ్య రంగాల్లో పరస్పర సహకారం అందించుకోవాలని నిర్ణయించారు. ప్రపంచ స్థాయి నైపుణ్య

గ్రిడ్‌ను నిర్మించడంతో పాటు మాండరిన్ భాషలో శిక్షణ, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా సర్టిఫికేషన్, ఇంటర్న్‌షిపలు, విద్యార్థి-ఫ్యాకల్టీ మార్పిడి కార్యక్రమాలు, సంయుక్త పరిశోధనలు, ఉద్యోగ-సన్నద్ధత కార్యక్రమాలపై కూడా చర్చలు జరిగాయి. తైవాన్-ఏపీ మధ్య ఈ సమావేశం మైలురాయిగా నిలుస్తుందని అభివర్ణిస్తున్నారు.

నేరగాళ్లకు పరామర్శలేమిటి?: చంద్రబాబు

'వ్యవస్థలను నిర్మించేందుకు ఎవరైనా రాజకీయాల్లోకి వస్తారు. కానీ వ్యవస్థల్ని నాశనం చేయడమే లక్ష్యంగా గొడ్డలి పార్టీ నేతలు పనిచేస్తున్నారు' అని సీఎం చంద్రబాబు అన్నారు. బుధవారం టీడీపీ నేతలతో భేటీ అయ్యారు. సీదిరి అప్పలరాజు పరామర్శకు జగన్ గురువారం వెళుతున్న విషయాన్ని నేతలు చెప్పారు. బాబు స్పందిస్తూ... 'గొర్రెల కాపరి చనిపోతే సాక్ష్యాలు తారుమారు చేసి ఇంకొకరి జీవితాన్ని బలిచేద్దామనుకున్న వారిని పరామర్శించి జగన్ ఏం సందేశం ఇద్దామనుకుంటున్నారు? నేరస్థులను తయారు చేయడం, వారితో నేరాలు చేయించడం.. జైలులో పెడితే పరామర్శించడం.. ఇదే జగన్ నైజం.' అన్నారు.

భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రధాని భోగాపురం పర్యటనకు భారీ బందోబస్తు

విజయనగరం, జూలై 29 (ప్రజా కలం ప్రతినిధి)

భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ ఎయిర్‌పోర్టును జాతికి అంకితం చేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ఆగస్టు 1న ఇక్కడకు రానున్నారు. ఈ నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను కట్టుదిట్టం చేశారు. భద్రతా ఏర్పాట్లు ఇలా.. ప్రధాని మోదీ పర్యటన దృష్ట్యా భద్రతను 4 సెక్టార్లుగా విభజించారు. సుమారు 60ఎకరాల సభా వేదికతోపాటు విమానాశ్రయం నుంచి వేదిక వరకు ఉన్న మార్గాన్ని ప్రధాని భద్రతా సిబ్బంది బుధవారం ఆధీనం లోకి తీసుకున్నారు. ఎస్పీజీ, సెక్యూరిటీ అధికారులు ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు.

సెక్టార్-1(జిల్లా, రాష్ట్ర పోలీసులు): ఎస్పీ దామోదర్ సారథ్యంలో విజయనగరం జిల్లా పోలీసు బలగాలతో పాటు ఐదు జిల్లాల నుంచి వచ్చిన 7వేల మంది పోలీసులను విమానాశ్రయం మొత్తం మోహరించారు. డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా నేతృత్వంలో పెద్దసంఖ్యలో పోలీసు సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారు. సెక్టార్-2 (ప్రత్యేక భద్రతా దళాలు): స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్(ఎస్పీజీ) ప్రధాని ప్రత్యక్ష భద్రతకు బాధ్యత వహిస్తుంది. రాష్ట్రానికి చెందిన ఆక్టోపస్, గ్రేహౌండ్స్ కమెండో దళాలను కీలక ప్రాంతాల్లో మోహరించారు. బీసీఏఎస్ సిబ్బంది ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు.

సెక్టార్-3(ఇంటెలిజెన్స్, ఇతర ఏజెన్సీలు): వేదిక చుట్టుపక్కల, హోటళ్లు, లాడ్జీల్లో నిఘా పెట్టేందుకు ఐబీ, స్టేట్ ఇంటెలిజెన్స్ సిబ్బందిని వినియోగిస్తున్నారు. వేదిక, పార్కింగ్ ప్రాంతాలు, ఇతర ప్రత్యేక మార్గాలను డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ పరిశీలిస్తాయి. కంట్రోల్ రూం నుంచి సీసీ టీవీల ద్వారా నిర్విరామంగా నిఘా ఉంచుతారు.

సెక్టార్-4(సహాయక విభాగాలు):

సుమారు 10వేల వాహనాలకు పార్కింగ్ సౌకర్యంతోపాటు పొరుగు జిల్లాల నుంచి వచ్చే వాహనాలను ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక మార్గంలోకి మళ్లిస్తారు. అగ్ని ప్రమాదాల నివారణకు ఫైర్ సిబ్బంది వాహనాలను సిద్ధం చేశారు.

తరువాయి 2వ పేజీలో...

ఆగస్టు 3లోగా 100 శాతం
డిజిటలైజేషన్ పూర్తి చేయాలి

- సీఈవో సుదర్శన్ రెడ్డి

హైదరాబాద్, జూలై 29 (ప్రజాకలం) :

ఓటరు జాబితా సవరణ కేవలం తప్పులు లేని ఓటర్ల జాబితా కోసమేనని తెలంగాణ ఎన్నికల సంఘం సీఈవో సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో ఎస్ఐఆర్ పురోగతిపై జిల్లా కలెక్టర్లతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఆగస్ట్ 3వ తేదీలోగా ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 76 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో 90 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందన్నారు. 8 నియోజకవర్గాల్లో 100 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేసినట్లు చెప్పారు. జీహెచ్ఎంసీతోపాటు రంగారెడ్డి, మేడ్చల్ తదితర పట్టణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నారు. డిజిటలైజేషన్‌లో నిర్లక్ష్యం వహిస్తే బీఎల్ఓలు, సూపర్‌వైజర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒకే కుటుంబ సభ్యుల ఓట్లన్నీ.. ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల సమావేశాలను వీడియో తీయాలని జిల్లా కలెక్టర్లను సీఈఓ ఆదేశించారు. వీఐపీ, వీవీఐపీ ఓటర్ల మ్యాపింగ్ చేపట్టాలని వారికి సీఈవో సుదర్శన్ రెడ్డి సూచించారు. ఎస్ఐఆర్‌కు సంక్షేమ పథకాలతో ఎలాంటి సంబంధం లేదని ఆయన పునరుద్ఘాటించారు.

హాట్‌స్పాట్‌లపై
ఫోకస్ పెట్టండి

- అధికారులకు జలమండలి ఎండీ ఆదేశాలు

హైదరాబాద్, జూలై 29 (ప్రజాకలం) :

నగరంలో భారీ వర్షాల నేపథ్యంలో అధికారులతో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు. హాట్‌స్పాట్లపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆదేశాలు జారీ చేశారు. ఉన్నతస్థాయి అధికారుల నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో పనిచేస్తూ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలన్నారు.

తరువాయి 2వ పేజీలో...

అంబర్ పేట మహంకాళి బోనాల ఉత్సవాలకు
విస్తృత ఏర్పాట్లు చేయండి

ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు

హైదరాబాద్, జూలై 29 (ప్రజాకలం) :

అంబర్‌పేట్ మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల ఏర్పాట్లపై ప్రభుత్వ సలహాదారు వి. హనుమంత రావు బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఆగస్టు 9న అంబర్ పేట్ మహంకాళి ఆలయంలో అమ్మవారి బోనాలు జరగనున్నందున ప్రభుత్వ యంత్రాంగం ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా జిహెచ్ఎంసి, ట్రాన్స్ కో, పోలీస్, జలమండలి, వైద్యారోగ్యశాఖ, కల్చరల్ డిపార్ట్ మెంట్ లు సమన్వయంతో విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ బోనాలకు అధికసంఖ్యలో భక్తులు పాల్గొంటున్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ బోనాల ఉత్సవాలను తెలంగాణ ప్రజలు అత్యంత వైభవోపేతంగా జరుపుకుంటారని, తెలంగాణ సంస్కృతిలో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఈ ఏడాది ఆషాఢ జాతర ఉత్సవాలు జూలై 16 నుంచి ఆగస్టు 13 వరకు జరుగుతున్నాయని అన్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల పరిధిలోని దేవాలయాల్లో నిర్వహించే బోనాల ఉత్సవాలకు సౌకర్యాల కల్పనలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా నిర్వహించే ఘటోత్సవాలు, బోనాల సమర్పణ, సాక సమర్పణ,

తరువాయి 2వ పేజీలో...

డయల్ యువర్ ఎమ్మెల్యేలో
జర్నలిస్టుల గోడుకు స్పందన

- అర్హులైన ప్రతి జర్నలిస్టుకూ ఇళ్ల స్థలాలు మంజూరు
-ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే విజయరమణారావు హామీ

4

కట్టిన వారం రోజుల్లోనే
కాళేశ్వరం ప్రాజెక్ట్ లీక్

కాళేశ్వరం నుంచి నీటి చుక్క వాడకుండా అత్యధిక ధాన్యం పండించిన తెలంగాణ
మూడేళ్లుగా నిరుపయోగంగా ఉన్న ప్రాజెక్టుకు రూ.16 వేల కోట్ల వడ్డీ రూపంలో కడుతున్నాం
కాళేశ్వరంపై బీఆర్ఎస్ పార్టీ పిచ్చి రాజకీయాలు : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

న్యూఢిల్లీ, జులై 29: కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీటి చుక్క కూడా వాడకుండా భారతదేశంలోనే అత్యధికంగా ధాన్యం పండించిన రాష్ట్రం తెలంగాణ అని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. న్యూఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన బుధవారం మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టిన వారం రోజుల్లోనే లీక్ అయిందన్నారు. ఈ విషయం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కి కూడా తెలుసునని పేర్కొన్నారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమణారెడ్డి సహా అధికారులపై చర్యలు తీసుకోవాలని చెప్పినా పట్టించుకోలేదని అన్నారు. సుమారు మూడేళ్లుగా

నిరుపయోగంగా ఉన్న ప్రాజెక్టుకు రూ. 16 వేల కోట్ల వడ్డీ రూపంలో కడుతున్నామని వివరించారు. కాళేశ్వరంపై బీఆర్ఎస్ పార్టీ పిచ్చి రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. కానీ ఆ ప్రాజెక్ట్‌తో తాము అలాంటి రాజకీయాలు చేయడం లేదన్నారు. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ బాధ్యత లేకుండా మాట్లాడడం దురదృష్టకరమని అన్నారు. ఇసుకలో కాళేశ్వరం ఫౌండేషన్ వేశారని గుర్తు చేశారు. ఐఐటీ బాంబే ఆఫ్రి కంపెనీతో సాయిల్ టెస్ట్ చేయించామని పేర్కొన్నారు.

తరువాయి 2వ పేజీలో...

కలం కౌంటర్



సౌర విద్యుత్ ఉత్పాదనలో
తెలంగాణపై దృష్టి ఎలా ఉంది..?

- లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

- పీఎం సూర్యఘర్ కింద సబ్సిడీలు, రుణాలు సులభతరం చేసినట్లు వెల్లడించిన కేంద్ర నూతన, పునరుత్పాదక శక్తి మంత్రి ప్రల్హాద్ జోషి

ఖమ్మం జులై 29(ప్రజా కలం న్యూస్)

గృహ వినియోగదారులకు విద్యుత్ బిల్లుల భారం తగ్గించడంతో పాటు, హరిత శక్తిని ప్రోత్సహించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన (గ్రావీ-సా+వీద్)' అమలు తీరుపై లోక్‌సభలో ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం ప్రశ్నించారు. తెలంగాణలో ప్రస్తుత పురోగతిపై ఆరా తీశారు. దీనికి కేంద్ర నూతన, పరుత్పాదక శక్తి మంత్రి ప్రల్హాద్ జోషి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. ఆ వివరాలు ఇలా.. దేశంలో కోటి ఇళ్లకు సోలార్ రూఫ్‌టాప్‌లు అమర్చాలనే లక్ష్యంతో.. రూ. 75,021 కోట్ల వ్యయంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. జూలై 2024 నాటికి దేశవ్యాప్తంగా వివిధ కేపాసిటీలలో మొత్తం 40,07,355 రూఫ్‌టాప్

సోలార్ సిస్టమ్స్ ఏర్పాటయ్యాయి. దీనిద్వారా 48,21,986 గృహాలు లబ్ధి పొందాయి.

తరువాయి 2వ పేజీలో...

ప్రధాని భోగాపురం పర్యటనకు భారీ బందోబస్తు

మొదటి పేజీ తరువాయి...

అంబులెన్స్‌లు, డాక్టర్లతో వైద్య బృందాలు అందుబాటులో ఉంటాయి. అనుకోని ఆకస్మిక ఘటనలు ఎదురైతే తక్షణమే సేవలు అందించేందుకు విపత్తు నిర్వహణ బృందాలు సిద్ధంగా ఉంటాయి.

జానపద ప్రదర్శనలతో మోదీకి స్వాగతం

ఎయిర్‌పోర్టుకు ఇప్పటికే డీజీసీఏ, ఏరోడ్రోమ్ లైసెన్స్, కస్టమ్స్, ఇమిగ్రేషన్ అనుమతులు వచ్చాయి. ప్రధాని సభకు వచ్చేవారికి క్యూలైన్లు, చెకింగ్ పాయింట్లు ఏర్పాటు చేశారు. ఉత్తరాంధ్ర సంస్కృతిని ప్రతిబింబించేలా జానపద ప్రదర్శనలతో మోదీకి స్వాగతం పలికేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

విమానాశ్రయం పరిసరాల్లో 130 మెడికల్ క్యాంపులు

విమానాశ్రయం ప్రారంభోత్సవానికి తరలివస్తున్న లక్షలాది మంది ప్రజలు, అభిమానుల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. దీనిలో భాగంగా విమానాశ్రయం పరిసరాల్లో 130 మెడికల్ క్యాంపులు నిర్వహించనుంది. వాటిలో థింసా నృత్యం ప్రదర్శించే 13వేల మంది విద్యార్థినుల కోసం 29 మెడికల్ క్యాంపులు, పార్కింగ్ వద్ద 104 వాహనాలు 10, 108 వాహనాలు 22, ఐసీయూ తరహా డబుల్ బెడ్ సేఫ్‌హౌస్, టెర్మినల్ సమీపంలో 10 బెడ్లతో తాత్కాలిక ఆస్పత్రులు 10 సిద్ధం చేశారు. వేదిక సమీపంలో 5 బెడ్లతో కూడిన సేఫ్‌హౌస్ ఏర్పాటు చేశారు. అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ వాహనాలు 22 ఉంటాయి. వైద్యసేవల కోసం 700 మందిని నియమించామని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి జీవ నరాణి చెప్పారు.

కంటోన్మెంట్ వన్ టైమ్ ఎమ్మెల్యేకు కమీషన్ తప్పనిసరి- కబీఆర్ఎస్ నేత మన్నె క్రిషాంక్

కంటోన్మెంట్ జూలై 29(ప్రజా కలం):

కంటోన్మెంట్ వన్ టైమ్ఎమ్మెల్యేకు ప్రతి అంశంలోనూ కమీషన్లు కావాలంటూ బీఆర్ఎస్ నేత మన్నె క్రిషాంక్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలతో పాటు కంటోన్మెంట్, మల్కాజ్‌గిరి ప్రాంతవాసులకు అత్యాధునిక వైద్య సేవలు అందించేందుకు అల్వాల్‌లో వెయ్యి పడకల టిమ్స్ ఆసుపత్రి నిర్మాణాన్ని మాజీ సీఎం కేసీఆర్ ప్రారంభించారని, అప్పట్లోనే దాదాపు తొంబై శాతం పనులు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ బృందంతో కలిసి మంగళవారం అల్వాల్ టిమ్స్ ఆసుపత్రి పనుల పురోగతిని సంబంధిత అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి క్రిషాంక్ పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి వ్యాఖ్యలే ఈ ప్రతిష్టాత్మక ఆసుపత్రి నిర్మాణ ఆలస్యానికి ప్రధాన కారణమని ఆరోపించారు.

తిరుమలగిరి చెరువు పనులు తాము ప్రారంభిస్తే, స్థానిక ఎమ్మెల్యే వెళ్లగానే ఆ పనులు నిలిచిపోయాయని, తాము నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలోనూ అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు.బాహుబలి సినిమాలోని మాహిష్మతి సామ్రాజ్యం లాగా నిర్మించిన అల్వాల్ టిమ్స్ ఆసుపత్రి ఇంతవరకు ఎందుకు పూర్తికాలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వయంగా టిమ్స్ పనులు తొంబై శాతం పూర్తయ్యాయని ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. రెండు వేల ఇరవై ఎనిమిది వరకు ఈ పనులను పూర్తి చేయకూడదని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారా అని నిలదీశారు. తమ ఆసుపత్రి సందర్శనపై స్థానిక ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకు పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేయడాన్ని క్రిషాంక్ తీవ్రంగా ఖండించారు. తాము పరిశీలిస్తున్న సమయంలోనే ఆసుపత్రి ప్రాంగణంలో విద్యుత్ సరఫరాను నిలిపివేశారని మండిపడ్డారు.

ఇది ప్రజల సొమ్ముతో నిర్మించిన ఆసుపత్రి అని, దీనిని సందర్శించడానికి ఎవరైనా రావచ్చునని స్పష్టం చేశారు. మిగిలిన కొద్దిపాటి పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, వచ్చే ఎన్నికల వరకు ఉద్దేశ పూర్వకంగానే ఆసుపత్రి ప్రారంభాన్ని జాప్యం చేస్తున్నారని ఆరోపించారు.రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలని హెచ్చరించారు.

‘60 రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తాం’

ఫిర్యాదు అందజేస్తున్న వినియోగదారుడు

పాచిపెంట రూరల్,

జూలై 29 (ప్రజా కలం ప్రతినిధి)

విద్యుత్ సమస్య లను 60 రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుం టామని సీజీఆర్ఎఫ్ సభ్యులు ఎస్.సుబ్బారావు, ఎం.విజ య చాముండి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో బుధవారం నిర్వహించిన విద్యుత్ సమస్యల పరిష్కార వేదికలో వారు 21 ఫిర్యాదులు స్వీకరించారు.

వ్యవసాయ మోటార్లకు అధిక బిల్లులు, విద్యుత్ స్తంభాల మార్పు, పాతలైన్ల స్థానంలో కొత్త లైన్లు, తరచూ ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం, విద్యుత్ అంతరాయాలపై పలువురు ఫిర్యాదు చేశారు. సమస్యలను పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని సభ్యులు హామీఇచ్చారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో సూపరింటెండెంట్ కె.త్రినాథ్ పాల్గొన్నారు.

కట్టిన వారం రోజుల్లోనే కాళేశ్వరం ప్రాజెక్ట్ లీక్

మొదటి పేజీ తరువాయి...

బ్యారేజీలు ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నాయని.. అంటే అది ఓపెన్ చేస్తే ప్రజలకు ఏమైనా అయితే ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ కక్కుర్తి, అసమర్థత వలన కాళేశ్వరం కూలిపోయిందని విమర్శించారు. అయితే కాళేశ్వరం విషయంలో తమకు రాజకీయ దురుద్దేశం లేదని స్పష్టం చేశారు. కాళేశ్వరం విషయంలో బిఆర్ఎస్ పార్టీ బూటకపు ప్రచారం చేస్తుందని ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజ్ నుంచి కన్నెపల్లి పంపు హౌస్‌కు18 కిలోమీటర్ల దూరం ఉందన్నారు. అన్నారం బ్యారేజ్‌కి రంధ్రాలు ఉన్నాయని CWPRS రిపోర్ట్ ఇచ్చిందని గుర్తు చేశారు. చీఫ్ మొదట ప్రిలిమినరీ రిపోర్ట్ నవంబర్ 23 ఇచ్చిందని అన్నారు. కమీషన్ల కోసం ఫౌండేషన్ చూసుకోకుండా కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌కు రూ. 1400 కోట్లు కాళేశ్వరం కాంట్రాక్టర్లు చెక్ రూపంలో ఇచ్చారని కల్వకుంట కవిత చెప్పారని..అది వాస్తవమని పేర్కొన్నారు. తనకు తెలిసి తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క ప్రాజెక్టు కూడా మేఘా సంస్థకు ఇవ్వలేదన్నారు. ఎన్డీఎస్ఏ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా సీబీఐకి లేఖ రాశామని చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి 24 గంటల్లో సీబీఐ విచారణ జరిపిస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. ధాన్యం కుంభకోణం చేసిన వారిని అరెస్ట్ చేస్తామన్నారు. ఖాదీజ టన్నులు తమ హయంలో పూర్తి చేసి ఎన్నికలకు వెళ్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.

హైడ్రాపై మంత్రి ఉత్తమ్ కీలక వ్యాఖ్యలు

హైడ్రాపై తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దగ్గర ఉన్న శాఖనని.. వారే దానిపై నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. హైడ్రాపై ముఖ్యమంత్రి మాట్లాడిన తర్వాత తాను మాట్లాడటం సబబు కాదని చెప్పుకొచ్చారు. మున్సిపల్ శాఖ సీఎం పరిధిలోనే ఉందని, ఆయనే నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు.

ఈనెల 31న ఎన్డీఎస్ఏ సమావేశం

కాళేశ్వరంపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) సమావేశం ఈనెల 31వ తేదీన నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీడబ్ల్యూసీ, తెలంగాణ ప్రభుత్వంతో ఈ సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. బుధవారం ఢిల్లీ వేదికగా మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. కాళేశ్వరంపై ఎలా ముందుకెళ్లాలనే విషయంపై ఈ సమావేశంలో చర్చిస్తామని అన్నారు. ఎన్డీఎన్ఏ అధికారులు లిఖితపూర్వకంగా ఇచ్చే సూచనల ప్రకారం ముందుకెళ్తామని స్పష్టం చేశారు.

మూడు బ్యారేజ్‌లను టెస్టింగ్ చేస్తున్నాం..

కాళేశ్వరంపై అంతర్జాతీయ నిపుణులతో, ఎన్డీఎస్ఏ అధికారులతో చర్చిస్తున్నామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. మూడు బ్యారేజ్‌లను టెస్టింగ్ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఐఐటీ బాంబే, ఆఫ్రో ఇండియాతో రిహబిలిటేషన్ డిజైన్స్ వర్క్ పూర్తి చేస్తామని వెల్లడించారు. వీలైనంత త్వరగా మరమ్మతులు చేపడతామని తెలిపారు. రైతులకు నీళ్లు ఇవ్వడానికి తాము అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు.

నాసిరకం డిజైన్‌తోనే కాళేశ్వరం కూలింది..

కాళేశ్వరాన్ని కేసీఆర్ ప్రభుత్వం సరిగ్గా కడితే ఈ సమస్య వచ్చేది కాదని మంత్రి ఉత్తమ్ అన్నారు. కాళేశ్వరం కూలిపోవడానికి ప్రధాన కారణం నాసిరకం డిజైన్, నాసిరకం నిర్మాణమేనని వెల్లడించారు. మాజీ మంత్రి కేటీఆర్ కంటే తెలివైన మేధావులు తమకు సలహాలు ఇస్తున్నారని చెప్పారు. కాళేశ్వరంపై ఇప్పుడు బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. తమకు ఎలాంటి రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. గేట్లు ఎత్తిపెట్టి ఫ్రీ ఫ్లోగా ఉండాలనే విషయాన్ని ఎన్డీఎస్ఏ అధికారులు స్పష్టం చేశారని అన్నారు. కాపర్ డ్యాం కట్టాలా, వద్దా అని ఎన్డీఎస్ఏ అధికారుల సలహా ప్రకారమే నడుచుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

వర్ధన్నపేటలో గురుపౌర్ణమి వేడుకలు

పురవీధుల్లో సాయినాథుని శోభాయాత్ర..

-మంగళహారతులు, పుష్పార్చనలతో మార్మోగిన వర్ధన్నపేట -సాయిబాబా ఆశీస్సులతో సుఖశాంతులు కలగాలని ప్రత్యేక ప్రార్థనలు

జూలై 29 (ప్రజాకలం ప్రతినిధి): వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రసిద్ధ సాయినాథుని ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. వ్యవసాయదారుడు, సాయిభక్తుడు తుమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు వర్ధన్నపేటతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఉదయం ప్రత్యేక పూజలు, అభిషేకాలు, వేద మంత్రోచ్ఛారణల మధ్య సాయినాథునికి మహామంగళహారతి నిర్వహించారు. అనంతరం అందంగా అలంకరించిన సాయినాథుని ప్రతిమను పురవీధుల్లో శోభాయాత్రగా ఊరేగించారు. శోభాయాత్ర సాగిన మార్గమంతా భక్తులు పూల వర్షం కురిపిస్తూ, కొబ్బరికాయలు కొట్టి, మంగళహారతులు ఇస్తూ తమ భక్తి భావాన్ని చాటుకున్నారు.“ఓం శ్రీ సాయినాథాయ నమః”, “సాయిరాం” నామస్మరణలతో పట్టణం ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో హారతులు పట్టగా, యువత సేవా కార్యక్రమాల్లో పాల్గొని ఏర్పాట్లను విజయవంతం చేశారు. శోభాయాత్ర అనంతరం ఆలయంలో ప్రత్యేక భజనలు, సత్సంగ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకుడు తుమ్మల శ్రీధర్ మాట్లాడుతూ, గురుపౌర్ణమి పర్వదినాన సాయిబాబా ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేకంగా ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన భక్తులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వర్ధన్నపేటలో గురుపౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరగడం స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

గల్లీ నుండి ఢిల్లీ వరకు బీసీ ఉద్యమ జ్వాలను రగిలిస్తాం

కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు బిసిలను ఏకం చేస్తాం

గల్లీ నుండి ఢిల్లీ వరకు ఉద్యమాన్ని విస్తరించిందికే ఆగస్టు 7న బెంగళూరులో జాతీయ ఓబీసీ మహాసభ నిర్వహిస్తున్నాం

బీసీ రిజర్వేషన్లు లేని మహిళా బిల్లు, డి లిమిటేషన్ నువ్వతిరేకిస్తున్నాం

పస్తుతం జరిగే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు పెట్టాల్సిందే

బీసీ లెక్కలు తీసి బీసీల వాటా తేల్చకపోతే జెన్ జీ ఉద్యమం ఇక్కడ కూడా మొదలైతది

ఓబీసీ మహాసభ పోస్టర్ ఆవిష్కరణలో కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ హెచ్చరిక

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి జూలై 29 : దేశంలో సగభాగానికి పైగా ఉన్న బీసీల హక్కుల సాధన కోసం కోట్లాదిమంది బీసీలను కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఏకం చేసి గల్లీ నుండి ఢిల్లీ వరకు బీసీ ఉద్యమ జ్వాలను రగిలిస్తామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు నేడు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దోమ వెంకటేష్ ఆధ్వర్యంలో టీఎన్జీవో భవన్ లో ఆగస్టు 7న బెంగళూరులో జరిగే జాతీయ ఓబీసీ మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్ ను బీసీ సంఘాలు,విద్యార్థి, యువజన, ఉద్యోగ సంఘాల నేతలతో కలిసి కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ ఆవిష్కరించారు

ఈ సందర్భంగా కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బిసి ఉద్యమాన్ని విస్తరించడానికి ఆగస్టు ఏడో తేదీన ప్రతి సంవత్సరం జాతీయ ఓబీసీ మాసభలను ప్రతి రాష్ట్రంలో నిర్వహిస్తున్నామని, ఇప్పటికే ఢిల్లీ, ముంబై, నాగపూర్, హైదరాబాద్, తిరుపతి, అమృత్ సర్, గోవా లో నిర్వహించి ఈసారి బెంగుళూరులో నిర్వహిస్తున్నామన్నారు, బెంగళూరులో నిర్వహించే ఈ సభకు దేశం నలుమూలల నుండి వేలాదిమంది ఓబీసీ ప్రతినిధులు హాజరవుతున్నట్లు ఆయన వెల్లడించారు దేశవ్యాప్తంగా జాతి జనగణలో బీసీ కులగనణ చేపట్టాలని, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోట కల్పించాలని, జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచాలని, చట్టసభలలో బీసీలకు 50% రాజకీయ రిజర్వేషన్ కల్పించాలనే ప్రధాన డిమాండ్ లపై జాతీయ సమావేశంలో చర్చించి భవిష్యత్ రాజకీయ కార్యాచరణ ప్రకటిస్తామని ఆయన తెలిపారు ముఖ్యంగా ప్రస్తుతం జరుగుతున్న వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం డిలీమిటేషన్ మరియు మహిళా బిల్లును పార్లమెంట్ లో ఆమోదించుకోవాలని చూస్తుందని, బీసీల రాజకీయ రిజర్వేషన్లు కల్పించకుండా మహిళా బిల్లు, డిలిమిటేషన్ బిల్లును పెట్టిన, ప్రతిపక్ష పార్టీలు పార్లమెంట్లో వ్యతిరేకించి ఆమోదించకుండా అడ్డుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు మహిళా బిల్లు, డీలిమిటేషన్ వలన బీసీలకు ఎలాంటి రాజకీయ ప్రయోజనం లేదని, కేవలం అగ్రకులాల రాజకీయ ప్రయోజనాల కోసమే మహిళా బిల్లు డీలిమిటేషన్ బిల్లును తీసుకొస్తున్నార్నారు. మహిళా బిల్లు డీలిమిటేషన్ మాటున మరొకసారి అగ్రకులాల భార్యలకు, కుమార్తెలకు, కుటుంబ సభ్యులకు చట్టసభలో ప్రవేశం దొరుకుతుందే తప్ప,బీసీలకు ఒరిగేది ఏమీ లేదన్నారు, బీసీ ఆకాంక్షలను గౌరవించకపోతే జెన్ జీ ఉద్యమ తరహాలోనే బీసీ ఉద్యమం దేశవ్యాప్తంగా మొదలు పెడతామని కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముకురాల చంద్రశేఖర్ గౌడ్, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొడుగు మహేష్ యాదవ్, బిసి విద్యార్థి సంఘం కోఆర్డినేటర్ కొప్పుల చందు గౌడ్, బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రానురి జ్ఞానేశ్వర్, మహమదాబాద్ మండల అధ్యక్షుడు వేణు గౌడ్ మధు, తదితరులు పాల్గొన్నారు..

హాట్‌స్పాట్‌లపై ఫోకస్ పెట్టండి

మొదటి పేజీ తరువాయి...

భారీ వర్షాల నేపథ్యంలో అధికారులను జలమండలి ఎండీ అప్రమత్తం చేశారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముంపు ప్రాంతాల్లో వరద నీటి తొలగింపు, సీవర్ జెట్టింగ్ యంత్రాల పనితీరును డీజీఎంలు తనిఖీ చేయాలన్నారు. రహదారులపై మ్యాన్‌హోళ్ల వద్ద సీవరేజీ ఓవర్‌ఫ్లో ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అశోక్ రెడ్డి సూచించారు. ఇళ్ల వద్ద నిల్వ ఉండే మురుగు నీటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని జీఎంలకు ఆదేశాలు జారీ చేశారు. లోతైన మ్యాన్‌హోళ్లు, మురుగు ఉప్పొంగే హాట్‌స్పాట్లను సందర్శించి తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి సరఫరా సమయంలో నీటి నాణ్యతను తప్పనిసరిగా పరీక్షించాలని ఆదేశించింది. తాగునీరు కలుషితం కాకుండా బస్తీలు, లోతట్టు ప్రాంతాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పనులు చేపట్టే ప్రతి ప్రాంతంలో తప్పనిసరిగా బారికేడ్లు ఏర్పాటు చేసి, ప్రజల భద్రతకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయి సిబ్బంది హెల్మెట్లు, గ్లౌజులు, గమ్‌బూట్లు ధరించి భద్రతా ప్రమాణాలు పాటించాలని జల మండలి ఎండీ ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో క్లోరిన్ మాత్రలు పంపిణీ చేయాల న్నారు. హైడ్రా, జీహెచ్ఎంసీ, పోలీసు శాఖ.. సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టాలని తెలిపారు. నగర ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ మ్యాన్‌హోల్ మూతలను తెరవకూడదని జలమండలి తరఫున విజ్ఞప్తి చేశారు. నీటి సరఫరా, సీవరేజీ సమస్యలపై జలమండలి కస్టమర్ కేర్ నంబర్ 155313కు ఫోన్ చేయాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి సూచించారు.

అంబర్ పేట మహంకాళి బోనాల ఉత్సవాలకు

విస్తృత ఏర్పాట్లు చేయండి

మొదటి పేజీ తరువాయి...

తొట్టెల ఊరేగింపులు, పోతురాజుల వీరంగాలు, రంగం కార్యక్రమాలు, గావుపట్టడం, సాగనంపు వంటి సంప్రదాయ కార్యక్రమాలు తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబిస్తా యన్నారు. ఆలయాల మౌలిక వసతుల మెరుగు దల, భక్తులకు సౌకర్యాల కల్పన, విద్యుత్ దీపా లంకరణలు, పుష్పాలంకరణలు, సీసీ కెమెరాలు, క్యూలైన్లు, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్య నిర్వహణ, వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా భారీ రద్దీ ఉండే దేవాలయాల వద్ద ప్రత్యేక ట్రాఫిక్ ప్రణాళికలు, అదనపు బస్సులు, వైద్య బృందాలు, భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. వృద్ధుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవాదాయశాఖ పై, దేవాలయాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధతో ప్రభు త్వం రూ. 20 కోట్ల నిధులను కేటాయించినందుకు సీఎంకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో శాసనమండలి సభ్యులు బల్మూర్ వెంకట్, బిసి సంక్షేమశాఖ కమిషనర్ బాలమాయదేవి, ఎస్ పిడిసిఎల్ ఎం.డి.జితేష్ వి.పాటిల్,సమాచార,పౌర సంబంధాలశాఖ అడిషనల్ డైరెక్టర్ డి.ఎస్. జగన్, జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్, వాటర్ వర్క్స్ జిఎం, ఆర్ టిసి ఇడి, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్, ఆలయ కమిటీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

సౌర విద్యుత్ ఉత్పాదనలో తెలంగాణపై దృష్టి ఎలా ఉంది..?

మొదటి పేజీ తరువాయి...

నేషనల్ పోర్టల్ ద్వారా ఇప్పటివరకు రూ. 39,930 కోట్ల విలువైన 21,31,331 రుణ దరఖాస్తులు మంజూరు కాగా, రూ. 31,652 కోట్ల మేర రుణాలు పంపిణీ అయ్యాయి.

సరళతర నిబంధనలు.. పథకం అమలును మరిం త వేగవంతం చేయడానికి కేంద్రం అనేక చర్యలు చేపట్టింది. దరఖాస్తు చేసుకున్న 7 రోజుల్లోగా సాంకేతిక అనుమతులు, నెట్-మీటరింగ్ ఏర్పాటు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. జాతీయ బ్యాంకులతో కూడిన అనుసంధానం ద్వారా... రుణాలను అందిస్తున్నారు. లోడ్ పెంపుదల పరి మితిని 10 కిలోవాట్ల వరకు పెంచడంతో పాటు భౌతిక ఒప్పందాల అవసరం లేకుండా ఆన్‌లైన్ విధానాన్ని సులభతరం చేశారు.

తెలంగాణలో కేపాసిటీల వారీగా సోలార్ ప్రగతి ఎంపీ రఘురాం రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రిత్వ శాఖ తెలంగాణ రాష్ట్రంలో వివిధ కేపాసిటీల వారీగా ఏర్పాటైన సిస్టమ్‌లు, లబ్ధి పొందిన కుటుంబాల వివరాలు ఇలా.

(Up to 2 kWp): రాష్ట్రంలో ఈ కేపాసిటీ కింద 98 సోలార్ సిస్టమ్‌లు ఏర్పాటవగా, దీని ద్వారా 144 కుటుంబాలు లబ్ధి పొందాయి.

(2 - 3 kWp): ఈ విభాగంలో 7,502 సిస్టమ్‌లు ఏర్పాటయ్యి, సరిగ్గా అదే సంఖ్యలో 7,502 కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చాయి.

(Above 3 kWp): భారీ కేటగిరీ అయిన ఈ విభాగంలో రాష్ట్రవ్యాప్తంగా 46,630 సోలార్ సిస్టమ్‌లు ఏర్పాటయ్యాయి, దీని ద్వారా 61,812 కుటుంబాలు లబ్ధి పొందాయని వివరించారు.

తెరపైకి జెన్జీ క్యాబినెట్

అవకాశం తనకే అంటున్న అనిరుధ్ రెడ్డి

మహబూబ్ నగర్ : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణ, ప్రక్షాళన ఊహాగానాలతో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కూడా రేసులోకి వచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై రెండున్నరేళ్లు పూర్తవుతున్న తరుణంలో, నూతనంగా విస్తరించే క్యాబినెట్‌లో తనలాంటి యువ ఎమ్మెల్యేలకు సముచిత స్థానం కల్పించాలని ఆయన అభిప్రాయపడ్డారు. పాలనలో కొత్త ఉత్సాహాన్ని నింపేందుకు యువ రక్తానికి మంత్రివర్గంలో చోటు కల్పించాల్సిన అవసరం ఉందనే చర్చ క్షేత్రస్థాయిలో నడుస్తోందని గుర్తుచేశారు. బహుశా జెన్ జీ ఉద్యమాలు జరుగుతున్నాయి కాబట్టి.. తనను జెన్ జీ ఖాతాలో వేసుకోవాలని ఆయన చెబుతున్నట్లుగా ఉంది.ప్రజాకాంక్షలకు అనుగుణంగా నూతన మంత్రివర్గ ఏర్పాటు జరగాలని ప్రజలు ఆశిస్తున్నారని అనిరుధ్ రెడ్డి తెలిపారు. క్షేత్రస్థాయిలో నిరంతరం ప్రజలతో మమేకమవుతూ, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడే యువ నాయకులను మంత్రులుగా చూడాలని తమ నియోజకవర్గాల ప్రజలతో పాటు రాష్ట్ర యువత కోరుకుంటోందని స్పష్టం చేశారు. పాలనలో మరింత వేగం పెంచేందుకు, సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయికి సమర్థవంతంగా తీసుకెళ్లేందుకు యువ నాయకత్వం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.మంత్రివర్గ పదవుల కేటాయింపు మరియు విస్తరణ అనేది పూర్తిగా కాంగ్రెస్ అధిష్టానం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిధిలోని అంశమని ఆయన స్పష్టం చేశారు. పార్టీ విజయం కోసం, ప్రభుత్వం బలోపేతం కోసం సీఎం రేవంత్ రెడ్డి మరియు ఏఐసీసీ నాయకత్వం ఏ నిర్ణయం తీసుకున్నా క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా, శాసన సభ్యుడిగా తాను దానికి సంపూర్ణంగా కట్టుబడి ఉంటానని తెలిపారు. అధిష్టానం ఇచ్చే ఏ బాధ్యతనైనా స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఇప్పటికే రెడ్డిసామాజికవర్గం నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో మల్ రెడ్డి రంగారెడ్డి, బోధన్ సుదర్శన్ రెడ్డితో పాటు చాలా మంది రేసులో ఉన్నారు. కొత్తగా అనిరుధ్ రెడ్డి కూడా రేసులోకి వచ్చారు.పంచాయతీ ఎన్నికల్లో సొంత ఊరులోనూ పార్టీని గెలిపించలేకపోయిన అనిరుధ్ రెడ్డి.. పవన్ కల్యాణ్ పై విమర్శలు చేయడానికి.. ఆంధ్రా సెంటిమెంట్ రెచ్చగొట్టడానికి వివాదాస్పద కామెంట్లు చేయడంలో మాత్రం ఎప్పుడూ ముందుంటారు.

21 ఏళ్లకే పోటీ...తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో సంచలనాత్మక ప్రతిపాదనతో జాతీయ స్థాయిలో సరికొత్త రాజకీయ చర్చకు తెరలేపారు. ప్రస్తుతం లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఉన్న కనీస వయస్సు పరిమితిని 25 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు తగ్గించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ నుంచి ఒక జాతీయ ఉద్యమాన్ని ప్రారంభించారు. ఆగస్టు మొదటి వారంలో తెలంగాణ శాసనసభ ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, కేంద్ర ప్రభుత్వం ఈ దిశగా రాజ్యాంగ సవరణ చేయాలని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం ఆమోదిస్తామని ప్రకటించారు. 21 ఏళ్లకే చట్టసభల్లోకి అడుగుపెట్టడం ద్వారా జెన్-జీ' యువత ఐటీ, విద్యాశాఖల మంత్రులుగా, సీఎంలుగా, చివరకు ప్రధానిగా దేశాన్ని సమర్థవంతంగా నడపగలరని రేవంత్ రెడ్డి అభిప్రాయం.21 ఏళ్లకే పోటీ చేసే అవకాశం ఇవ్వడం వల్ల కలిగే అతిపెద్ద ప్రయోజనం.. చట్టసభల్లో యువతరానికి ప్రాతినిధ్యం పెరగడం. భారతదేశంలో జనాభాలో అత్యధిక శాతం ఉన్న యువత ఆకాంక్షలకు, వారి సమస్యలకు తగ్గట్లు విధాన నిర్ణయాలు రూపుదిద్దుకోవడానికి ఇది దోహదపడుతుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , స్టార్టప్‌లు, గ్రీన్ ఎనర్జీ, గిగ్ ఎకానమీ వంటి ఆధునిక అంశాలపై 21-25 ఏళ్ల యువతకు ఉన్నంత స్పష్టమైన అవగాహన, డిజిటల్ విజన్ వయోవృద్ధులైన సాంప్రదాయ రాజకీయ నాయకులకు ఉండకపోవచ్చు. అంతేకాకుండా, 18 ఏళ్లకే ఓటు హక్కు, ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత, పెళ్లిళ్లకు చట్టబద్ధత ఉన్నప్పుడు.. తమ నియోజకవర్గాన్ని ఏలే నాయకుడిని ఎన్నుకునే అర్హత ఉన్న యువతకు నేరుగా చట్టసభల్లోకి వెళ్లే హక్కు ఎందుకు ఉండకూడదనే వాదన అత్యంత సమంజసంగా అనిపిస్తుంది. నాణేనికి మరోవైపు చూస్తే ఇందులో కొన్ని తీవ్రమైన ప్రతికూలతలు కూడా ఉన్నాయి. 21 ఏళ్ల వయస్సు అనేది శారీరకంగా, మానసికంగా ఎదుగుతున్న కాలం. చట్టసభల్లో కోట్లాది రూపాయల బడ్జెట్ నిర్ణయాలు, సంక్లిష్టమైన చట్టాల రూపకల్పన, అడ్మినిస్ట్రేటివ్ ఒత్తిడిని తట్టుకోవడానికి రాజకీయ పరిణతి , అనుభవం అత్యంత అవసరం. ఈ వయస్సులో భావోద్వేగ నిర్ణయాలు ఎక్కువయ్యే ప్రమాదం ఉంది. మరో ముఖ్యాంశమేమిటంటే.. సాధారణ కుటుంబాల నుంచి వచ్చే 21 ఏళ్ల యువతకు ఎన్నికల ఖర్చులు, ప్రచారం తట్టుకోవడం అసాధ్యం. ఫలితంగా ఈ సడలింపు వల్ల నిజమైన సామాన్య యువత కంటే వంశపారంపర్య రాజకీయాలు మచేసే బడా నాయకుల పిల్లలు, వారసులు మరింత చిన్న వయస్సులోనే సులువుగా పదవులు ఆక్రమించేందుకు ఇది ఒక రెడ్ కార్పెట్ గా మారే ప్రమాదం ఉంది.ప్రపంచ వ్యాప్తంగా చూస్తే.. బ్రిటన్ , జర్మనీ, ఆస్ట్రేలియా వంటి అనేక అభివృద్ధి చెందిన దేశాల్లో 18 లేదా 21 ఏళ్లకే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే హక్కు ఉంది. మన దేశంలో కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి ఇప్పటికే 21 ఏళ్ల వయోపరిమితి అమల్లో ఉంది. స్థానిక సంస్థల స్థాయిలో విజయవంతమైన ఈ మోడల్‌ను చట్టసభలకు విస్తరించడం ఒక రకంగా ప్రజాస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే అడుగు. అయితే, కేవలం వయస్సు తగ్గించడమే కాకుండా.. నేరమయ రాజకీయాలకు దూరంగా ఉండేలా, యువతలో సరైన నాయకత్వ లక్షణాలు, సమాజంపై అవగాహన పెంచేలా శిక్షణ ఇచ్చే వ్యవస్థలు కూడా ఏర్పడాల్సి ఉంది. సీఎం రేవంత్ రెడ్డి విసిరిన ఈ పొలిటికల్ డిమాండ్ జాతీయ స్థాయిలో యువతను ఆకట్టుకోవడమే కాకుండా, కాంగ్రెస్ పార్టీని జెన్-జీ ప్రతినిధి గా నిలబెట్టడానికి వేసిన పక్కా స్కెచ్‌గా కనిపిస్తోంది.

తెరపైకి మరో రెండు ఉద్యమాలు

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు న్యాయమూర్తి చేసిన కాక్రోచ్ వ్యాఖ్యల నుంచి పుట్టుకొచ్చిన కాక్రోచ్ జనతా పార్టీ ఇప్పుడు దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. మొన్నటి వరకు సోషల్ మీడియా వేదికగా ఉద్యమించిన సీజేపీ నీటి ప్రశ్నపత్రం లీకేజీ, విద్యా వ్యవస్థలో లోపల పై ప్రత్యక్ష ఆందోళన చేపట్టింది. ఏకంగా కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా లక్ష్యంగా ఢిల్లీలో జంతర్మంతర్ వద్ద నిరసనకు దిగింది. 20 రోజుల పైగా సాగిన ఉద్యమంతో విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఇదే స్ఫూర్తితో ఇప్పుడు మరో ఉద్యమం మొదలయ్యే అవకాశం కనిపిస్తుంది. ఇన్ స్టాగ్రామ్ లో అకస్మాత్తుగా పెరిగిన యువత దృష్టిని ఆకర్షిస్తోంది. కుల ఆధారిత రిజర్వేషన్‌లో మార్పులు, మెరిట్, ఆర్థిక అవసరాల ఆధారంగా అవకాశాలు కావాలని కోరుతూ ఇది వేగంగా వ్యాపిస్తోంది. ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదని స్పష్టం చేస్తూ, పౌరుల నేతృత్వంలోని ఉద్యమంగా తమను తాము రూపు దిద్దుకుంటోంది.ఇటీవలి విద్యార్థి నిరసనల (పరీక్షల లీక్‌లు వంటి సమస్యలపై) తర్వాత ఈ ఇన్ స్టాగ్రామ్ పేజీ ఫాలోయింగ్ అకస్మాత్తుగా పెరిగింది. కొన్ని గంటలు/రోజుల్లోనే లక్షల మంది ఫాలోవర్లను చేరుకోవడం వైరల్ అయింది. యూజర్ ప్రకారం 34 లక్షలకు పైగా ఫాలోవర్లు ఉన్నారు. ఇది ప్రధానంగా జెన్ జెడ్, సాధారణ కేటగిరీ విద్యార్థుల మధ్య చర్చను రేకెత్తించింది. "సమానత్వం, మెరిట్, న్యాయం" వంటి నినాదాలతో ఇది ఆన్‌లైన్‌లో వేగంగా వ్యాపిస్తోంది.ప్రస్తుత కుల ఆధారిత కోటాలను (విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో) సమీక్షించాలని లేదా తొలగించాలని కోరుతూ, మెరిట్, నైపుణ్యం, ఆర్థిక అవసరాల ఆధారంగా అవకాశాలు కావాలని వాదిస్తోంది. కులం బదులు నిజమైన పేదరికం ఆధారంగా సహాయం, అధికారిక ఫారమ్‌లలో కుల ప్రకటనలు తగ్గించడం వంటి అంశాలు ముందుకు వస్తున్నాయి. ఒక తరం/ కుటుంబానికి పరిమితం చేయడం లేదా క్రీమీ లేయర్‌ను మరింత కఠినంగా అమలు చేయడం వంటి సంస్కరణలు కూడా చర్చలో ఉన్నాయి.విద్యా అవకాశాల్లో అసమాన కట్-ఆఫ్‌లు, క్రీమీ లేయర్ సమస్యలు, కులం ఇంకా అధికారికంగా కొనసాగడం వంటి అంశాలపై యువతలో నిరాశ కనిపిస్తోంది. సోషల్ మీడియా ద్వారా త్వరగా వ్యాపించే సామర్థ్యం, రాజకీయ పార్టీల నుంచి దూరంగా ఉండాలనే ప్రకటన దీనికి ప్రాచుర్యం తెచ్చాయి. అయితే ఇలాంటి ఆన్‌లైన్ ఉద్యమాలు తరచూ భావోద్వేగంతో పెరుగుతాయి. నిజమైన సామాజిక మార్పుకు ఆఫ్‌లైన్ చర్చలు, విస్తృత సంప్రదింపులు అవసరం.

రిజర్వేషన్ కుల స్పృహను కొనసాగిస్తుందని, మెరిట్‌ను బలహీనపరుస్తుందని, ఆర్థికంగా బాగా ఉన్నవారికి కూడా ప్రయోజనం చేకూరుస్తుందని అంటారు. ఆర్థిక ఆధారిత వ్యవస్థ మరింత సమానమని వాదిస్తున్నారు 1950ల నాటి వ్యవస్థను సమీక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదే సమయంలో చారిత్రక అన్యాయాలు, నేటికీ కొనసాగుతున్న వివక్ష, ప్రాతినిధ్య అవసరం వంటి కారణాలతో రిజర్వేషన్ అవసరమన్న వాదన ఉంది. రిజరేషన్లు అకస్మాత్తుగా తొలగిస్తే అసమానతలు పెరగవచ్చని పేర్కొన్నారు. కులం ఆధారిత సమస్యలు పూర్తిగా అంతం కాలేదనే వాదన ఉంది. ఇంకోవైపు రెండు వైపులా చెల్లుబాటు అయ్యే అంశాలు ఉన్నాయి. రిజర్వేషన్ లక్ష్యం సామాజిక న్యాయం, కానీ అమలులో సమస్యలు, కాలక్రమేణా మార్పుల అవసరం. ఇలాంటి ఉద్యమాలు రాజకీయాల్లోకి లాగబడే ప్రమాదం ఉంది. రాజ్యాంగ సవరణలు, న్యాయస్థానాల పరిశీలన, విస్తృత సామాజిక సమ్మతి లేకుండా పెద్ద మార్పులు కష్టం. ఆర్థిక ప్రమాణాలను బలోపేతం చేయడం, విద్యా నాణ్యతను పెంచడం, క్రీమీ లేయర్‌ను సమర్థవంతంగా అమలు చేయడం వంటి మధ్యమార్గాలు ఎక్కువ చర్చనీయాంశాలు కావచ్చు.ఆర్ హెచ్ ఏ సోషల్ మీడియా ద్వారా యువతలోని నిరాశను ప్రతిబింబిస్తోంది. ఇది రిజర్వేషన్ విధానం గురించి తాజా చర్చను రేకెత్తించింది. అయితే నిజమైన పరిష్కారం ఒక పక్షం వాదనలపై కాకుండా, డేటా, సామాజిక వాస్తవాలు, రాజ్యాంగ సూత్రాల ఆధారంగా సమతుల్యమైన సంస్కరణల్లో ఉంటుంది.

తీవ్ర వర్షభావ పరిస్థితులతో నీటి కష్టాలు

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో భీమా నది పరిసర ప్రాంతాల్లో పరిస్థితులు దారుణంగా మారాయి. కర్ణాటక రాష్ట్రం నిర్మించిన రోడ్-కమ్-బ్యారేజీల వల్ల తెలుగు రాష్ట్రాలు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నాయి. ఒక్కో బ్యారేజీ 1.5 టీఎంసీ నీటిని నిల్వ చేస్తుందని చెబుతున్నప్పటికీ, వాస్తవానికి 3 టీఎంసీలకు పైగా నీటిని నిల్వ చేస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కృష్ణా నది కూడా ఈ పరిస్థితిని అనుభవిస్తోంది, దీంతో పాలమూరు జిల్లాలో పంటలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయి. ప్రస్తుత కరవు పరిస్థితుల్లో, సాగు మరియు తాగు నీటికి కూడా కష్టాలు తప్పవని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాలు లేకపోవడం, పంటల సాగు ప్రశ్నార్థకంగా మారడం రైతులకు కష్టాలను తెచ్చిపెడుతోంది. తొలకరి చినుకులు పడుతున్నా, రైతులు తమ పంటలను కాపాడుకోవడానికి తీవ్రంగా కష్టపడుతున్నారు. నారాయణపేట జిల్లా తంగిడిగి వద్ద కృష్ణా మరియు భీమా నదుల సంగమం ద్వారా రాష్ట్రంలోకి నీటిని ప్రవేశపెట్టడం జరుగుతోంది. కర్ణాటక ప్రభుత్వం 7 రోడ్-కమ్-బ్యారేజీలను నిర్మించడంతో, ఈ ప్రాంతంలో నీటి నిల్వ సమస్యలు పెరిగాయి. గూడూరు, చిగనూరు, కందల్లి, యాద్గిర్, సన్నత్తి, నీలోగి, గానుగాపూర్ వంటి ప్రాంతాల్లో ఈ బ్యారేజీలు నిర్మించబడ్డాయి.ఈ బ్యారేజీల నిర్మాణం వల్ల కృష్ణా నదిపై గిరిజాపూర్, గూగల్, తింతిని బ్యారేజీల ద్వారా పెద్ద ఎత్తున నీటిని నిల్వ చేయడం జరుగుతోంది. ఈ బ్యారేజీల సామర్థ్యం 1.5 టీఎంసీగా చెబుతున్నా, వాస్తవానికి 3 టీఎంసీలకు పైగా నీటిని నిల్వ చేస్తున్నట్లు నిపుణులు చెబుతున్నారు. గతంలో ఇనుప షీట్లు ఉపయోగించి నీటిని నిల్వ చేసేవారు, ఇప్పుడు హైడ్రాలిక్ గేట్లు మరియు రబ్బర్లు ఉపయోగించి నీటిని అడ్డుకుంటున్నారు. కర్ణాటక ప్రభుత్వం నిబంధనలను ఉల్లంఘిస్తూ రోడ్-కమ్-బ్యారేజీలు నిర్మించడం, తెలుగు రాష్ట్రాలకు నష్టాన్ని కలిగిస్తోంది. ఈ పరిస్థితులు కొనసాగితే, సాగు మరియు తాగు నీటికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని పాలమూరు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కనీవినీ ఎరుగని కరవు... ప్రపంచంపై ప్రకృతి తీవ్రంగా దాడి చేస్తోందని తెలంగాణ

వ్యవసాయం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. గత 150 సంవత్సరాలలో ఎన్నడూ చూడని తీవ్ర కరవు పరిస్థితులు కనిపిస్తున్నాయని తెలిపారు. పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పెరగడం వల్ల దేశానికి రావాల్సిన నైరుతి రుతుపవనాల జాడ లేకుండా పోయిందని, దాంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు.

దీని ప్రభావం వచ్చే మార్చి, ఏప్రిల్ నెలల వరకు ఉండే అవకాశం ఉందని, రాబోయే రోజుల్లో సరైన వర్షాలు కురవవని ఐఎండీ మరియు అంతర్జాతీయ వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారని పేర్కొన్నారు.వచ్చే నెలలో కురిసే స్వల్ప వర్షాలు కేవలం మెట్ట పంటలకు మాత్రమే ఉపయోగపడతాయని, ప్రస్తుత పరిస్థితుల్లో వరి సాగు చేయడం చాలా కష్టతరమని స్పష్టం చేశారు. నీటి లభ్యత తక్కువగా ఉన్నందున రైతులు తక్కువ సమయంలో, తక్కువ నీటితో పండే పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనెగింజలు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసుకోవాలని సూచించారు.

అమరావతిలో ఇంటిగ్రేటెడ్ జినోమిక్ సొల్యూషన్ సెంటర్

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య రంగంలో మరో కీలకమైన ముందడుగు పడింది. జన్యుపరమైన పరిశోధనల ద్వారా క్యాన్సర్ చికిత్సను మెరుగుపరిచే ప్రయత్నాల్లో భాగంగా.. దేశంలోనే తొలి ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ ఆంకాలజీ చికిత్సా విధానం అమరావతిలో అందుబాటులోకి రానుంది. అధునాతన జన్యు పరిశోధనల ద్వారా క్యాన్సర్ గుర్తింపు, చికిత్స అందించేందుకు ఈ విధానం ద్వారా వీలు కలగనుంది. ప్రముఖ ఫార్మాసుటికల్ సంస్థ ఆస్ట్రాజెనెకా ఇండియా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య ఈ మేరకు ఒప్పందం కుదిరింది. సీఎం చంద్రబాబు సమక్షంలో ఏపీ వైద్యారోగ్య శాఖ అధికారులు, ఆస్ట్రాజెనెకా ఇండియా ప్రతినిధులు ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం ఆస్ట్రాజెనెకా ఇండియా సంస్థ.. అమరావతిలో ఇంటిగ్రేటెడ్ జినోమిక్ సొల్యూషన్ సెంటర్ ఏర్పాటు చేయనుంది. స్ట్రాండ్ లైఫ్ సైన్సెస్, క్యూఆర్ ఏఐ అనే సంస్థలతో కలిసి ఆస్ట్రాజెనెకా ఇండియా ఈసెంటర్ నెలకొల్పనుంది.అమరావతిలో ఏర్పాటు చేసే ఇంటిగ్రేటెడ్ జినోమిక్ సొల్యూషన్ సెంటర్ ద్వారా.. ఊపిరితిత్తులు, రొమ్ము కాన్సర్ బాధితుల కోసం అధునాతన జన్యు పరీక్షలు, బయోమార్కర్ టెస్టింగ్ అందుబాటులో వస్తాయి. అమరావతి క్వాంటం వ్యాలీ-ఆస్ట్రాజెనెకా ఇండియా భాగస్వామ్యంతో ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ అంకాలజీ చికిత్సా విధానం అందుబాటులోకి తేనున్నారు. అధునాతన జన్యు చికిత్సా విధానాలు, నెక్ట్స్ జనరేషన్ సీక్వెన్సింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించడంతో పాటు.. రోగుల జన్యు ప్రొఫైల్ ఆధారంగా వ్యక్తిగత చికిత్సా విధానాలను అనుసరించేందుకు ఈ ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ అంకాలజీ విధానం ఉపయోగపడుతుంది.ఈ కార్యక్రమం కింద.. ఏఐ ఆధారిత ఎక్స్‌రే స్క్రీనింగ్ సిస్టమ్స్ ప్రభుత్వ ఆస్పత్రులలో ఏర్పాటు చేస్తారు. వీటి ద్వారా ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రారంభదశలోనే గుర్తించే వీలు కలగనుంది. ఈ టెక్నాలజీ ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్, డయాగ్నసిస్ సేవలతో పాటుగా.. ఎలాంటి జాప్యం లేకుండా చికిత్స చేసేందుకు వీలవుతుందని అధికారులు చెప్తున్నారు. మరోవైపు ప్రజలకు అత్యాధునిక వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడమే ఈ ఒప్పందం లక్ష్యమని సీఎం చంద్రబాబు తెలిపారు.క్యాన్సర్ వంటి ప్రమాదకర జబ్బులను ముందే గుర్తించి చికిత్స అందిస్తే ప్రయోజనం ఉంటుందన్నారు.వైద్య రంగంలోని వ్యవస్థలు ప్రిడిక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానంలో పనిచేయాలని సూచించారు. సంజీవని ప్రాజెక్టు ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతీ పౌరుడి హెల్త్ ప్రొఫైల్ డిజిటల్ రికార్డులుగా మారుస్తున్నామని చంద్రబాబు వివరించారు.

నచ్చకపోతే పట్టించుకోవద్దు

- ఫ్యాన్స్‌కు అల్లు అర్జున్ ఇచ్చిన సలహా వెనుక అసలు కారణం ఇదే !

హైదరాబాద్ : నీకు ఎవరైనా నచ్చకపోతే వదిలేయండి, అంతేకానీ వాళ్లను హేట్ చేయడం లేదా ట్రోల్ చేయడం సరికాదు. మనకు నచ్చని వారి కోసం మన డబ్బును, ఎనర్జీని ఎందుకు ఖర్చు పెట్టాలి?" అంటూ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఫ్యాన్స్ మీట్‌లో సందేశం ఇచ్చారు. గత కొంతకాలంగా అల్లు అర్జున్ చుట్టూ తిరుగుతున్న రాజకీయ వివాదాలు, ఆయనను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం కారణంగా . ఈ వ్యాఖ్యలు కేవలం సామాన్య నెటిజన్లకు మాత్రమే కాకుండా, తెరవెనుక నడుస్తున్న డిజిటల్ రాజకీయంపై వేసిన నేరుగా చేసిన కామెంట్స్ గానే చూడవచ్చు. సోషల్ మీడియాలో జరుగుతున్న సైబర్ దాడి లేదా ట్రోలింగ్ అనేది కేవలం వ్యక్తిగత ద్వేషంతో అప్పటికప్పుడు పుట్టుకొచ్చేది కాదు. రాజకీయ పార్టీలు, హీరోలు, వాటి అనుబంధ డిజిటల్ పీఆర్ ఏజెన్సీలు కోట్ల రూపాయలు ఖర్చు చేసి నడిపిస్తున్న ఒక పెద్ద వ్యూహాత్మక నెట్‌వర్క్ అన్న విమర్శలు ఉన్నాయి. గత ఎన్నికల సమయం నుండి ఆంధ్రప్రదేశ్‌లో వ్యతిరేకులను మానసికంగా దెబ్బతీయడానికి ట్రోల్ సైన్యాలను రంగంలోకి దించారు. మనకు నచ్చని వారి కోసం డబ్బు, ఎనర్జీ ఎందుకు ఖర్చు పెట్టడం అని బన్నీ అనడం వెనుక.. రాజకీయ ప్రయోజనాల కోసం తనను టార్గెట్ చేస్తూ పెయిడ్ క్యాంపెయిన్లు నడుపుతున్న ఏజెన్సీలను, వాటికి నిధులు సమకూరుస్తున్న రాజకీయ శక్తులను ఎండగట్టే ప్రయత్నం స్పష్టంగా కనిపిస్తోందని అనుకోవచ్చు. అల్లు అర్జున్ తన వ్యక్తిగత నిర్ణయాల్లో సాంప్రదాయ మెగా చట్రాన్ని దాటి సొంత గుర్తింపును చాటుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఆయన వ్యక్తిగత స్నేహాలకు విలువ ఇస్తారు. గతంలో వైసీపీ నేత నంద్యాల నుంచి పోటీ చేస్తూంటే ఆయన తన మిత్రుడుకాబట్టి ఆయన ఇంటికి వెళ్లారు. అది వివాదాస్పదం అయిది. త ఎన్నికల సమయంలో నంద్యాలలో తన స్నేహితుడికి మద్దతుగా వెళ్లిన ఉదంతం నుండి, తదనంతర పరిణామాల వరకు.. ఆయనను పొలిటికల్ రీజన్స్‌తో దెబ్బతీయడానికి సోషల్మీడియాలో ప్రయత్నాలు జరిగాయి. సినిమా రంగాన్ని, రాజకీయ ప్రయోజనాలను ముడిపెట్టి, డిజిటల్ వేదికలపై అల్లు అర్జున్ వ్యక్తిత్వ హననం చేయడానికి ప్రయత్నించిన రాజకీయ వర్గాలకు తన సైలెంట్ కౌంటర్ ద్వారా అల్లు అర్జున్ గట్టి సందేశాన్ని పంపారని అంటున్నారు.సాధారణంగా ఫ్యాన్ వార్స్ లేదా పొలిటికల్ క్యాంపెయిన్లలో నష్టపోయేది నిరుద్యోగులైన యువత , అభిమానులే. పొలిటికల్ పార్టీలు తమ ప్రయోజనాల కోసం యువతలోని ఆవేశాన్ని వాడుకుంటూ, వారి సమయాన్ని, శక్తిని ద్వేషాన్ని పెంచడానికి ఉపయోగిస్తున్నాయి. మనకున్న 100 శాతం ఛార్జింగ్‌ను మన ఎదుగుదల కోసం వాడుకుందాం అని తన అభిమానులకు అర్జున్ చెప్పిన మాటలు.. ప్రచారాల వలలో చిక్కుకుని విలువైన సమయాన్ని పాడుచేసుకుంటున్న యువతకు ఒక హెచ్చరిక లాంటివి. రాజకీయ నాయకుల లేదా పార్టీల ప్రాపగండాకు బలై, సోషల్ మీడియాలో ద్వేషాన్ని వ్యాప్తి చేయవద్దని ఆయన చేసిన విజ్ఞప్తి ఒక అవసరాన్ని ఎత్తిచూపుతోంది.మొత్తంగా చూస్తే, అల్లు అర్జున్ చేసిన ఈ వ్యాఖ్యలు కేవలం ఫ్యాన్స్ మీట్ లో చెప్పిన పంచ్ డైలాగ్ మాత్రమే కాదు; అది నేటి సోషల్ మీడియా పొలిటికల్ కల్చర్ పై చేసిన తీవ్రమైన వ్యాఖ్య. డిజిటల్ మీడియాను వేదికగా చేసుకుని వ్యక్తిత్వ హననానికి పాల్పడే పొలిటికల్ ప్లాట్‌ఫామ్‌లకు, పీఆర్ నెట్‌వర్క్‌లకు ప్రజాదరణ పొందిన ఒక స్టార్ ఇచ్చిన బలమైన పరోక్ష సమాధానం ఇది. అనుకోవచ్చు.

నారా లోకేశ్ రాజీనామా చేయాలి

తిరుపతి : డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాల నిర్వహణలో భారీగా అక్రమాలు, కుంభకోణం జరిగాయంటూ మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు రోజా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పై నిప్పులు చెరిగారు. తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం సెకండ్ గేట్ వద్ద వైసీపీ యువజన, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన ర్యాలీలో రోజా పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ పేరు చెప్పి నిరుద్యోగులను మోసం చేస్తూ దీనిని 'దగా డీఎస్సీ'గా మార్చేసిందని ఆమె ఆరోపించారు.జీవో 420 జారీ చేసి అర్హత లేని దాదాపు 427 మందికి అక్రమంగా పోస్టులు కట్టబెట్టారని, పరీక్షల నిర్వహణలో తీవ్ర అక్రమాలు జరిగాయని రోజా విమర్శించారు. డీఎస్సీ స్కామ్‌పై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అక్రమాలకు బాధ్యత వహిస్తూ నారా లోకేశ్ తక్షణమే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లోకేశ్ దిగిపోయే వరకు తమ పోరాటం ఆగేది లేదని హెచ్చరించారు.రూ. 7 వేల కోట్ల బకాయి ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయకుండా కూటమి ప్రభుత్వం విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటోందని రోజా ధ్వజమెత్తారు.

ఇదే సమయంలో ఎమ్మెల్యే బొండా ఉమ మంత్రి పదవి కోసం లాబీయింగ్ చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం కేవలం తమ అనుకూల ప్రచార పత్రికలను కాపాడుకోవడంలో మునిగి తేలుతోందే తప్ప... మహిళల రక్షణను, నిరుద్యోగుల భవిష్యత్తును పూర్తిగా గాలికొదిలేసిందని మండిపడ్డారు. బాధితులకు న్యాయం జరిగే వరకు వైసీపీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

వైసీపీ ఆందోళనలు...ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా నిర్వహించిన ఉపాధ్యాయ నియామక పరీక్షల నిర్వహణలో భారీ స్థాయిలో అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేసింది. ఇందులో భాగంగా తిరుపతిలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ నిరసన ర్యాలీలో మాజీ మంత్రి ఆర్.కే. రోజా పాల్గొని విద్యాశాఖకు నేతృత్వం వహిస్తున్న మంత్రి నారా లోకేష్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల నుండి ఫలితాలు, మెరిట్ జాబితాల ప్రకటన వరకు ప్రతి దశలోనూ అక్రమాలు చోటుచేసుకున్నాయని, వీటన్నింటికీ నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి పదవికి నారా లోకేష్ తక్షణమే రాజీనామా చేయాలని వైఎస్సార్‌సీపీ శ్రేణులు డిమాండ్ చేశాయి.తిరుపతి ర్యాలీ అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి రోజా మాట్లాడారు. లక్షలాది మంది నిరుద్యోగ అభ్యర్థుల భవిష్యత్తుతో కూటమి ప్రభుత్వం ఆడుకుంటోందని విమర్శించారు. పారదర్శకంగా జరగాల్సిన డీఎస్సీ ప్రక్రియలో కట్ ఆఫ్ మార్కులు, మెరిట్ జాబితాల విడుదలపై తీవ్ర గందరగోళం సృష్టించారని, అర్హులైన అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. కేవలం ప్రకటనలకే పరిమితమైన మెగా డీఎస్సీ వెనుక భారీ కుంభకోణం దాగి ఉందని, దీనిపై సిట్టింగ్ హైకోర్టు న్యాయమూర్తి పర్యవేక్షణలో సీబీఐ విచారణ జరిపిస్తేనే అసలు నిజాలు బయటకు వస్తాయని రోజా స్పష్టం చేశారు.ఇదే అంశంపై మాజీ మంత్రి పేర్ని నాని మచిలీపట్నం ర్యాలీ నిర్వహించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌పై నేరుగా సవాళ్లు విసిరారు. డీఎస్సీ మెరిట్ జాబితాను బహిరంగంగా ప్రచురించకుండా, అభ్యర్థుల ఫోన్లకు మాత్రమే మార్కుల మెసేజ్‌లు పంపడం వెనుక ఉన్న రహస్యమేమిటని ప్రశ్నించారు. ముఖ్యంగా స్పోర్ట్స్ కోటా కింద నిబంధనలకు విరుద్ధంగా టెట్, డీఎస్సీ అర్హత కూడా లేని వందలాది మందికి దొడ్డిదారిన ఉద్యోగాలు కట్టబెట్టారని ఆరోపించిన ఆయన, స్పోర్ట్స్ కోటాలో ఎంపికైన 421 మంది వ్యాయామ ఉపాధ్యాయుల సర్టిఫికెట్లు, మెరిట్ లిస్ట్‌ను బహిరంగంగా విడుదల చేసే ధైర్యం ప్రభుత్వానికి ఉందా అని సవాల్ విసిరారు.కేంద్రంలో నీట్ వివాదంపై నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామాలు చేస్తున్న తరుణంలో, ఏపీలో 3.5 లక్షల మంది అభ్యర్థుల జీవితాలతో ఆడుకున్న లోకేష్ ఎందుకు రాజీనామా చేయడం లేదని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో పాటు ఇతర ముఖ్య నేతలు ప్రశ్నించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో విజయవాడ, అనంతపురం, రాజమండ్రి, అనకాపల్లి, వైఎస్సార్ జిల్లాల్లో వైఎస్సార్‌సీపీ విద్యార్థి, యువజన రంగాలు చేపట్టిన ర్యాలీల్లో పాల్గొన్న పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు లోకేష్ వైఖరిని ఎండగట్టారు. గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన నాడు-నేడు, ఇంగ్లిష్ మీడియం వంటి సంస్కరణలను రద్దు చేసి విద్యా వ్యవస్థను నాశనం చేశారని నేతలు ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రజా కలం

గురువారం, జూలై 30, 2026

విద్యామంత్రులకు ఏమౌతోంది..

విద్యార్థుల నిరసనల అనంతరం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. దీంతో ఆయన మోదీ ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖలో గడువు ముగియక ముందే బాధ్యతల నుంచి తప్పుకున్న మంత్రుల జాబితాలో చేరిపోయారుభారత విద్యా వ్యవస్థపై జంతర్ మంతర్ వద్ద మొదలైన ప్రశ్నలు, వారం రోజుల్లోనే దేశవ్యాప్త యువజన ఆందోళనగా మారాయి. కాక్రోచ్ జనతా పార్టీ డిమాండ్లను ఆమోదించిన తర్వాత ఈ ఉద్యమ ముగింపును ప్రకటించారు.అయితే, ఈ ఉద్యమం భారత విద్యా వ్యవస్థ, పరీక్షల నిర్వహణ తీరు, ప్రభుత్వ ప్రాధాన్యతలపై ఒక కొత్త చర్చకు తెరలేపింది. ఇప్పుడు ప్రశ్నలు కేవలం ప్రస్తుత విద్యాశాఖ మంత్రిపైనే కాకుండా, మోదీ ప్రభుత్వ హయాంలో విద్యా మంత్రిత్వ శాఖ నడిచిన మొత్తం దిశపైనే వ్యక్తమవుతున్నాయి.2014 నుంచి ఇప్పటివరకు స్మృతి ఇరానీ, ప్రకాశ్ జావదేకర్, రమేశ్ పోఖ్రియాల్ 'నిశంక్', ధర్మేంద్ర ప్రధాన్ నాయకత్వంలో విద్యా మంత్రిత్వ శాఖ సరికొత్త విద్యా విధానాన్ని, సంస్థాగత మార్పులను, భావజాలపరమైన ఎన్నో చర్చలను చూసింది.ఈ సంవత్సరాలలో విద్యా వ్యవస్థను మెరుగుపరచడం కంటే భావజాల మార్పులకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారని విమర్శకులు ఆరోపిస్తుండగా, ప్రభుత్వం మాత్రం దీనిని ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న నిర్మాణాత్మక సంస్కరణల ప్రక్రియగా పేర్కొంటోంది. ఇలాంటి పరిస్థితుల్లో, మోదీ హయాంలోని నలుగురు విద్యాశాఖ మంత్రుల పాత్రను ఏ కోణంలో చూడాలనే ప్రశ్నను ప్రస్తుత వివాదం మరోసారి తెరపైకి తెచ్చింది.12 ఏళ్ల మోదీ ప్రభుత్వంలో విద్యా మంత్రిత్వ శాఖ మాత్రమే నలుగురు వేర్వేరు మంత్రుల మారిన ఏకైక కీలక శాఖగా నిలిచింది. అదే సమయంలో హోం, విదేశీ వ్యవహారాలు, ఆర్థిక, రక్షణ, ఆరోగ్య వంటి మంత్రిత్వ శాఖలలో మాత్రం దాదాపు స్థిరత్వం కొనసాగింది.ముఖ్యమైన విషయమేమిటంటే, ఈ ముగ్గురు మాజీ విద్యాశాఖ మంత్రులు పదవుల నుంచి తప్పుకున్న కొద్ది సంవత్సరాలకే వివిధ కారణాల వల్ల కేంద్ర క్యాబినెట్ నుంచి కూడా పూర్తిగా కనుమరుగయ్యారు.సమాచార-ప్రసార శాఖలో గత 12 ఏళ్ల వ్యవధిలో ఏడుగురు కేంద్ర మంత్రులు, సంస్కృతి మంత్రిత్వ శాఖలో ఐదుగురు కేంద్ర మంత్రులు మారారు.మోదీ ప్రభుత్వ మొదటి విడత పదవీకాలంలో స్మృతి ఇరానీ, ప్రకాశ్ జావదేకర్ మానవ వనరుల వికాస మంత్రిత్వ శాఖ బాధ్యతలను నిర్వహించారు. మోదీ 2.0 హయాంలో ఈ బాధ్యత రమేశ్ పోఖ్రియాల్ నిశంక్‌కు దక్కింది.అయితే, 2021లో జరిగిన క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ సమయంలో ధర్మేంద్ర ప్రధాన్‌ను కేంద్ర విద్యాశాఖ మంత్రిగా నియమించారు. ఆయన రాజీనామా డిమాండ్‌తో కాక్రోచ్ జనతా పార్టీ మద్దతుదారులు నెల రోజుల పాటు జంతర్ మంతర్ వద్ద ఆందోళనకు కూర్చున్నారు, చివరికి కేంద్ర ప్రభుత్వం ఆ ఒత్తిడికి తలొగ్గింది. పార్లమెంటులో నీట్ లీక్ వ్యవహారంపై చర్చ జరపడానికి మోదీ ప్రభుత్వం అంగీకరించింది, కానీ, రాజీనామా డిమాండ్‌ను చర్చకు షరతుగా పెట్టవద్దని ప్రతిపక్షాలకు కోరుతూ వచ్చింది. నీట్ పరీక్ష లీక్ కేసును పక్కన పెడితే, సంఘ్‌కు సంబంధించిన అన్ని ప్రధాన లక్ష్యాలను ధర్మేంద్ర ప్రధాన్ ఎలాంటి హడావుడి లేకుండా అమలు చేయడంలో విజయం సాధించారు..2014లో ఏర్పాటైన మొదటి మోదీ క్యాబినెట్‌లో ధర్మేంద్ర ప్రధాన్‌ను పెట్రోలియం శాఖ మంత్రిగా నియమించారు. ఆ తర్వాత మోదీ 2.0లో ఆయన విద్యాశాఖ మంత్రి అయ్యారు, మోదీ 3.0 పదవీకాలంలోనూ ఆ బాధ్యతల్లోనే కొనసాగారు.ఆయన పదవీకాలంలో జాతీయ విద్యా విధానానికి ఊతం లభించింది. మాతృభాష, పలు భాషల్లో విద్యను ఆయన ప్రోత్సహించారు. కానీ, త్రిభాషా సూత్రంపై తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వంతో సుదీర్ఘకాలం పాటు వివాదాలకు కేంద్రబిందువుగా నిలిచారు.. రాజకీయ జోక్యం, 'హిందీ రుద్దడం' లాంటి ఆరోపణలను ప్రత్యర్థులు ఆయనపై గుప్పించారు, దీనివల్ల విద్యా విధానం కేంద్రం వర్సెస్ రాష్ట్రాల వివాదంగా మారింది.మోదీ పాలనలో విద్యాశాఖలో అవలంబించిన విధానాలన్నీ వామపక్ష భావజాలాన్ని తొలగించే లక్ష్యంతోనే అమలయ్యాయని శరద్ గుప్తా పేర్కొన్నారు.భారత విద్యా వ్యవస్థ నుంచి వామపక్ష విద్యా విధానాన్ని తొలగించడమే సంఘ్ ప్రధాన లక్ష్యం..2014లో స్మృతి ఇరానీని మానవ వనరుల అభివృద్ధి(హెచ్ఆర్డీ) మంత్రిగా నియమించినప్పుడు, ఆమె రాహుల్ గాంధీ చేతిలో ఓడిపోయిన తర్వాత క్యాబినెట్‌లో భాగమయ్యారు.మోదీ రెండవ విడత పదవీకాలంలో మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ పేరును మార్చారు. జాతీయ విద్యా విధానంలోని ప్రధాన సిఫార్సులలో భాగంగా 'విద్యపై మరింత దృష్టి పెట్టడానికి' కేంద్ర ప్రభుత్వం ఈ మార్పు చేసింది.1985 కంటే ముందు ఈ శాఖను 'విద్యా మంత్రిత్వ శాఖ' అనే పిలిచేవారు. అప్పటి ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ పాలనలో దీని పేరును మార్చారు. అప్పట్లో 'విద్యను మరింత విస్తృత కోణంలో చూడటం' దీని వెనుక ఉన్న ఉద్దేశంగా చెప్పారు.2014 లోక్‌సభ ఎన్నికల అఫిడవిట్ ప్రకారం, స్మృతి ఇరానీ చదువు 12వ తరగతి వరకే సాగింది. దీనిని కాంగ్రెస్ ఒక పెద్ద అంశంగా మార్చింది. అయితే, ఆమె పార్లమెంటులో హిందీ, ఇంగ్లీష్ భాషల్లో తన వాదనను చాలా స్పష్టంగా, బలంగా వినిపిస్తారని చెబుతూ బీజేపీ ఈ విమర్శలను తోసిపుచ్చింది.నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాతే నూతన విద్యా విధానంపై కసరత్తు మొదలైంది.మంత్రిత్వ శాఖలో స్మృతి ఇరానీ పదవీకాలంలో నూతన విద్యా విధానానికి సంబంధించిన పనులు ప్రారంభం కాగా, మోదీ హయాంలోని మూడవ విద్యాశాఖ మంత్రి రమేశ్ పోఖ్రియాల్ 'నిశంక్' సమయంలో దీనిని అమలు చేశారు.భారతదేశంలో నూతన విద్యా విధానం 34 సంవత్సరాల తర్వాత 2020లో అమల్లోకి వచ్చింది. దీనిని మోదీ పదవీకాలంలో ఒక పెద్ద అడుగుగా భావిస్తారు. నూతన విద్యా విధానంలో విద్యా బడ్జెట్‌ను జీడీపీలో ఆరు శాతంగా ఉంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.నలుగురు విద్యాశాఖ మంత్రుల హయాంలో దాదాపు ప్రతి విశ్వవిద్యాలయంలోనూ అధ్యాపకుల ఎంపికలో భావజాలానికే పెద్దపీట వేశారు. ఈ విధంగా భవిష్యత్తులో ప్రభుత్వం మారినప్పటికీ, కనీసం రెండు తరాల పాటు విద్యా సంస్థలపై సంఘ్ తన ప్రభావాన్ని నిలుపుకోగలుగుతుంది" అన్నారు.వామపక్షాల పట్టుగా భావించే జేఎన్‌యూలో 2022లో శాంతిశ్రీ ధూళిపూడి పండిట్‌ను వైస్ ఛాన్సలర్‌గా నియమించారు. ఈ విశ్వవిద్యాలయ చరిత్రలోనే తొలి మహిళా వైస్ ఛాన్సలర్‌గా, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌తో తనకున్న అనుబంధాన్ని బహిరంగంగా అంగీకరించిన వ్యక్తిగా ఆమె గుర్తింపు పొందారు. అశాస్త్రీయ ప్రకటనల వల్ల రమేశ్ పోఖ్రియాల్ వివాదాల్లో చిక్కుకున్నారు. 'చరక మహర్షి అణు-పరమాణువులను కనుగొన్నారు' అని కూడా ఆయన వ్యాఖ్యానించారు.కోవిడ్ సమయంలో జేఈఈ-నీట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రకటించిన తర్వాత ఆయనపై ఆన్‌లైన్‌లో పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. దీనికి వ్యతిరేకంగా పౌరులు కోర్టుకు కూడా వెళ్లారు, అక్కడ తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా వచ్చింది. అయితే, అప్పట్లో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పరీక్ష రాయలేకపోయారు, ఇది వివాదాస్పదమైంది. కోవిడ్ బారిన పడిన తర్వాత, అనారోగ్య కారణాల వల్ల రమేశ్ పోఖ్రియాల్ తన పదవికి రాజీనామా చేశారని అంటారు. కానీ, ఆ తర్వాత ఆయన మోదీ క్యాబినెట్ నుంచి పూర్తిగా తప్పుకున్నారు. ఆ స్థానంలో ధర్మేంద్ర ప్రధాన్ 2021 నుంచి జూలై 2026 వరకు ఈ బాధ్యతలను నిర్వహించారు.

పోక్సో నేరాలపై జిల్లా పోలీసుల ఉక్కుపాదం

పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల శిక్షతో సంచలన తీర్పు - జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

రాజన్న సిరిసిల్ల: సిరిసిల్ల పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన మైనర్ బాలిక పై లైంగిక వేధింపుల (పోక్సో) కేసులో నిందితుడుకి 20 సంవత్సరాలు జైలు శిక్ష,2000/-రూ. జరిమానావిధిస్తు సిరిసిల్లాపోక్సో కోర్టు న్యాయమూర్తిరాధిక జైస్వాల్ తీర్పు వెల్లడించినట్టు జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. కేసు వివరాలు...సిరిసిల్ల కి చెందిన బుర్లా చంద్ర శేఖర్ అనే వ్యక్తి సిరిసిల్ల కి చెందిన ఒక మైనర్ బాలికను లైంగిక వేధింపులకు గురి చేయగా, బాలిక యొక్క తల్లి పిర్యాదు మేరకు సిరిసిల్ల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి అప్పటి సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి దర్యాప్తు అనంతరం నిందితుడిని రిమాండ్ కి తరలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసారు.

కోర్టు తీర్పు...కోర్టు విచారణలో భాగంగా అదనపు ఎస్పీ చంద్రయ్య పర్యవేక్షణలో కోర్టు మానిటరింగ్ ఎస్.ఐ లు రవీందర్ నాయుడు, శ్రవణ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ జనార్ధన్,కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్, పోక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల కోర్టులో 15 మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ రజినీకాంత్ వాదించగా, శాస్త్రీయ ఆధారాలు, సాక్ష్యాలు పరిశీలీంచిన న్యాయమూర్తి నేరము రుజువు కావడంతో నిందితుడైన బుర్లా చంద్ర శేఖర్ కి 20 సంవత్సరాలు జైలు శిక్ష,రూ. 2000 జరిమాన విధించారు. పోక్సో కేసుల్లో జిల్లా పోలీసులు సమర్థవంతమైన దర్యాప్తు చేపట్టి, ప్రాసిక్యూషన్ సమన్వయంతో వేగవంతమైన విచారణ జరిపిస్తూ నిందితులకు వరుసగా కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నారు.నేరం చేసిన వారు ఎవరైనా చట్టం నుంచి తప్పించుకోలేరని, కఠిన శిక్షల ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈకేసులో పకడ్బంధిగా దర్యాప్తు జరిపి నిందితుడికి శిక్ష పడేలా కృషి చెసిన అప్పటి విచారణ అధికారి డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి , ప్రస్తుత డిఎస్పీ నాగేంద్రచారి,ప్రస్తుత సి.ఐ శ్రీనివాస్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రజినీకాంత్,కోర్టు మానిటరినీగ్ ఎస్.ఐ లు రవీందర్ నాయుడు,శ్రవణ్, కోర్టు కానిస్టేబుల్ జనార్ధన్,కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్,పోక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల లను జిల్లా ఎస్పీ అభినందిచారు.

శాతవాహన లో ఆర్థిక శాస్త్రంలో కంప్యూటర్ అనువర్తనాలు

కరీంనగర్ : శాతవాహన విశ్వవిద్యాలయ ఆర్థిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "ఆర్థిక శాస్త్రంలో కంప్యూటర్ అనువర్తనాలు: విద్యార్థులకు డిజిటల్ నైపుణ్యాలు" అనే అంశంపై ఆర్ట్స్ కళాశాలలో ఒకరోజు కార్యశాల విద్యా సాధికారత కార్యక్రమం లో భాగంగా అధ్యక్షత వహించిన ఆర్ట్స్, లా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. కే. పద్మావతి మాట్లాడుతూ వివిధ రకాల నైపుణ్యాల ప్రయోగాల ద్వారా పరిణితి సాధించాలని పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య . యు. ఉమేష్ కుమార్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో డిజిటల్ నైపుణ్యాలు ప్రతి విద్యార్థికి అత్యంత అవసరమని, తద్వారా ఉన్నత విద్య, మెరుగైన ఉపాధి అవకాశాలను పెంచుకోవాలని పిలుపునిచ్చారు. విశ్వవిద్యాలయ రిజిస్టార్ ఆచార్య పి. సతీష్ కుమార్ మాట్లాడుతూ ఆర్థిక శాస్త్ర విద్యార్థులకు ఆధునిక డిజిటల్ సాంకేతికతలను పరిచయం చేయడం ద్వారా పరిశోధన, డేటా విశ్లేషణలో ఎక్సెల్ సాఫ్ట్వేర్ ను ఉపయోగించి ఉత్తమ ఫలితాలను రాబట్టవచ్చని విశ్లేషించారు. కార్యశాల కన్వీనర్ డాక్టర్. కే. శ్రీవాణి మాట్లాడుతూ ప్రైవేటీకరణ, ప్రపంచీకరణలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తులో ఆర్థిక శాస్త్రంలో కంప్యూటర్ అనువర్తనాలను ఉపయోగించి పరిశోధనలలో మెరుగైన ఫలితాలు రాబట్టవచ్చని వివరించారు. నాలుగు అంశాలపై ఏర్పాటు చేసిన కార్య శాలలో విద్యార్థులకు ఎంఎస్ ఆఫీసు, డేటా విశ్లేషణ, గ్రాఫ్‌లు, చార్టుల తయారీ, ఆర్థిక గణాంకాల ప్రాథమిక విశ్లేషణ, ఇంటర్నెట్ ఆధారిత నైపుణ్యాలు కృత్రిమ మేధస్సు వినియోగం మొదలగు డిజిటల్ సాధనాల వినియోగం గురించి రిసోర్స్ పర్సన్స్ ఆచార్య .జి. రామకృష్ణ, ఆచార్య. ఎం. వరప్రసాద్, డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ సోషల్ సైన్సెస్, డాక్టర్. కే. శ్రీవాణి ,అర్థశాస్త్ర విభాగపు అధిపతి, వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించి ప్రాక్టీస్ చేయించారు.ఈ కార్యక్రమంలో విసి ఓ ఎస్ డి డాక్టర్. డి.హరికాంత్, కోఆర్డినేటర్ అకాడమిక్ ఎంపవర్మెంట్ ప్రోగ్రాం డాక్టర్. ఎన్. వి. శ్రీరంగ ప్రసాద్, ఆర్ట్స్ అండ్ లా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అబ్రర్ ఉల్ బాకీ, కార్యశాల కో కన్వీనర్ డాక్టర్. డి. సత్యనారాయణ, డాక్టర్ .కే. విద్యాసాగర్ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో వర్క్ షాప్ లో పాల్గొన్న విద్యార్థులకు ధృవపత్రాలు అందజేశారు.

అనర్హులకు డబుల్ బెడ్ రూములు ఇస్తున్నారు

కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

హైదరాబాద్ : డబుల్ బెడ్ రూంలు నిరుపేదలకు ఇవ్వకుండా మంత్రుల కలెక్టర్ల అనుచరులను ఇవ్వడంపై కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మండిపడ్డారు. దేశంలో ప్రజలను నిత్యం మోసం చేసే పార్టీనే కాంగ్రెస్ పార్టీ అని ఆరోపించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇష్టరాజ్యానికి పాల్పడుతోంది. ఖైతలాపూర్ లో కేసీఆర్ ప్రభుత్వంలో 145 డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించారు. నాలా పక్కన జీవిస్తున్న అమృత్ నగర్ తండా వాసులకు ఇవ్వాలని డిమాండ్ చేశాం. నిరుపేదలై విలేకరులకు ఇండ్లు ఇవ్వాలని కలెక్టర్ కి వినతిపత్రం అందించాం. హౌసింగ్ బోర్డు వీసీ తరుపున ఒకరికి డబుల్ బెడ్ ఇచ్చారు. హైదరాబాద్ రంగారెడ్డి కలెక్టర్ తరుపున మరొకరికి డబుల్ బెడ్ రూం. ఖమ్మం లో నివసిస్తున్న మహిళకు కూకట్ పల్లి లో డబుల్ బెడ్ రూం ఇచ్చారని అన్నారు. ఎండోన్మెంట్ కమిషనర్ తరుపున మరొకరికి డబుల్ బెడ్ ఇచ్చారు. కుత్బుల్లాపూర్ రెవిన్యూ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న ప్రత్యూషకి డబుల్ బెడ్ రూం. పొన్నం ప్రభాకర్ పైరవీతో నరేష్ కుమార్ అనే వ్యక్తికి డబుల్ బెడ్ రూం ఇచ్చారు. మాజీ పిసిసి అధ్యక్షుడు డి శ్రీనివాస్ అల్లుడు శైలజ పేరుమీద మరొకరికి డబుల్ బెడ్ రూం, మంత్రులు కలెక్టర్లు లెటర్లు రాయడం డబుల్ బెడ్ రూములు కేటాయించడం ఇదేనా ప్రజా పాలన. కూకట్ పల్లి నిరుపేద ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇవ్వాలని కేసీఆర్ ప్రభుత్వం ఇండ్లు కట్టింది.కనీస నిబంధనలు పాటించడం లేదు. ఎవరికి పడితే వారికి ఇష్టం వచ్చినట్లు అలాట్మెంట్ ఇస్తున్నారు..డబుల్ బెడ్ రూం ఇండ్లకోసం ఎలాంటి అప్లికేషన్ పెట్టుకొని వ్యక్తులకు కాంగ్రెస్ మంత్రులు ఇండ్లు ఇస్తున్నారు. అక్రమంగా లోపాయికారి తనంతో డబ్బులు గుంజుతూ పైరవీ లేఖలతో అమ్ముకుంటున్నారు. హైదరాబాద్ నగర ప్రజలకు లక్ష డబుల్ బెడ్ రూం ఇస్తామని ప్రజలను మోసం చేస్తున్నారు.అప్లికేషన్ పేరుమీద 10 వేల రూపాయలు కట్టించుకొని ప్రజలను మోసం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం. అరులక్షల రూపాయలు కట్టితే ఇండ్లు కేటాయేస్తం అంటున్నారు. నిరుపేదలు అరులక్షల రూపాయలు కట్టుకొనే స్థోమత ఉంటుందా అని ప్రశ్నించారు. కెసిఆర్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూంలు కట్టించి ఒక్క రూపాయ తీసుకోకుంటా నిరుపేదలను ఇండ్లు అందించాం. మేడ్చల్ కలెక్టర్ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిపక్షపాతంగా పనిచేస్తున్నారు. కాంగ్రెస్ ,బీజేపీ పార్టీలు ఒక్కరు కూడా డబుల్ బెడ్ రూం ఇండ్ల అవినీతిపై మాట్లాడారు. కాంగ్రెస్ మంత్రులు ఇష్టం వచ్చిన వాళ్లకు ఇండ్లను ఇస్తే హైకోర్టుని ఆశ్రయిస్తామని అయన అన్నారు.

మార్కెట్లోకి కొత్త రకం నోట్లు

హైదరాబాద్ : పాలిమర్ నోట్ల ప్రవేశం డిజిటల్ చెల్లింపులపై ఏదైనా ప్రభావం చూపుతుందా లేదా అని చెప్పడం తొందరపాటు అవుతుందని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. ఈ నోట్లు క్రమం తప్పకుండా చలామణిలోకి వచ్చిన తర్వాతే దీనిపై సరైన అంచనా వేయడం సాధ్యమవుతుంది. నగదు, డిజిటల్ చెల్లింపులు ఒకదానికొకటి పూరకంగా ఉంటాయని, భవిష్యత్తులోనూ కలిసి కొనసాగుతాయని కేంద్ర బ్యాంకు విశ్వసిస్తోంది.ప్లాస్టిక్‌ను పోలి ఉండే పాలిమర్ కరెన్సీ నోట్లు త్వరలో భారతదేశంలో చలామణిలోకి రావచ్చు..క్షేత్రస్థాయి ప్రయోగాల కోసం రూ.10, రూ.20 డినామినేషన్లలో 10 కోట్ల పాలిమర్ కరెన్సీ నోట్లను జారీ చేయాలన్న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. భారతదేశంలో పాలిమర్ కరెన్సీ నోట్లను ప్రవేశపెట్టే దిశగా ఇది మొదటి ప్రధాన అడుగుగా పరిగణించవచ్చు..లోక్‌సభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానం లో ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి, ఆర్‌బిఐ ప్రారంభంలో ఈ నోట్లను పరిమిత స్థాయిలో జారీ చేస్తుందని తెలిపారు. భారతదేశంలోని విభిన్న వాతావరణ, వినియోగ పరిస్థితులలో వాటి మన్నికను, వినియోగాన్ని పరీక్షించడమే ఈ ప్రయోగం ఉద్దేశ్యం. ఈ ప్రయోగం విజయవంతమైతేనే, వాటిని భారీస్థాయిలో జారీ చేసే విషయాన్ని పరిగణనలోకి తీసుకుంటారు.పాలిమర్ నోట్లు ఎందుకు ప్రత్యేకమైనవి:సాధారణ కాగితపు నోట్ల కంటే పాలిమర్ నోట్లు బలంగా,ఎక్కువ కాలం మన్నికగా ఉంటాయని ఆర్‌బిఐ భావిస్తోంది. అవి అంత సులభంగా చిరగవు, అలాగే నీరు, మురికి పట్టవు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో పాలిమర్ నోట్లు ఇప్పటికే వాడుకలో ఉన్నాయి. సాంప్రదాయ నోట్ల కంటే వీటి మన్నిక ఎక్కువగా ఉన్నట్లు గుర్తించింది ఆర్బీఐ. అందువల్ల నగదు ఇప్పటికీ విస్తృతంగా వాడుకలో ఉన్న భారతదేశం వంటి దేశాలలో ఈ నోట్లు మరింత ప్రభావవంతంగా నిరూపించుకోగలవు.కాగితపు నోట్లను నిలిపివేస్తారా?ప్రభుత్వం ఈ విషయంపై ఉన్న ఆందోళనలను తోసిపుచ్చింది. ప్రస్తుతానికికాగితపు కరెన్సీని నిలిపివేసే ప్రతిపాదన ఏదీ లేదని ఆర్థిక శాఖ సహాయ మంత్రి స్పష్టంగా తెలిపారు. ప్రస్తుతం ఉన్న కాగితపు కరెన్సీతో పాటు పాలిమర్ నోట్లు కూడా చలామణిలో కొనసాగుతాయి.

దీని అర్థం ప్రజలు తమ వద్ద ఉన్న కాగితపు కరెన్సీని మార్చుకోవాల్సిన అవసరం ఉండదు.

డిజిటల్ చెల్లింపులపై తక్షణ ప్రభావం ఉండదు: పాలిమర్ నోట్ల ప్రవేశం డిజిటల్ చెల్లింపులపై ఏదైనా ప్రభావం చూపుతుందా లేదా అని చెప్పడం తొందరపాటు అవుతుందని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. ఈ నోట్లు క్రమం తప్పకుండా చలామణిలోకి వచ్చిన తర్వాతే దీనిపై సరైన అంచనా వేయడం సాధ్యమవుతుంది. నగదు, డిజిటల్ చెల్లింపులు ఒకదానికొకటి పూరకంగా ఉంటాయని, భవిష్యత్తులోనూ కలిసి కొనసాగుతాయని కేంద్ర బ్యాంకు విశ్వసిస్తోంది.

డీఎస్సీ అక్రమాలపై సీబిఐ విచారణ జరిపించాలి

మంత్రి లోకేష్ రాజీనామా చేయాలి : కాకాణి

నెల్లూరు : నెల్లూరు నగరంలో,డీఎస్సీ నియామకాలలో జరిగిన అక్రమాలు, ఫీజు రీయింబర్స్ మెంట్ విధానం, నిరుద్యోగ భృతి ఇవ్వని వైనాల తోపాటు నీట్ పరీక్ష పేపర్ లీకేజీ విషయంలో విద్యార్థుల పోరాటానికి సంఘీభావం తెలుపుతూ మాజీ మంత్రి, వైకాపా ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులు "డా" కాకాణి గోవర్ధన్ రెడ్డి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాసనమండలి సభ్యులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య, రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి, వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జి నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి , గూడూరు నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త గురయ్య , కోవూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ యువజన విభాగం అధ్యక్షుడు నల్లపరెడ్డి రజిత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. కాకాణి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తూ, డిఎస్సి నిర్వహణలో భారీ కుంభకోణానికి పాల్పడ్డారని ఆరోపించారు. మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. డిఎస్సి నిర్వహించిన తీరు, అక్రమాలు మరియు అభ్యర్థుల నుండి వస్తున్న తీవ్ర ఆరోపణలపై సమగ్రంగా సిబిఐ చేత విచారణ జరిపించాలని కోరారు.కష్టపడి పరీక్షలు రాసిన అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని, ర్యాలీ సందర్భంగా ఓ బాధితుడు తన బిడ్డకు జరిగిన అన్యాయాన్ని నేరుగా వచ్చి వివరించడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. డిఎస్సి లో జరిగిన అక్రమాలపై ఇప్పటికే అనేక ఆధారాలను బహిర్గతం చేశామని తెలిపారు. ఎమ్మెల్సీ, నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్ఛార్జ్ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారు కూడా శాసనమండలిలోనూ, బయట మీడియా వేదికగా ఆధారాలతో సహా ఈ విషయాలను స్పష్టంగా లేవనెత్తారని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వంలో స్పోర్ట్స్ కోటా పేరుతో తీవ్ర అన్యాయం, అక్రమాలు జరుగాయని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కష్టపడి బంగారు పతకాలు సాధించిన అసలైన క్రీడాకారులకు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు దక్కడం లేదని, అసలు క్రీడా మైదానంలోకే అడుగుపెట్టని వారికి స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాలు కట్టబెడుతున్నారని ఆయన విమర్శించారు.

కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై డోర్ టు ప్రోగ్రాం

శిరివెళ్ల : సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు గారు ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు గౌరవనీయులైన అఖిలమ్మ గారి ఆదేశాలతో రెండవ రోజు డోర్ టు డోర్ క్యాంపియన్ లో భాగంగా 70వ బూతు పరిధిలో ప్రజలకు సంక్షేమ కార్యక్రమాల గురించి వివరిస్తూ కూటమి ప్రభుత్వం సంక్షేమ విజయాలు రెండు ఏళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం డోర్ టు డోర్ కార్యక్రమాన్ని గురించి వివరించడం జరుగుతున్నది అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలతో మమేకమవుతు ఎలాంటి సమస్యలు ఉన్నా ప్రజలు మా దృష్టికి తీసుకువస్తే మేము ఎమ్మెల్యే గారైన అఖిలమ్మ గారి దృష్టికి తీసుకుపోయి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రజలకు తెలియజేస్తూ ఈ డోర్ టు డోర్ కార్యక్రమాన్ని మా వంతుగా విజయవంతం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. కార్యక్రమంలో 70 బూతు ఇంచార్జి కేదం సుబ్బారావు తెలుగుదేశం పార్టీ నాయకులు నీటి సంఘం అధ్యక్షులు చిలుకల రాంపుల్లయ్య, కోకన్వీనర్ చిలుకల లక్ష్మీనారాయణ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు.

కుత్బుల్లాపూర్ లో చైన్ స్నాచింగ్

మేడ్చల్ : కుత్బుల్లాపూర్ లో చైన్ స్నాచింగ్ జరిగింది. స్నాచర్ ఒక వృద్ధురాలి మెడలో నుంచి మూడు తులాల చైన్ లాక్కెళ్లాడు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిగిలోని హెచ్ఏఎల్ కాలనీ లో చైన్ స్నాచింగ్ జరిగింది. ఇంటిముందు కూర్చున్న వృద్ధురాలు వెంకమ్మ(80) మెడలో నుండి 3తులాల గొలుసునుదుండగుడు లాక్కెళ్లాడు. కాలనీ వాసులు చైన్ స్నాచర్ ను వెంబడించి పట్టుకుని దేహశుద్ధి చేసారు. చైన్ స్నాచింగ్ చేసిన బైక్ ను వదిలి కాలనీవాసుల నుండి నిందితుడు తప్పించుకు పారిపోయాడు. ..

నేరాల ఛేదనలో మరింత కీలకమైన భాధ్యతలు నిర్వర్తించాలి

- పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం : నేరాల గుర్తింపు విషయంలో సెంట్రల్ క్రైమ్ స్టేషన్ మరింత సమర్థవంతంగా పని చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. మంగళవారం నగరంలోని సెంట్రల్ క్రైమ్ స్టేషన్ను సందర్శించిన పోలీస్ కమిషనర్..నేరాలు, దొంగతనాలు, దోపిడీలు తదితరాలను గుర్తించడంలో దర్యాప్తు అధికారులకు అందిస్తున్న సహాయాన్ని, పాత నేరస్థుల కదలికలకు సంబంధించి ముందస్తు సమాచార సేకరణలో సీసీఎస్ పోలీసుల పనితీరును స్వయంగా పరిశీలించారు. తరువాత ఆయన మాట్లాడుతూ... నేరాల ఛేదనలో కీలకంగా వ్యవహరించే సీసీఎస్ను పటిష్ట పరిచేందుకు అవసరమైన చర్యలు చేపడతామన్నారు. అంతేకాక ప్రాపర్టీ రికవరీపై సీసీఎస్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వివిధ రకాలైన నేరాల అదుపునకు అందుబాటులో ఉన్న ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం ద్వారా సత్ఫలితాలు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దర్యాప్తు వేగవంతం చేయడానికి క్రైమ్ బృందాల ఏర్పాటుపై దృష్టి పెట్టాలని ఆదేశించారు.

గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది

అచ్చంపేట : ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గిరిజన ప్రాంతాల అభివృద్ధిని రాష్ట్ర అభివృద్ధిలో అంతర్భాగంగా భావిస్తూ విద్య, మౌలిక వసతులు, ఉపాధి, జీవన ప్రమాణాల పెంపునకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యా వాతావరణం, సురక్షితమైన వసతి, ఆధునిక మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు గిరిజన కుటుంబాలకు స్థిరమైన ఆదాయ వనరులు సృష్టించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. మంగళవారం అచ్చంపేట నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణతో కలిసి మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఆర్టికల్-273(1) గ్రాంట్ మరియు ప్రధానమంత్రి ధర్తి ఆబా జనజాతి గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకాల కింద సుమారు రూ.12.70 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.

న్యూజెర్సీ రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

హైదరాబాద్ : అమెరికాలోని న్యూజెర్సీలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తెలంగాణకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ శ్రీపతి దీపారెడ్డి (44) దుర్మరణం చెందారు. ఆమె రంగారెడ్డి జిల్లా ఆమన్ గల్ మండలం ఆకుతోటపల్లి గ్రామానికి చెందినవారు. దీపారెడ్డి తన భర్త రామకృష్ణారెడ్డితో కలిసి న్యూజెర్సీలో నివాసముంటున్నారు. దంపతులిద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా స్థిరపడ్డారు. వీరు ప్రయాణిస్తున్న కారు సిగ్నల్ వద్ద వేచి ఉన్న సమయంలో, వేగంగా వచ్చిన మరొక వాహనం వీరి కారును వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దీపారెడ్డి ఘటనా స్థలంలోనే ప్రాణాలు విడిచారు.

కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనను ప్రజల్లోకి తీసుకెళ్తున్న "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం

పత్తికొండ : కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన విజయాలను ప్రజలకు వివరించే "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం పత్తికొండ మండలం వాటికల్లుగుండు గ్రామంలో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ శాసన సభ్యులు శ్రీ కె.ఈ. శ్యాం కుమార్ గారు ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలిసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం గత రెండేళ్లుగా పారదర్శక పాలనతో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుందని అన్నారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, పేద మరియు మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. మై టిడిపి ఆప్ లో ప్రతి ఒక్కరు ఫొటోస్ అప్లోడ్ చేయాలని ఆయన సూచించారు.అలాగే బూత్ ఇన్చార్జిలు, క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు మరియు ప్రతి కార్యకర్త తప్పనిసరిగా తమ తమ కార్యక్రమాల ఫోటోలను యాప్‌లో అప్లోడ్ చేయాలని, ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని సంబంధిత అధికారుల ద్వారా త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువయ్యే లక్ష్యంతో "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ అబ్జర్వర్ వడ్డె పూలన్న గారు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు, యువత, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం

మద్దికేర : మద్దికేర మండల పరిధిలోని గల మొలగవల్లి రహదారి సమీపంలో గుర్తుతెలియని మహిళా మృతదేహం లభించిందని మద్దికేర ఎస్సై హరిత తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్దికెర–మొలగవల్లి రహదారిలోని శారదమ్మ పొలానికి తూర్పు వైపున ఉన్న కరువు పని గుంతలో గుర్తు తెలియని మహిళ మృతదేహం ఉన్నట్లు మద్దికెర ఈస్ట్ వీఆర్వో రంగస్వామి సమాచారం ఇవ్వడంతో వీఆర్వో రంగస్వామితో పాటు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా సదరు మృతురాలి వయస్సు సుమారు 70–75 సంవత్సరాల మధ్య ఉండవచ్చని, మృతదేహం ఇప్పటికీ సుమారు ఆరు రోజుల క్రితమే సహజముగా మృతి చెందినట్లు కనిపించగా,శరీరంలోని కొన్ని భాగాలు అడవి జంతువుల వల్ల దెబ్బతిన్నట్లు గుర్తించినట్లు ఎస్ఐ హరిత తెలియజేశారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి,ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె తెలియజేశారు. మృతురాలి వివరాలు తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్ లేదా మద్దికెర పోలీస్ స్టేషన్ 9121101130 నంబర్ కు సమాచారం అందించాలని మద్దికేర ఎస్సై హరిత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మద్దికేర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీ బాలాజీ మెడికల్ కాలేజీలో ఘనంగా

ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం

- ఉచిత హెపటైటిస్-బి టీకా పంపిణీ..

రేణిగుంట: ప్రపంచ హెపటైటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ బాలాజీ మెడికల్ కాలేజ్, హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో విద్యార్థులు, వైద్యులు మరియు సిబ్బంది కోసం ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమం మరియు ఉచిత హెపటైటిస్–బి వ్యాక్సినేషన్ డ్రైవ్ అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కాలేజీ గౌరవనీయ ఉపకులపతి డా. హనుమంత రావు ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ వేడుకలో హెచ్ఆర్ డైరెక్టర్ డా. ఎం. నాగరాజు, జేఈవో డా. ఎం. నవీన్, మెడికల్ సూపరింటెండెంట్ డా. జె. వీరస్వామి అలాగే వివిధ క్లినికల్ విభాగాల అధ్యాపకులు విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు.

ఆరోగ్య అవగాహనే శ్రీరామరక్ష... ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. హెపటైటిస్ వ్యాధి సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. ముఖ్యంగా వైద్య రంగంలో సేవలందిస్తున్న విద్యార్థులు, వైద్యులు మరియు సిబ్బంది నిరంతరం రోగులతో మమేకమై ఉంటారు కాబట్టి, వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ఉచిత హెపటైటిస్–బి టీకా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు.

విజయవంతమైన నిర్వహణ.. ఈ బృహత్ కార్యక్రమాన్ని మైక్రోబయాలజీ విభాగానికి చెందిన డా. ఎం. నాగరాజ, డా. కె.హెచ్. వాసుదేవ నాయుడు ఆధ్వర్యంలో సమర్థవంతంగా రూపకల్పన చేశారు. అసోసియేట్ డీన్ (స్టూడెంట్ అఫైర్స్) డా. సుజాత, పీడియాట్రిక్స్ విభాగం నుంచి డా. మను, మెడిసిన్ విభాగం నుంచి డా. మునీశ్వర రెడ్డి మరియు డా. జయ భాస్కర్ శ్రీబీ ఈ కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. వీరికి తోడుగా నర్సింగ్ విభాగం పరిపాలన సిబ్బంది మరియు ఆడియో విజువల్ విభాగాలు సంయుక్తంగా శ్రమించి కార్యక్రమాన్ని దిగ్విజయం చేశాయి. వైద్య విద్యార్థులు ఫ్యాకల్టీ సభ్యులు మరియు సిబ్బంది నుంచి ఈ కార్యక్రమానికి అపూర్వ స్పందన లభించింది. తమ ఆరోగ్యం కోసం ఉచితంగా వ్యాక్సినేషన్ డ్రైవ్ ను ఏర్పాటు చేయడంతో పాటు దీనిని పూర్తిగా స్పాన్సర్ చేసిన చైర్మన్ కి ఈ సందర్భంగా కాలేజ్ యాజమాన్యం అధ్యాపక బృందం మరియు విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశా

బాలికను కాపాడిన ఆర్టీసీ

పటాన్ చెరు :ఒక ఆర్టీసీ బస్సు (మిధాని డిపో) కండక్టర్ (శేఖర్), డ్రైవర్ (జె.ఎస్.కుమార్) చొరవ ఒక విద్యార్థిని కాపాడింది.పటాన్ చెరువులోని తెలంగాణ మైనారిటీ గురుకులం విద్యార్థిని అనూహ్యంగా పటాన్ చెరువు వద్ద ఆర్టీసీ బస్సు (నెం.218) ఎక్కింది.చేతిలో పది రూపాయల నోటు తప్ప ఆ బాలిక వద్ద ఏమి లేవు, కాళ్లకు చెప్పులు కూడా లేవు కండక్టర్ టికెట్ అడిగినప్పుడు దీనంగా అదోరీతిలో చూసింది. కండక్టర్కు అనుమానం వచ్చింది, విషయన్ని డ్రైవర్ కు చెప్పాడు, ఇద్దరూ ఆ అమ్మాయిని కనిపెడుతూనే ఉన్నారు. పక్కన ఉన్న ప్యాసింజర్ వద్ద ఫోన్ తీసుకొని ఆ అమ్మాయి ఎవరికో మాట్లాడింది ఆ నెంబర్ ఆధారంగా ఆఅమ్మాయి మైనారిటీ గురుకులం విద్యార్థిగా నిర్ధారణ అయింది. దాంతో తోటి ప్రయాణికులకు చెప్పడంతో ఆఅమ్మాయి వెనుక నుంచి కదులుతున్న బస్సులోంచి దిగేందుకు ప్రయత్నించింది ప్రయాణికులు అందరూ ఆమెను పట్టుకొని, సముదాయించి చివరకు సైఫాబాద్ పోలీస్ స్టేషన్ లో అప్పగించడం జరిగింది.

మన్ననూరు హాస్టల్ ను తనిఖీ చేసిన మంత్రి అడ్లూరి

నాగర్ కర్నూలు : మన్ననూర్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మంత్రి వెంట అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తదితరులున్నారు. విద్యా ప్రమాణాలు, హాస్టల్ వసతి, భోజన నాణ్యతపై మంత్రి క్షుణ్ణంగా పరిశీలన జరిపారు. పారిశుద్ధ్యం, తాగునీరు, వైద్య సేవలు, భద్రతా ఏర్పాట్లపై ఆరా తీసారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. వంటగది, భోజనశాల, హాస్టల్ గదులు, తరగతి గదులు, మరుగుదొడ్ల పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్యకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు.

కాలానికి అనుగుణంగా తీరొక్క కూరగాయల సాగు

ఎల్ నినో ప్రభావానికి అధిగమించేందుకు మారుపాక రైతు వినూత్న విధానంలో ముందుకు

పరిశీలించి అభినందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ - 30 గుంటల్లో ఆరు రకాల కూరగాయలు సాగు చేస్తున్న రైతు చెరుకు తిరుపతి

రాజన్న సిరిసిల్ల : కాలానికి అనుగుణంగా తీరొక్క కూరగాయలు సాగు చేస్తున్నారు వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామానికి చెందిన చెరుకు తిరుపతి. ఎల్ నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం కురిసే అవకాశం ఉండడం, భూ గర్భ జలాలు రానురాను తగ్గుముఖం పడుతున్న నేపథ్యంలో ప్రస్తుత వాతావరణ పరిస్థితులు భిన్నంగా నవెూదు అవుతున్నాయి.సంప్రదాయ వరి ఇతర పంటలకు సాగు నీరు ఎక్కువ అవసరం అవుతుంది. ఎల్ నినో ప్రభావం తక్కువ వర్షపాతంతో ఇబ్బందులు అధిగమించేందుకు తనకు ఉన్న ఐదు ఎకరాలను బీడుగా వదిలివేయవద్దని, తక్కువ నీటితో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి ఆదాయం పొందాలనే ఉద్దేశంతో వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామానికి చెందిన చెరుకు తిరుపతి అనే రైతు తనకు ఉన్న ఐదు ఎకరాల భూమిలో వరికి బదులుగా ఇతర పంటలు సాగు చేస్తానని నిర్ణయించుకున్నారు. దాదాపు 30 గంటల విస్తీర్ణంలో ప్రస్తుతం బీరకాయ, కాకర కాయ, బెండకాయ, గోరు చిక్కుడు, సోర కాయ, మెంతి కూర సాగు చేస్తున్నారు. ఇప్పుడు బీరకాయ పంట చేతికి వచ్చింది. మిగతా భూమి లో వివిధ పంటలు సాగు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నారు. వరికి బదులుగా కూరగాయలు

వేములవాడ అర్బన్ మండలం మారుపాకలో రైతునేస్తం కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆ రైతు వివిధ రకాల కూరగాయలు సాగు చేస్తున్న విషయం తెలిసి నేరుగా ఆతడి వ్యవసాయ భూమికి వెళ్లారు.ఏ ఏ పంటలు వేస్తున్నారు? ఎంత విస్తీర్ణంలో వేశారు? సాగులో మెలకువలు .. సాగు విధానం తదితర అంశాలపై తిరుపతిని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల కు అనుగుణంగా

చెరుకు తిరుపతి కూరగాయలు సాగు చేయడాన్ని చూసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందని, భూగర్భ జలాలు తగ్గుతున్నాయని వెల్లడించారు. ఈ నేపథ్యంలో రైతు సంప్రదాయ పంటలు సాగు చేయకుండా కూరగాయలు సాగు చేస్తున్నారని వివరించారు. వరికి బదులుగా కూరగాయలు సాగు చేసి ఆదాయం పొందే మార్గాన్ని రైతు అవలంబిస్తున్నారని తెలిపారు. వివిధ రకాల కూరగాయలు సాగు చేయడంతో తనకు మంచి ఆదాయం వచ్చే అవకాశం ఉందని, వాతావరణ ఇబ్బందులు, నీటి సమస్య దూరం చేసుకునే అవకాశం ఉందని వెల్లడించారు.

అలాగే సేంద్రియ ఎరువులు ఉపయోగించి పంటలు సాగు చేస్తే రైతులకు మరింత ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. మిగతా రైతులు కూడా తమకు ఉన్న భూమిలో ఆరుతడి పంటలు, కూరగాయలు సాగు చేసి ఆదాయం పొందాలని, ప్రస్తుత వాతావరణ ఇబ్బందుల నుంచి బయట పడాలని పిలుపు నిచ్చారు. ఉద్యానవన శాఖ ఇతర శాఖల నుంచి వచ్చే ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ ఏడాది రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు సాగాలని పిలుపు నిచ్చారు. పరిశీలనలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, ఆత్మ కమిటీ వేములవాడ డివిజన్ అధ్యక్షుడు ముస్కు ముకుందరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ జయంత్ కుమార్ తదితరులు ఉన్నారు

యనగండ్లలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం

ప్రజలను నేరుగా కలుసుకున్న ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి - సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి హామీ

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై విస్తృత అవగాహన - గ్రామాభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం

సి.బెలగల్ : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు నేరుగా చేరవేసి, వారి సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకునే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ చేపట్టిన "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం సోమవారం సి.బెలగల్ మండలం గొల్లల దొడ్డి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి పాల్గొని గ్రామంలోని ప్రతి వీధిలో ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.గ్రామంలో అడుగడుగునా ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు, మహిళలు, యువత, పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. గ్రామంలోని పలు కాలనీల్లో పర్యటించిన ఎమ్మెల్యే ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలు, సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజల స్పందనను స్వయంగా అడిగి తెలుసుకోవడంతో పాటు, భవిష్యత్తులో గ్రామాభివృద్ధికి చేపట్టనున్న కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబం అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ పారదర్శక పాలన అందిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ రహదారులు, తాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులు, మహిళలు, యువత, వృద్ధులు, విద్యార్థులు సహా అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు.గ్రామస్తులు తమ ప్రాంతంలో ఉన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తాగునీటి సమస్య, అంతర్గత రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ సరఫరా, పింఛన్ల మంజూరు, గృహ నిర్మాణాలు, సంక్షేమ పథకాల అర్హతలు, రైతులకు సాగునీటి సౌకర్యం వంటి అంశాలపై వినతిపత్రాలు అందజేశారు. ప్రతి సమస్యను ఎమ్మెల్యే శ్రద్ధగా విని సంబంధిత అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో ఎలాంటి సందేహాలు ఉన్నా నేరుగా నాయకులను, అధికారులను సంప్రదించాలని, ఎవరూ మధ్యవర్తులను నమ్మవద్దని సూచించారు. "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడం, ప్రభుత్వ కార్యక్రమాలను వివరించడం, ప్రజలతో ప్రత్యక్ష అనుబంధాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యమని ఎమ్మెల్యే వివరించారు. గ్రామాభివృద్ధి విషయంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని, ప్రభుత్వం ప్రజలు కలిసి పనిచేస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో కోడుమూరు నియోజకవర్గ టీడీపీ ఎన్నికల పరిశీలకుడు వి. వెంకట్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు దూదువలి బూతు ఇన్చార్ .వెంకటేశ్వర రెడ్డి ప్రజాప్రతినిధులు, మండల స్థాయి నాయకులు, గ్రామ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, మహిళలు, యువత, అభిమానులు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభం నుంచి ముగింపు వరకు గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొనగా, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు తమ సమస్యలను వివరించారు.

డైటీషియన్ పోస్టులకు మోక్షమెప్పుడు..?

రాష్ట్రంలోని ప్రభుత్వ బోధనాస్పత్రుల్లో 42 పోస్టులు ఖాళీ

హైదరాబాద్ : ఆస్పత్రిలో చేరిన రోగులకు వైద్యంతోపాటు మంచి ఆహారం అందివ్వటం కూడా చాలాముఖ్యం. రోగుల ఆరోగ్య పరిస్థితిని బట్టి ఎలాంటి ఆహారం తీసుకోవాలో సూచించే బాధ్యత డైటీషిన్‌ది. రోగి త్వరగా కోలుకోవటంతో డైటీషియన్ పాత్ర చాలా కీలకం. కానీ, రాష్ట్రంలోని ప్రభుత్వ బోధనాస్పత్రుల్లో డైటీషియన్లు కరువయ్యారు. 42 డైటీషియన్ పోస్టులు ఏళ్లుగా ఖాళీగానే ఉన్నాయి. వీటిని పదోన్నతుల ద్వారా భర్తీ చేస్తారు. ఏడాది కాలంగా రెండుసార్లు పదోన్నతులకు సంబంధించిన ప్రొవిజనల్ లిస్టులు ప్రకటించినా.. ఇప్పటికీ వాటిని భర్తీ చేయలేదు. డీఎంఈ పరిధిలో డైటీషియన్స్, బయోకెమిస్ట్, లైబ్రేరియన్, అసిస్టెంట్ లైబ్రేరియన్‌కు సంబంధించిన పదోన్నతులుంటాయి. ఇందులో లైబ్రేరియన్, అసిస్టెంట్ లైబ్రేరియన్, బయోకెమిస్టు పోస్టుల పదోన్నతులు గతేడాది ఇచ్చేశారు. డైటీషియన్ పదోన్నతులకు కూడా ఆ సమయంలోనే 54 మందితో ప్రొవిజనల్ జాబితా విడుదల చేశారు. కానీ, విద్యార్హతల విషయంలో అనేక కొర్రీలు పెట్టి పదోన్నతులు నిలిపివేశారు. అనంతరం అశావహులు డీఎంఈ డాక్టర్ నరేంద్రకుమార్‌ను కలసి విన్నవించటంతో ప్రమోషన్లు ఇవ్వాలని కార్యాలయ అధికారులను ఆయన ఆదేశించారు. దీంతో ఈ ఏడాది కూడా 51 మందితో ప్రొవిజనల్ జాబితాను విడుదల చేశారు. మల్టీజోన్ 1లో 20 పోస్టులకు 31 మంది, మల్టీజోన్ 2లో 22 పోస్టులకు 20 మంది అభ్యర్థులు ఈ జాబితాలో ఉన్నారు. 20 రోజుల క్రితం అభ్యర్థుల విద్యార్హత ధ్రువపత్రాలను పరిశీలించారు. అయితే.. జేడీ, డీడీలు బిజీగా ఉండి ఆ రోజు సర్టిఫికేట్ వెరిఫికేషన్‌లో పాల్గొనలేదు. ఇతర అధికారులే ఆ కార్యక్రమాన్ని పూర్తిచేశారు. దీంతో తాము పరిశీలించకుండానే వెరిఫికేషన్ ఎలా చేస్తారని డీడీ కొర్రీ పెట్టారు. మళ్లీ వెరిఫికేషన్ చేస్తామని తెలిపారు. కానీ, ఇప్పటివరకు చేయనేలేదు. డీఎంఈ పరిధిలో 35 మెడికల్ కాలేజీలు, వాటి అనుబంధ ఆస్పత్రులున్నాయి. అలాగే హైదరాబాద్‌లో నిలోఫర్, ఛాతీ, మానసిక వైద్యశాల, పేట్లబుర్జు లాంటి దవాఖానాలు కూడా డీఎంఈ పరిధిలోకే వస్తాయి. బోధనాస్పత్రుల్లో విధిగా డైటీషియన్లు ఉండాలి. కానీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి భర్తీ చేయలేదు. ఉమ్మడి రాష్ట్రంలో 2013లో చివరిసారి పదోన్నతులు కల్పించారు. బోధనాస్పత్రుల్లో డైటీషియన్లు లేకపోవటంతో డైట్ కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

తెలంగాణలో వరల్డ్ స్కిల్ ల్యాబ్ నెలకొల్పండి

తాడిచెర్ల-2 బొగ్గు గని పనుల్లో వేగం పెంచండి - కేంద్ర మంత్రులకు రాష్ట్ర మంత్రి వివేక్ వినతి

న్యూఢిల్లీ : తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర శక్తి(కార్మిక, ఉపాధి కల్పన), గనుల శాఖ మంత్రి జి.వివేక్ కేంద్ర మంత్రులకు విజ్ఞప్తి చేశారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణతో కలిసి ఆయన న్యూఢిల్లీలో కేంద్ర మంత్రులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి, గనుల పురోగతి, మౌలిక వసతుల విస్తరణ, కార్మిక సంక్షేమం వంటి అంశాలపై వారితో చర్చించారు. ఈ క్రమంలో తెలంగాణలో 'వరల్డ్ స్కిల్ ల్యాబ్' ఏర్పాటు చేయాలని, యువతకు త్రిభాషా విధానంలో భాగంగా జర్మన్, జపనీస్ వంటి అంతర్జాతీయ భాషలను నేర్పించాలని, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ కార్యక్రమాలను విస్తరించాలని.. కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి జయంత్ చౌదరిని కోరారు.

దీనికి ఆయన స్పందిస్తూ.. భూమి కేటాయిస్తే రాష్ట్రంలో ల్యాబ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు వివేక్ తెలిపారు. కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయను కలిసి.. రామగుండంలో మంజూరైన 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రికి త్వరగా జీవో జారీ చేయాలని కోరారు. అనంతరం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డిని కలిసిన వివేక్..

కృష్ణా జలాలపై యథాతథ స్థితి

న్యూఢిల్లీ : కృష్ణా నదీ జలాల పంపిణీకి సంబంధించి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల మధ్య నడుస్తున్న సుదీర్ఘ వివాదంలో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్–2 (కేడబ్ల్యూడీటీ–2) ఉత్తర్వులను అధికారిక గెజిట్‌లో ప్రచురించేలా ఆదేశాలివ్వాలని, 2011 నాటి

మధ్యంతర ఉత్తర్వులను తక్షణమే ఎత్తివేయాలని కర్ణాటక చేసిన విజ్ఞప్తిని తోసిపుచ్చింది. ఈ కేసులో కృష్ణా జలాలపై యథాతథ స్థితే (స్టేటస్ కో) కొనసాగుతుందని స్పష్టం చేసింది. ఈ వ్యవహారంపై లోతైన, విస్తృత స్థాయి విచారణ అవసరమని పేర్కొంటూ తదుపరి విచారణను సెప్టెంబరు మొదటి వారానికి వాయిదా వేసింది. కృష్ణా జల వివాదానికి సంబంధించి 'ఏపీ వర్సెస్ కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ, కేంద్రం ప్రభుత్వం' పిటిషన్‌ను సోమవారం సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం విచారించింది. కర్ణాటక తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. ట్రైబ్యునల్ అవార్డు ప్రకారం కర్ణాటకకు 173 టీఎంసీల నీటి వాటా రావాల్సి ఉందని తెలిపారు. అప్పర్ కృష్ణా ప్రాజెక్టు స్టేజ్–3 కింద కాలువలు సహా ఇతర పనుల కోసం ఇప్పటికే రూ.29 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని పేర్కొన్నారు.

అయితే, గెజిట్ నోటిఫికేషన్ రాకపోవడం వల్ల తాము నిర్మించిన కాలువలు నిరుపయోగంగా మారాయన్నారు. కర్ణాటక రాష్ట్రంలోని తీవ్ర కరువు ప్రాంతాలైన కలబుర్గి, యాదగిరి, రాయచూర్ తదితర జిల్లాలకు నీటి వనరులు ఎంతో అవసరమని, వీటన్నింటిని పరిశీలించి 2011 నాటి మధ్యంతర ఉత్తర్వులను సవరించాలని ధర్మాసనం ఎదుట విజ్ఞప్తి చేశారు. ఇదొక అంతర్రాష్ట్ర జల వివాదమని, ఈ కేసులో అనేక న్యాయ, సాంకేతికమైన అంశాలు ఇమిడి ఉన్నాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల అప్పీళ్లు, వాదనల్ని సైతం పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొంది. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న మధ్యంతర ఉత్తర్వులను ఇప్పటికిప్పుడే అత్యవసరంగా, హడావుడిగా ఎత్తివేయడం, సవరించడం సాధ్యం కాదని తెలిపింది. ' కేసులో తీర్పు చెప్పకుండా నేను పదవీ విరమణ చేయను. సెప్టెంబరు మొదటి వారంలో దీనికి సంబంధించి తదుపరి విచారణ చేపడతాం. ప్రస్తుతం ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనాలను ఏర్పాటు చేసే పనిలో ఉన్నాను.

విద్యుత్ షాక్‌తో మహిళ మృతి.

మరో మహిళకు తీవ్ర గాయాలు.

దుబ్బాక ప్రజాకలం జూలై 29.

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై ఓ మహిళ మృతి చెందగా, మరో మహిళ తీవ్రంగా గాయపడిన సంఘటన రాయపోల్ మండలం అనాజిపూర్ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. రాయపోల్ పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని అనాజిపూర్ గ్రామానికి చెందిన రాచకొండ లక్ష్మి (55) వ్యవసాయ కూలీగా పనిచేస్తోంది. బుధవారం అదే గ్రామానికి చెందిన రాచకొండ యాదగిరి పొలంలో నాట్లు వేసేందుకు లక్ష్మితో పాటు పలువురు మహిళా కూలీలు వెళ్తున్నారు. ఈ క్రమంలో గ్రామంలోని పోచమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభం నుంచి తీగలు ఫెన్సింగ్‌కు తగిలి విద్యుత్ ప్రవహిస్తోంది. ఈ విషయం గమనించని లక్ష్మి ఫెన్సింగ్ వైర్లను తాకడంతో తీవ్ర విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే కుప్పకూలింది. ఆమెతో పాటు ఉన్న మరో మహిళ పోచవ్వకు

కూడా విద్యుత్ షాక్ తగిలి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే తోటి కూలీలు, స్థానికులు ఇద్దరినీ గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి లక్ష్మి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. గాయపడిన పోచవ్వకు చికిత్స అందిస్తున్నారు. మృతురాలి భర్త బాలమల్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాయపోల్ ఎస్ఐ కె. మానస తెలిపారు.

వర్షపు నీటిని ఒడిసిపట్టి నీటి వనరులను భవిష్యత్ తరాలకు అందిద్దాం

కల్వకోల్ గ్రామంలో జలసిరి

ప్రత్యేక గ్రామసభ లో పాల్గొన్న గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ

మహేశ్వరం, జూలై 29,(ప్రజా కలం)

వర్షపు నీటిని ఒడిసిపట్టి నీటి వనరులను భవిష్యత్ తరాలకు అందిద్దాం అని గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ అన్నారు.జలశక్తి అభియాన్ అనేది భారత ప్రభుత్వం ప్రారంభించిన ఒక ముఖ్యమైన నీటి సంరక్షణ కార్యక్రమం. ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం ప్రతి నీటి బొట్టును సంరక్షించడం, భూగర్భ జలాలను పెంపొందించడం, వర్షపు నీటిని ఒడిసిపట్టడం మరియు నీటి వనరులను భవిష్యత్ తరాలకు కాపాడడం. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, గ్రామపంచాయతీలు, వివిధ శాఖల అధికారులు గ్రామ ప్రజలందరూ కలిసి నీటి సంరక్షణ కోసం చర్యలు చేపడతారు.జలశక్తి కార్యక్రమంలోని ప్రధాన అంశాలు వర్షపు నీటిని సేకరించడం (రైన్‌వాటర్ హార్వెస్టింగ్) చెరువులు, కుంటలు, కాలువల పూడిక తొలగించి పునరుద్ధరించడం, భూగర్భ జలాల స్థాయిని పెంచేందుకు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం ప్రతి ఇంటి వద్ద నీటి వృథాను నివారించడం, మొక్కలు నాటి వర్యావరణాన్ని పరిరక్షించడం గ్రామాల్లో పరిశుభ్రతను మెరుగుపరచడం,నీటి వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించడం ప్రజలకు సందేశం: నీరు మన జీవితానికి మూలాధారం. ప్రతి ఒక్కరూ నీటిని ఆదా చేయాలి, వృథా చేయకూడదు. వర్షపు నీటిని సేకరించడం, నీటి వనరులను పరిరక్షించడం, పర్యావరణాన్ని కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత."జలమే జీవం ప్రతి బొట్టు అమూల్యం.""నీటిని కాపాడుదాం -- భవిష్యత్‌ను సురక్షితం చేద్దాం.""ప్రతి ఇంటా నీటి సంరక్షణ -- ప్రతి గ్రామం సుసంపన్నం.""జలశక్తి -- ప్రజల భాగస్వామ్యంతో నీటి భద్రత." ఈ సమాచారాన్ని ప్రత్యేక గ్రామసభ లేదా జలశక్తి అవగాహన కార్యక్రమం కోసం బ్యానర్, ప్రసంగం లేదా కరపత్రంగా కూడా ఉపయోగించవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పులిమామిడి జనార్దన్ గౌడ్, విలేజ్ సెక్రెటరీ వేణు, వార్డ్ సభ్యులు కాసాని శ్రీనివాస్ గౌడ్, తిరుమలి యాదయ్య, బొజ్జం మల్లేష్, ఎర్ర భాను, బొజ్జం మంగ, గూడెపు రాధ, గ్రామ పెద్దలు, బక్కని రవి మాదిగ, మహేందర్,శ్రీనివాస్, రమేష్, బక్కని అశోక్, రవీందర్, రాజు, చంద్రయ్య, రాజ్ కుమార్, ఆశ వర్కర్, బక్కని మమత, అంగన్వాడి సంతోష, గీత, గ్రామ చిన్నలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

గురుపూర్ణిమ సందర్భంగా గజ్వేల్‌లో ఆధ్యాత్మిక గురువులకు బీజేపీ ఎండోమెంట్ సెల్ ఘన సన్మానం

గజ్వేల్:29 జూలై 2026 (ప్రజా కలం ప్రతినిధి)

గురుపూర్ణిమ సందర్భంగా గజ్వేల్ పట్టణంలో ఆధ్యాత్మిక సేవలు అందిస్తూ, సమాజ హితం కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రముఖులను బీజేపీ గజ్వేల్ పట్టణ శాఖ, ఎండోమెంట్ సెల్ ధార్మిక శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శ్రీనివాసా చార్యులు,నందబాల శర్మ,రాజశేఖర్ శర్మ,డాక్టర్ ఆకుల నరేష్ బాబు ను శాలువాలతో సత్కరించి, గురుపూర్ణిమ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఎండోమెంట్ సెల్ కన్వీనర్ కాశమైన సందీప్ కుమార్, గజ్వేల్ పట్టణ బీజేపీ అధ్యక్షుడు మనోహర్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, నాలుగో వార్డు కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు నత్తి శివకుమార్, చెప్పాల వెంకట్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి నాయిని సందీప్ కుమార్, రాజేశ్వర్ చారి, వెంకటేష్, రాజారాం, దాసు తదితరులు పాల్గొన్నారు.ముఖ్య అతిథులుగా బీజేపీ ఎండోమెంట్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ దేవి ప్రసాద్,కొండమీది మల్లేశం హాజరై గురువుల సేవలను కొనియాడారు. సమాజానికి ఆధ్యాత్మిక మార్గదర్శకులుగా గురువులు చేస్తున్న సేవలు ఆదర్శనీయమని పేర్కొంటూ, వారికి గురుపూర్ణిమ శుభాకాంక్షలు తెలియజేశారు.

మహేశ్వరం మండలంలోనే సర్ ప్రక్రియలో 100 శాతం పూర్తి చేసిన గట్టుపల్లి

కాంగ్రెస్ పార్టీ కంటెస్టెంట్ సర్పంచి ఎర్ర యాదగిరి

మహేశ్వరం, జూలై 29,(ప్రజా కలం)

మహేశ్వరం మండలంలోనే సర్ ప్రక్రియలో 100 శాతం గట్టుపల్లి గ్రామం పూర్తి చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ కంటెస్టెంట్ సర్పంచి ఎర్ర యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా ఎర్ర యాదగిరి మాట్లాడుతూ సర్ ప్రక్రియలో మహేశ్వరం మండలంలోనే 100% పూర్తి చేసిన గ్రామం గట్టుపల్లి అని తెలిపారు. అదేవిధంగా ఇంత తొందరగా పూర్తి చేయడంలో కృషి చేసిన బి ఎల్ ఏ లు అలాగే బి ఎల్ ఓ లు వివిధ స్థాయి అధికారులు,కాంగ్రెస్ పార్టీ క్లస్టర్ ఇన్చార్జీలు, ప్రజా ప్రతినిధుల సమిష్టి కృషి సహకారంతోనే 100% సర్ పూర్తి చేసిన గ్రామంగా గుర్తింపు పొందింది,మా గ్రామానికి గుర్తింపు,గౌరవం తీసుకొచ్చిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు.

ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి.

బీఎల్‌వోలు నమోదు చేసిన వివరాలను ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, సూపర్‌వైజర్లు తప్పనిసరిగా ర్యాండమ్‌గా పరిశీలించాలి.

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి.

సంగారెడ్డి, ప్రతినిధి జూలై 29(ప్రజా కలం):

ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతి, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్, డేటా నమోదు, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ (రేషనలైజేషన్) తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఓటర్ల నుంచి సేకరించిన అన్ని ఎన్యూమరేషన్ ఫారాలను నిర్దేశిత గడువులోగా పూర్తిస్థాయిలో డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. బీఎల్‌వోలు నమోదు చేసిన ప్రతి వివరాన్ని ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, సూపర్‌వైజర్లు తప్పనిసరిగా ర్యాండమ్‌గా క్రాస్ వెరిఫికేషన్ చేయాలని సూచించారు. పరిశీలనలో ఏవైనా లోపాలు గుర్తిస్తే వెంటనే సరిదిద్దాలని, అనంతరం కూడా తప్పిదాలు బయటపడితే సంబంధిత బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లపై బాధ్యత నిర్ధారించి చర్యలు తీసుకుంటామన్నారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను కూడా సమాంతరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని స్థాయిల్లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ఎస్ఐఆర్ పురోగతిని వివరించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లాలో ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిని వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు సగటున 76.90 శాతం ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తయిందని తెలిపారు. నియోజకవర్గాల వారీగా నారాయణఖేడ్ -- 87.66 శాతం, ఆందోల్ -- 86.23 శాతం, జహీరాబాద్ -- 80.36 శాతం, సంగారెడ్డి -- 77.47 శాతం, పటాన్‌చెరు -- 62.78 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని వెల్లడించారు. నిర్దేశిత గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తిచేసేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ కలెక్టర్ సంగీత, ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా సవరణలో ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్‌ను నిశితంగా పర్యవేక్షించాలి:

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

సిద్దిపేట:29 జూలై 2026 (ప్రజా కలం ప్రతినిధి)

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.బుధవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల నమోదు అధికారులు (ఈఆర్ఓలు)తో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ పురోగతిపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని, అనర్హుల పేర్ల తొలగింపు,

ఓటరు వివరాల సవరణను పారదర్శకంగా, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేయాలని సూచించారు. ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియను బీఎల్ఓ సూపర్వైజర్లు, ఏఈఆర్ఓలు, ఈఆర్ఓలు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణను నిబంధనల ప్రకారం చేపట్టాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో 1,200 మందికి మించకుండా ఓటర్ల సంఖ్య ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకునే విధంగా హేతుబద్ధీకరణ చేపట్టాలని తెలిపారు.గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో తరచూ సమీక్ష సమావేశాలు నిర్వహించి వాటి వివరాలను నమోదు చేయాలని, ఎఎస్‌డీ జాబితా సిద్ధమైన అనంతరం సంబంధిత బూత్ స్థాయి ఏజెంట్ సంతకం తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ, సిద్దిపేట జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియ 87.54 శాతం పూర్తయిందని తెలిపారు. షిఫ్టెడ్, మరణించిన మరియు ఇతర కారణాలతో 11.32 శాతం కేసులు గుర్తించగా, ఇంకా 1.14 శాతం ప్రక్రియ పెండింగ్‌లో ఉందని వివరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా, ఈఆర్ఓ స్థాయిలో నిరంతరం సమావేశాలు నిర్వహిస్తున్నామని, నిర్ణీత గడువులోగా 100 శాతం ప్రక్రియను పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు.

గురుపూర్ణిమ సందర్భంగా ఆధ్యాత్మిక గురువును సన్మానించిన బీజేపీ ఎండోమెంట్ సెల్ జిల్లా కన్వీనర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి:29 జూలై 2026 (ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండలానికి చెందిన పూజ్య మాధవుని రఘువీర్ శర్మ గురువును బీజేపీ ఎండోమెంట్ సెల్ సిద్దిపేట జిల్లా కన్వీనర్ కాశమైన సందీప్ కుమార్ గురుపూర్ణిమ సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గురువుగారు ఇటీవల వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ స్థానం సంపాదించుకోవడం పట్ల సందీప్ కుమార్ హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేశారు.పదిగంటల పాటు నిరంతరాయంగా భజన కార్యక్రమాన్ని నిర్వహించి ఈ అరుదైన గుర్తింపు పొందడం ఆధ్యాత్మిక రంగానికి గర్వకారణమని పేర్కొన్నారు.అలాగే సిద్దిపేట జిల్లా బీజేపీ ఎండోమెంట్ సెల్ కన్వీనర్‌గా బాధ్యతలు స్వీకరించి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుకుగా సేవలందిస్తున్న కాశమైన సందీప్ కుమార్‌ను పూజ్య రఘువీర్ శర్మ గురువుగారు అభినందించారు.భవిష్యత్తులో కూడా ధార్మిక, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో మరింత ముందుకు సాగాలని ఆశీర్వదిస్తూ, తమ ఆశీస్సులు, సహకారం ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.

కవులు వర్తమాన స్థితిగతులను అధ్యయనం చేస్తూ రచనలు చేయాలి.

కొండి మల్లారెడ్డి, తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షులు.

దుబ్బాక ప్రజాకలం జూలై 29.

తెలంగాణ రచయితల వేదిక సిద్దిపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డా. సి. నారాయణరెడ్డి జయంతి సభతో పాటు కవిసమ్మేళనం సిద్ధిపేటలో ఘనంగా నిర్వహించారు. మహమూద్ పాషా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షులు కొండి మల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుని పుట్టుక, జీవన పరిణామక్రమం, శాస్త్ర సాంకేతికత, ఆధ్యాత్మికత వంటి అంశాలను విభిన్న కోణాల్లో ఆవిష్కరించిన ఆధునిక మహాకావ్యం విశ్వంభర ద్వారా డా. సి. నారాయణరెడ్డి జ్ఞానపీఠ పురస్కారంతో పాటు అనేక అవార్డులను సొంతం చేసుకుని తెలుగు జాతి కీర్తి ప్రతిష్ఠలను ప్రపంచవ్యాప్తంగా చాటారని అన్నారు. కవులు, రచయితలు సినారెను స్ఫూర్తిగా తీసుకుని వర్తమాన సామాజిక స్థితిగతులను అధ్యయనం చేస్తూ సాహిత్య సృజన చేయాలని సూచించారు. సినారె అనేక కావ్యాలు, నాటికలు, నవలలు, పాటలు, గేయాలు, గజల్స్ తదితర ప్రక్రియల్లో విశిష్ట రచనలు చేసి భావితరాలకు మార్గదర్శకులయ్యారని పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో నేటి కవులు, రచయితలు తెలుగు సాహిత్యాన్ని మరింత సుసంపన్నం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నిర్వహించిన కవిసమ్మేళనంలో పలువురు కవులు తమ కవితలను పఠించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో తెరవే నాయకులు పర్కపెల్లి యాదగిరి, అశోకరాజు, ప్రవంతి మహిపాల్, పిల్లి మహేందర్, పెండెం శ్రీధర్, పప్పుల రాజిరెడ్డి, కర్క మహేందర్, మిట్టపల్లి పరశురాములు, కాల్వ రాజయ్య, పెందోట వెంకటేశ్వర్లు తదితర కవులు, రచయితలు పాల్గొన్నారు.

నోటిఫికేషన్ లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలు ఎలా భర్తీ చేస్తారు

-నోటిఫికేషన్ లేకుండా ఉద్యోగాలు భర్తీ చేసిన వారిని ఉద్యోగం నుంచి తొలగించాలి

- చేతులు తడిస్తేనే ప్రభుత్వ హాస్పిటల్ , మెడికల్ కళాశాలలో ఉద్యోగాలు

-ప్రభుత్వ హాస్పిటల్,మెడికల్ కళాశాలలో నిబంధనలు పాటించని అధికారులను సస్పెండ్ చేయాలి

-మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం,యాదగిరి ప్రభుత్వానికి డిమాండ్

సంగారెడ్డి ప్రతినిధి జులై 29(ప్రజా కలం):

కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కింద నోటిఫికేషన్ లేకుండా ఉద్యోగాలు ఎలా భర్తీ చేస్తారు నోటిఫికేషన్ వేయకుండా ఉద్యోగాలు భర్తీ చేసిన వారిని ఉద్యోగాల నుంచి తొలగించాలని చేతులు తడిస్తేనే ప్రభుత్వ హాస్పిటల్ , మెడికల్ కళాశాలలో ఉద్యోగాలు ఇస్తున్నారని అందులో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వ హాస్పిటల్,మెడికల్ కళాశాలలో నిబంధనలు పాటించని ఏజెన్సీలని రద్దుచేసి వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం, యాదగిరి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈరోజు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగిందిలి

ఈ సందర్భంగా మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం, యాదగిరి మాట్లాడుతూలి ప్రభుత్వ హాస్పిటల్ మెడికల్ కళాశాలలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఏజెన్సీలకు వత్తాసు పలుకుతూ వారికి అనుకూలంగా ఉన్నవారికే ఉద్యోగాలివ్వడం చాలా దారుణమన్నారు. ప్రభుత్వ హాస్పిటల్ మెడికల్ కళాశాలలో ఉద్యోగాలు రావాలంటేనే ఏజెన్సీలు,అధికారులకు చేతులు తడిస్తే తప్ప ఉద్యోగాలు ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు అందులో పని చేస్తున్న కార్మికులను కాదని అధికారులు ఏజెన్సీలకు వత్తాసు పలుకుతూ వాళ్లకి అనుకూలంగా ఉన్నవారికి డబ్బులు ఇస్తేనే ఉద్యోగం ఇస్తున్నారని ఆయన అన్నారు మార్పు అంటే ఇదేనేమో అని అన్నారు ఆస్పత్రిలో కొన్నేళ్లుగా పనిచే స్తున్న కార్మికులను కాదని ఇతరులకు ఔట్సోర్సింగ్ కింద ఉద్యోగాలివ్వడం అన్యాయమని దుయ్యబట్టారు

ఔట్సోర్సింగ్ కింద ఉద్యోగాలు పేరుమీద నోటిఫికేషన్ వేయకుండా ఎలా రిక్రూట్మెంట్ చేస్తారని అన్నారు అధికారులు ఎవరికి చెప్పకుండా కాంట్రాక్టర్లకు వత్తాస్తు పలుకుతూ వారికి అనుకూలంగా ఉన్న వారికి ఉద్యోగాలు ఇవ్వడం ఏంటని అన్నారు కార్మికులకు మేలు చేయాల్సిన అధికారులే ఇలా చేయడం ఏంటని అన్నారు నోటిఫికేషన్ వేయకుండా ఉద్యోగాలు తీసుకున్న వారిని రా తొలగించి వారి స్థానంలో అందులో పని చేస్తున్న కాంటాక్ట్ కార్మికులను తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు లేనివక్షంలో కార్మికులందరూ ఐక్యం చేసి పోరాటం నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు ఇప్పటికైనా ప్రభుత్వ హాస్పిటల్,మెడికల్ కళాశాల అధికారులు పద్ధతి మార్చుకోవాలని ఆయన అన్న లేనిపక్షంలో భవిష్యత్తులో ఏమన్నా జరుగుతే దీనికి బాధ్యత ప్రభుత్వ హాస్పిటల్, మెడికల్ కళాశాల అధికారులు వహించాల్సి వస్తుందని అన్నారు . ప్రభుత్వం స్పందించి వెంటనే నియామ కాల్లో నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని లేదా పోరాటం మరింత తీవ్రతం చేస్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు, కే,యాదగిరి కే, సదానంద నాగరాజు, మహేందర్ రెడ్డి సురేష్ మల్లేశం మహేందర్, నాగరాజు, భార్గవి తదితరులు పాల్గొన్నారులి

శ్రీ సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు వైభవంగా



సికింద్రాబాద్, జూలై 29 (ప్రజా కలం ప్రతినిధి)

సికింద్రాబాద్ బోయగూడ రైల్వే బ్రిడ్జి సమీపంలోని శ్రీ సాయిబాబా దేవాలయంలో బుధవారం గురుపౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. దేవాలయ కమిటీ అధ్యక్షుడు బొడ్డు మహేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి.

సికింద్రాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి సాయిబాబా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, మోండా ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ తదితరులు ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులకు భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తుల రద్దీ కొనసాగడంతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. గురుపౌర్ణమి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

విద్యుత్ షాక్‌తో మహిళ మృతి.

మరో మహిళకు తీవ్ర గాయాలు.

దుబ్బాక ప్రజాకలం జూలై 29.

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై ఓ మహిళ మృతి చెందగా, మరో మహిళ తీవ్రంగా గాయపడిన సంఘటన రాయపోల్ మండలం అనాజిపూర్ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. రాయపోల్ పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని అనాజిపూర్ గ్రామానికి చెందిన రాచకొండ లక్ష్మి (55) వ్యవసాయ కూలీగా పనిచేస్తోంది. బుధవారం అదే గ్రామానికి చెందిన రాచకొండ యాదగిరి పొలంలో నాట్లు వేసేందుకు లక్ష్మితో పాటు పలువురు మహిళా కూలీలు వెళ్తున్నారు. ఈ క్రమంలో గ్రామంలోని పోచమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభం నుంచి తీగలు ఫెన్సింగ్‌కు తగిలి విద్యుత్ ప్రవహిస్తోంది. ఈ విషయం గమనించని లక్ష్మి ఫెన్సింగ్ వైర్లను తాకడంతో తీవ్ర విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే కుప్పకూలింది. ఆమెతో పాటు ఉన్న మరో మహిళ పోచవ్వకు కూడా విద్యుత్ షాక్ తగిలి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే తోటి కూలీలు, స్థానికులు ఇద్దరినీ గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి లక్ష్మి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. గాయపడిన పోచవ్వకు చికిత్స అందిస్తున్నారు. మృతురాలి భర్త బాలమల్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాయపోల్ ఎస్ఐ కె. మానస తెలిపారు.

వర్షపు నీటిని ఒడిసిపట్టి నీటి వనరులను భవిష్యత్ తరాలకు అందిద్దాం

కల్వకోల్ గ్రామంలో జలసిరి

ప్రత్యేక గ్రామసభ లో పాల్గొన్న గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ

మహేశ్వరం, జూలై 29,(ప్రజా కలం)

వర్షపు నీటిని ఒడిసిపట్టి నీటి వనరులను భవిష్యత్ తరాలకు అందిద్దాం అని గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ అన్నారు.జలశక్తి అభియాన్ అనేది భారత ప్రభుత్వం ప్రారంభించిన ఒక ముఖ్యమైన నీటి సంరక్షణ కార్యక్రమం. ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం ప్రతి నీటి బొట్టును సంరక్షించడం, భూగర్భ జలాలను పెంపొందించడం, వర్షపు నీటిని ఒడిసిపట్టడం మరియు నీటి వనరులను భవిష్యత్ తరాలకు కాపాడడం. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, గ్రామపంచాయతీలు, వివిధ శాఖల అధికారులు గ్రామ ప్రజలందరూ కలిసి నీటి సంరక్షణ కోసం చర్యలు చేపడతారు.జలశక్తి కార్యక్రమంలోని ప్రధాన అంశాలు వర్షపు నీటిని సేకరించడం (రైన్వాటర్ హార్వెస్టింగ్) చెరువులు, కుంటలు, కాలువల పూడిక తొలగించి పునరుద్ధరించడం, భూగర్భ జలాల స్థాయిని పెంచేందుకు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం ప్రతి ఇంటి వద్ద నీటి వృథాను నివారించడం, చెట్లు నాటి పర్యావరణాన్ని పరిరక్షించడం గ్రామాల్లో పరిశుభ్రతను మెరుగుపరచడం,నీటి వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించడం ప్రజలకు సందేశం: నీరు మన జీవితానికి మూలాధారం. ప్రతి ఒక్కరూ నీటిని ఆదా చేయాలి, వృథా చేయకూడదు. వర్షపు నీటిని సేకరించడం, నీటి వనరులను పరిరక్షించడం, పర్యావరణాన్ని కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత."జలమే జీవం ప్రతి బొట్టు అమూల్యం.""నీటిని కాపాడుదాం -- భవిష్యత్‌ను సురక్షితం చేద్దాం.""ప్రతి ఇంటా నీటి సంరక్షణ -- ప్రతి గ్రామం సుసంపన్నం.""జలశక్తి -- ప్రజల భాగస్వామ్యంతో నీటి భద్రత." ఈ సమాచారాన్ని ప్రత్యేక గ్రామసభ లేదా జలశక్తి అవగాహన కార్యక్రమం కోసం బ్యానర్, ప్రసంగం లేదా కరపత్రంగా కూడా ఉపయోగించవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పులిమామిడి జనార్దన్ గౌడ్, విలేజ్ సెక్రెటరీ వేణు, వార్డ్ సభ్యులు కాసాని శ్రీనివాస్ గౌడ్, తిరుమలి యాదయ్య, బొజ్జం మల్లేష్, ఎర్ర భాను, బొజ్జం మంగ, గూడెపు రాధ, గ్రామ పెద్దలు, బక్కని రవి మాదిగ, మహేందర్,శ్రీనివాస్, రమేష్, బక్కని అశోక్, రవీందర్, రాజు, చంద్రయ, రాజ్ కుమార్, ఆశ వర్కర్, బక్కని మమత, అంగన్వాడి సంతోష, గీత, గ్రామ చిన్నలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

గురుపూర్ణిమ సందర్భంగా గజ్వేల్‌లో ఆధ్యాత్మిక గురువులకు బీజేపీ ఎండోమెంట్ సెల్ ఘన సన్మానం

గజ్వేల్:29 జూలై 2026 (ప్రజా కలం ప్రతినిధి)

గురుపూర్ణిమ సందర్భంగా గజ్వేల్ పట్టణంలో ఆధ్యాత్మిక సేవలు అందిస్తూ, సమాజ హితం కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రముఖులను బీజేపీ గజ్వేల్ పట్టణ శాఖ, ఎండోమెంట్ సెల్ ధార్మిక శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శ్రీనివాసా చార్యులు,నందబాల శర్మ,రాజశేఖర్ శర్మ,డాక్టర్ ఆకుల నరేష్ బాబు ను శాలువాలతో సత్కరించి, గురుపూర్ణిమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఎండోమెంట్ సెల్ కన్వీనర్ కాశమైన సందీప్ కుమార్, గజ్వేల్ పట్టణ బీజేపీ అధ్యక్షుడు మనోహర్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, నాలుగో వార్డు కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు నత్తి శివకుమార్, చెప్పాల వెంకట్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి నాయిని సందీప్ కుమార్, రాజేశ్వర్ చారి, వెంకటేష్, రాజారాం, దాసు తదితరులు పాల్గొన్నారు.ముఖ్య అతిథులుగా బీజేపీ ఎండోమెంట్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ దేవి ప్రసాద్,కొండమీది మల్లేశం హాజరై గురువుల సేవలను కొనియాడారు. సమాజానికి ఆధ్యాత్మిక మార్గదర్శకులుగా గురువులు చేస్తున్న సేవలు ఆదర్శనీయమని పేర్కొంటూ, వారికి గురుపూర్ణిమ శుభాకాంక్షలు తెలియజేశారు.

మహేశ్వరం మండలంలోనే సర్ ప్రక్రియలో 100 శాతం పూర్తి చేసిన గట్టుపల్లి

కాంగ్రెస్ పార్టీ కంటెస్టెంట్ సర్పంచి ఎర్ర యాదగిరి

మహేశ్వరం, జూలై 29,(ప్రజా కలం)

మహేశ్వరం మండలంలోనే సర్ ప్రక్రియలో 100 శాతం గట్టుపల్లి గ్రామం పూర్తి చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ కంటెస్టెంట్ సర్పంచి ఎర్ర యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా ఎర్ర యాదగిరి మాట్లాడుతూ సర్ ప్రక్రియలో మహేశ్వరం మండలంలోనే 100% పూర్తి చేసిన గ్రామం గట్టుపల్లి అని తెలిపారు. అదేవిధంగా ఇంత తొందరగా పూర్తి చేయడంలో కృషి చేసిన బి ఎల్ ఏ లు అలాగే బి ఎల్ ఓ లు వివిధ స్థాయి అధికారులు,కాంగ్రెస్ పార్టీ క్లస్టర్ ఇన్చార్జీలు, ప్రజా ప్రతినిధుల సమిష్టి కృషి సహకారంతోనే 100% సర్ పూర్తి చేసిన గ్రామంగా గుర్తింపు పొందింది,మా గ్రామానికి గుర్తింపు,గౌరవం తీసుకొచ్చిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు.

ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి.

బీఎల్‌వోలు నమోదు చేసిన వివరాలను ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, సూపర్‌వైజర్లు తప్పనిసరిగా ర్యాండమ్‌గా పరిశీలించాలి.

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి.

సంగారెడ్డి, ప్రతినిధి జూలై 29(ప్రజా కలం):

ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతి, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్, డేటా నమోదు, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ (రేషనలైజేషన్) తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఓటర్ల నుంచి సేకరించిన అన్ని ఎన్యూమరేషన్ ఫారాలను నిర్దేశిత గడువులోగా పూర్తిస్థాయిలో డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. బీఎల్‌వోలు నమోదు చేసిన ప్రతి వివరాన్ని ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, సూపర్‌వైజర్లు తప్పనిసరిగా ర్యాండమ్‌గా క్రాస్ వెరిఫికేషన్ చేయాలని సూచించారు. పరిశీలనలో ఏవైనా లోపాలు గుర్తిస్తే వెంటనే సరిదిద్దాలని, అనంతరం కూడా తప్పిదాలు బయటపడితే సంబంధిత బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లపై బాధ్యత నిర్ధారించి చర్యలు తీసుకుంటామన్నారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను కూడా సమాంతరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని స్థాయిల్లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ఎస్ఐఆర్ పురోగతిని వివరించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లాలో ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిని వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు సగటున 76.90 శాతం ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తయిందని తెలిపారు. నియోజకవర్గాల వారీగా నారాయణఖేడ్ -- 87.66 శాతం, ఆందోల్ -- 86.23 శాతం, జహీరాబాద్ -- 80.36 శాతం, సంగారెడ్డి -- 77.47 శాతం, పటాన్‌చెరు -- 62.78 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని వెల్లడించారు. నిర్దేశిత గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తిచేసేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ కలెక్టర్ సంగీత, ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా సవరణలో ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్‌ను నిశితంగా పర్యవేక్షించాలి:

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

సిద్దిపేట:29 జూలై 2026 (ప్రజా కలం ప్రతినిధి)

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.బుధవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల నమోదు అధికారులు (ఈఆర్ఓలు)తో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ పురోగతిపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని, అనర్హుల పేర్ల తొలగింపు,



ఓటరు వివరాల సవరణను పారదర్శకంగా, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేయాలని సూచించారు. ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియను బీఎల్ఓ సూపర్వైజర్లు, ఏఈఆర్ఓలు, ఈఆర్ఓలు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణను నిబంధనల ప్రకారం చేపట్టాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో 1,200 మందికి మించకుండా ఓటర్ల సంఖ్య ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకునే విధంగా హేతుబద్ధీకరణ చేపట్టాలని తెలిపారు.గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో తరచూ సమీక్ష సమావేశాలు నిర్వహించి వాటి వివరాలను నమోదు చేయాలని, ఎఎస్‌డీ జాబితా సిద్ధమైన అనంతరం సంబంధిత బూత్ స్థాయి ఏజెంట్ సంతకం తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ, సిద్దిపేట జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియ 87.54 శాతం పూర్తయిందని తెలిపారు. షిఫ్టెడ్, మరణించిన మరియు ఇతర కారణాలతో 11.32 శాతం కేసులు గుర్తించగా, ఇంకా 1.14 శాతం ప్రక్రియ పెండింగ్‌లో ఉందని వివరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా, ఈఆర్ఓ స్థాయిలో నిరంతరం సమావేశాలు నిర్వహిస్తున్నామని, నిర్ణీత గడువులోగా 100 శాతం ప్రక్రియను పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు.

గురుపూర్ణిమ సందర్భంగా ఆధ్యాత్మిక గురువును సన్మానించిన బీజేపీ ఎండోమెంట్ సెల్ జిల్లా కన్వీనర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి:29 జూలై 2026 (ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండలానికి చెందిన పూజ్య మాధవుని రఘువీర్ శర్మ గురువును బీజేపీ ఎండోమెంట్ సెల్ సిద్దిపేట జిల్లా కన్వీనర్ కాశమైన సందీప్ కుమార్ గురుపూర్ణిమ సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గురువుగారు ఇటీవల వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ స్థానం సంపాదించుకోవడం పట్ల సందీప్ కుమార్ హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేశారు.పదిగంటల పాటు నిరంతరాయంగా భజన కార్యక్రమాన్ని నిర్వహించి ఈ అరుదైన గుర్తింపు పొందడం ఆధ్యాత్మిక రంగానికి గర్వకారణమని పేర్కొన్నారు.అలాగే సిద్దిపేట జిల్లా బీజేపీ ఎండోమెంట్ సెల్ కన్వీనర్‌గా బాధ్యతలు స్వీకరించి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుకుగా సేవలందిస్తున్న కాశమైన సందీప్ కుమార్‌ను పూజ్య రఘువీర్ శర్మ గురువుగారు అభినందించారు.భవిష్యత్తులో కూడా ధార్మిక, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో మరింత ముందుకు సాగాలని ఆశీర్వదిస్తూ, తమ ఆశీస్సులు, సహకారం ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.

కవులు వర్తమాన స్థితిగతులను అధ్యయనం చేస్తూ రచనలు చేయాలి.

కొండి మల్లారెడ్డి, తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షులు.

దుబ్బాక ప్రజాకలం జూలై 29.

తెలంగాణ రచయితల వేదిక సిద్దిపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డా. సి. నారాయణరెడ్డి జయంతి సభతో పాటు కవిసమ్మేళనం సిద్దిపేటలో ఘనంగా నిర్వహించారు. మహమూద్ పాషా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షులు కొండి మల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుని పుట్టుక, జీవన పరిణామక్రమం, శాస్త్ర సాంకేతికత, ఆధ్యాత్మికత వంటి అంశాలను విభిన్న కోణాల్లో ఆవిష్కరించిన ఆధునిక మహాకావ్యం విశ్వంభర ద్వారా డా. సి. నారాయణరెడ్డి జ్ఞానపీఠ పురస్కారంతో పాటు అనేక అవార్డులను సొంతం చేసుకుని తెలుగు జాతి కీర్తి ప్రతిష్ఠలను ప్రపంచవ్యాప్తంగా చాటారని అన్నారు. కవులు, రచయితలు సినారెను స్ఫూర్తిగా తీసుకుని వర్తమాన సామాజిక స్థితిగతులను అధ్యయనం చేస్తూ సాహిత్య సృజన చేయాలని సూచించారు. సినారె అనేక కావ్యాలు, నాటికలు, నవలలు, పాటలు, గేయాలు, గజల్స్ తదితర ప్రక్రియల్లో విశిష్ట రచనలు చేసి భావితరాలకు మార్గదర్శకులయ్యారని పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో నేటి కవులు, రచయితలు తెలుగు సాహిత్యాన్ని మరింత సుసంపన్నం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నిర్వహించిన కవిసమ్మేళనంలో పలువురు కవులు తమ కవితలను పఠించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో తెరవే నాయకులు పర్కపెల్లి యాదగిరి, అశోకరాజు, ప్రవంతి మహిపాల్, పిల్లి మహేందర్, పెండెం శ్రీధర్, పప్పుల రాజిరెడ్డి, కర్క మహేందర్, మిట్టపల్లి పరశురాములు, కాల్వ రాజయ్య, పెందోట వెంకటేశ్వర్లు తదితర కవులు, రచయితలు పాల్గొన్నారు.

నోటిఫికేషన్ లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలు ఎలా భర్తీ చేస్తారు

-నోటిఫికేషన్ లేకుండా ఉద్యోగాలు భర్తీ చేసిన వారిని ఉద్యోగం నుంచి తొలగించాలి

- చేతులు తడిస్తేనే ప్రభుత్వ హాస్పిటల్ , మెడికల్ కళాశాలలో ఉద్యోగాలు

-ప్రభుత్వ హాస్పిటల్,మెడికల్ కళాశాలలో నిబంధనలు పాటించని అధికారులను సస్పెండ్ చేయాలి

-మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం,యాదగిరి ప్రభుత్వానికి డిమాండ్

సంగారెడ్డి ప్రతినిధి జులై 29(ప్రజా కలం):

కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కింద నోటిఫికేషన్ లేకుండా ఉద్యోగాలు ఎలా భర్తీ చేస్తారు నోటిఫికేషన్ వేయకుండా ఉ ద్యోగాలు భర్తీ చేసిన వారిని ఉద్యోగాల నుంచి తొలగించాలని చేతులు తడిస్తేనే ప్రభుత్వ హాస్పిటల్ , మెడికల్ కళాశాలలో ఉద్యోగాలు ఇస్తున్నారని అందులో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వ హాస్పిటల్,మెడికల్ కళాశాలలో నిబంధనలు పాటించని ఏజెన్సీలని రద్దుచేసి వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం, యాదగిరి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈరోజు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగిందిలి

ఈ సందర్భంగా మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం, యాదగిరి మాట్లాడుతూలి ప్రభుత్వ హాస్పిటల్ మెడికల్ కళాశాలలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఏజెన్సీలకు వత్తాసు పలుకుతూ వారికి అనుకూలంగా ఉన్నవారికే ఉ ద్యోగాలివ్వడం చాలా దారుణమన్నారు. ప్రభుత్వ హాస్పిటల్ మెడికల్ కళాశాలలో ఉద్యోగాలు రావాలంటేనే ఏజెన్సీలు,అధికారులకు చేతులు తడిస్తే తప్ప ఉద్యోగాలు ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు అందులో పని చేస్తున్న కార్మికులను కాదని అధికారులు ఏజెన్సీలకు వత్తాసు పలుకుతూ వాళ్లకి అనుకూలంగా ఉన్నవారికి డబ్బులు ఇస్తేనే ఉద్యోగం ఇస్తున్నారని ఆయన అన్నారు మార్పు అంటే ఇదేనేమో అని అన్నారు ఆస్పత్రిలో కొన్నేళ్లుగా పనిచే స్తున్న కార్మికులను కాదని ఇతరులకు ఔట్సోర్సింగ్ కింద ఉద్యోగాలివ్వడం అన్యాయమని దుయ్యబట్టారు

ఔట్సోర్సింగ్ కింద ఉద్యోగాలు పేరుమీద నోటిఫికేషన్ వేయకుండా ఎలా రిక్రూట్మెంట్ చేస్తారని అన్నారు అధికారులు ఎవరికి చెప్పకుండా కాంట్రాక్టర్లకు వత్తాస్తు పలుకుతూ వారికి అనుకూలంగా ఉన్న వారికి ఉద్యోగాలు ఇవ్వడం ఏంటని అన్నారు కార్మికులకు మేలు చేయాల్సిన అధికారులే ఇలా చేయడం ఏంటని అన్నారు నోటిఫికేషన్ వేయకుండా ఉద్యోగాలు తీసుకున్న వారిని రా తొలగించి వారి స్థానంలో అందులో పని చేస్తున్న కాంటాక్ట్ కార్మికులను తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు లేనివక్షంలో కార్మికులందరూ ఐక్యం చేసి పోరాటం నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు ఇప్పటికైనా ప్రభుత్వ హాస్పిటల్,మెడికల్ కళాశాల అధికారులు పద్ధతి మార్చుకోవాలని ఆయన అన్న లేనిపక్షంలో భవిష్యత్తులో ఏమన్నా జరుగుతే దీనికి బాధ్యత ప్రభుత్వ హాస్పిటల్, మెడికల్ కళాశాల అధికారులు వహించాల్సి వస్తుందని అన్నారు . ప్రభుత్వం స్పందించి వెంటనే నియామ కాల్లో నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని లేదా పోరాటం మరింత తీవ్రతం చేస్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు, కే,యాదగిరి కే, సదానంద నాగరాజు, మహేందర్ రెడ్డి సురేష్ మల్లేశం మహేందర్, నాగరాజు, భార్గవి తదితరులు పాల్గొన్నారులి

శ్రీ సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు వైభవంగా



సికింద్రాబాద్, జూలై 29 (ప్రజా కలం ప్రతినిధి)

సికింద్రాబాద్ బోయగూడ రైల్వే బ్రిడ్జి సమీపంలోని శ్రీ సాయిబాబా దేవాలయంలో బుధవారం గురుపౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. దేవాలయ కమిటీ అధ్యక్షుడు బొడ్డు మహేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి.

సికింద్రాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి సాయిబాబా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, మోండా ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ తదితరులు ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులకు భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తుల రద్దీ కొనసాగడంతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. గురుపౌర్ణమి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

బీరంగూడ గుట్టపై ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

ప్రధాన అర్చకులను సన్మానించిన ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్

పటాన్ చేరు జూలై 29 (ప్రజా కలం) ప్రతినిధి

గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని బీరంగూడ గుట్టపై వెలసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి ఆలయంలో బుధవారం ప్రత్యేక

పూజలు,గురుపూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ, భారతీయ సంస్కృతిలో తల్లిదండ్రుల తర్వాత గురువులకే అత్యున్నత స్థానం ఉందని పేర్కొన్నారు. గురువును దైవ స్వరూపంగా భావించి పూజించడం హైందవ సంప్రదాయమని,గురువులు చూపిన సన్మార్గంలో నడుస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు గురుపౌర్ణమి వేడుకల్లో భాగంగా ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, ఆలయ అధికారులు,కమిటీ సభ్యులు కలిసి ప్రధాన అర్చకులు శ్రీ రాధాకృష్ణ ని శాలువాతో ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదాలు పొందారు.

అనంతరం ప్రహ్లాద్ ఆధ్వర్యంలో గురుపూజ నిర్వహించి, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి ప్రత్యేక ఆశీర్వాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు,కమిటీ సభ్యులు,అర్చకులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

గురుపౌర్ణమి సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని గురువుల ఆశీస్సులు పొందారు. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.

మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం: విసిహెచ్ గ్రూప్

పటాన్ చేరు,జూలై 29(ప్రజా కలం) ప్రతినిధి

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని విసిహెచ్ (ఎజఎ) గ్రూప్ సభ్యులు పిలుపునిచ్చారు విసిహెచ్

గ్రూప్ ఆధ్వర్యంలో స్థానిక డివిజన్ పరిధిలోని స్మశానవాటికలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ,చెట్లు మానవ జీవనానికి ప్రాణాధారమని,పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో వాటి పాత్ర ఎంతో కీలకమని అన్నారు.నాటిన ప్రతి మొక్కను పెంచి పెద్ద చెట్టుగా తీర్చిదిద్దినప్పుడే మొక్కలు నాటడం వెనుక ఉన్న అసలు లక్ష్యం నెరవేరుతుందని పేర్కొన్నారు రోజురోజుకూ పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టాలంటే పచ్చదనాన్ని పెంపొందించడమే శాశ్వత పరిష్కారమని తెలిపారు.చెట్లు ప్రాణవాయువును అందించడమే కాకుండా వర్షపాతాన్ని పెంచడం,భూగర్భ జలాలను సంరక్షించడం, ఉష్ణోగ్రతలను నియంత్రించడం, ప్రకృతి వైపరీత్యాల ప్రభావాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు.ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం వంటి ప్రత్యేక సందర్భాల్లో కనీసం ఒక మొక్కను నాటి,దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సంజీవ్ మీ సేవ,సంజీవ్ రెడ్డి, రామకృష్ణ, పవన్, రాజు, వీర్, వికాఫ్‌తో పాటు విసిహెచ్ గ్రూప్ సభ్యులు పాల్గొని మొక్కలు నాటారు.

అంగన్‌వాడీ పోస్టులకు భారీ స్పందన

కొల్చారం,పాపన్నపేట మండలాల్లో 186 దరఖాస్తులు

102 మంది సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కు హాజరు

సీడీపీఓ వెంకటరమణమ్మ

మెదక్ జులై 29(ప్రజాకలం ప్రతినిధి) మెదక్ పట్టణంలోని సిడిపిఓ కార్యాలయంలో ఖాళీగా ఉన్న అంగన్ వాడీ పోస్టులకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహించినట్లు మెదక్ సీడీపీఓ వెంకటరమణమ్మ తెలిపారు.మెదక్ ప్రాజెక్టు పరిధిలోని కొల్చారం, పాపన్నపేట మండలాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియలో భాగంగా నిర్వహించిన వెరిఫికేషన్ కు అభ్యర్థుల నుంచి మంచి స్పందన లభించింది. మొత్తం 5 పోస్టులకు 186 మంది దరఖాస్తు చేయగా, 102 మంది వెరిఫికేషన్ కు హాజరైనట్లు సీడీపీఓ తెలిపారు.కొల్చారం మండలంలోని 2 పోస్టులకు 74 మంది దరఖాస్తు చేసుకోగా,38 మంది హాజరయ్యారు.పాపన్నపేట మండలంలోని 3 పోస్టులకు 112 మంది దరఖాస్తు చేయగా,64 మంది వెరిఫికేషన్ కు హాజరయ్యారు.భర్తీ జరుగుతున్న ఖాళీల్లో కొల్చారం మండలంలోని రంగంపేట--2,కొంగోడ్ సెంటర్--2,పాపన్నపేట మండలంలోని కొత్తపల్లి సెంటర్--2, అర్కెల సెంటర్--2, లక్ష్మీనగర్ తండా అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయని సీడీపీఓ వెంకటరమణమ్మ తెలిపారు.

జర్నలిస్టుల హక్కుల సాధనకు అలుపెరగని ఉద్యమ నాయకుడు మారుతి సాగర్

- జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా. - వేములవాడ ప్రెస్ క్లబ్‌లో ఘనంగా జన్మదిన వేడుకలు.

వేములవాడ, జూలై 29 (ప్రజా కలం ప్రతినిధి): తెలంగాణ ఉద్యమం నుంచి నేటి వరకు పాత్రికేయుల హక్కుల పరిరక్షణ, అక్రిడిటేషన్ల సాధన, సంక్షేమ పథకాల అమలు, వృత్తిపరమైన సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమిస్తూ జర్నలిస్టు సమాజానికి అండగా నిలుస్తున్న తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే--హెచ్-143) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ జన్మదిన వేడుకలను బుధవారం వేములవాడ ప్రెస్ క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు సయ్యద్ లాయక్ పాషా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, జర్నలిస్టులు కేక్ కట్ చేసి మారుతి సాగర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడు మారుతి సాగర్ అని కొనియాడారు. పాత్రికేయుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో, అక్రిడిటేషన్ల మంజూరు, సంక్షేమ పథకాల అమలు, వృత్తిపరమైన సమస్యల పరిష్కారం, సంఘ బలోపేతం వంటి ప్రతి అంశంలో ఆయన ముందుండి నాయకత్వం వహిస్తున్నారని అన్నారు.రాష్ట్ర ఏర్పాటుకు ముందు తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల గొంతుకగా నిలిచిన మారుతి సాగర్, రాష్ట్ర ఆవిర్భావం అనంతరం కూడా మీడియా ప్రతినిధుల గౌరవం, హక్కులు, సంక్షేమం కోసం రాజీలేని పోరాటం కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి పాత్రికేయుడికి న్యాయం జరిగేలా ఉద్యమాలను నిర్మాణాత్మకంగా ముందుకు తీసుకెళ్తున్న నాయకత్వం ఆయనదేనని కొనియాడారు. జర్నలిస్టుల ఐక్యతే సంఘానికి బలమని, ఆ ఐక్యతను మరింత పటిష్ఠం చేస్తూ టీయూడబ్ల్యూజే--హెచ్-143ను రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేయడంలో మారుతి సాగర్ విశిష్ట పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఆయన సేవలు భావితరాల జర్నలిస్టులకు స్ఫూర్తిదాయక మని, ఇదే స్ఫూర్తితో మరింత కాలం పాత్రికేయుల హక్కుల కోసం పోరాటాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు.జిల్లా కమిటీ సభ్యులు, వేములవాడ ప్రెస్ క్లబ్ సభ్యులు మారుతి సాగర్‌కు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, జర్నలిస్టు సమాజానికి మరిన్ని సేవలు అందించాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ, ముఖ్య సలహాదారులు కొత్వాల్ శ్రీనివాస్, జిల్లా క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ రసూల్, ఉపాధ్యక్షుడు సీహెచ్ దేవరాజ్, పంపరి నాగరాజు, ఫహద్, దెబ్బేటి ప్రవీణ్, రాపెల్లి గంగాధర్, సంటి రాజేందర్, షబ్బీర్, బండి రజని, ఆసీమ్, లక్ష్మీనారాయణ, రాము తదితరులు పాల్గొని మారుతి సాగర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లాను విద్యలో అగ్రగామిగా నిలపాలి

- కలెక్టర్ గరిమ అగ్రవాల్.

- పీజీఐ సూచీలపై విద్యాశాఖ అధికారులతో సమీక్ష.

-నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి.

- ప్రతి 15 రోజులకు హెచ్ఎంలు, ఎంఈఓలతో సమీక్షించాలని ఆదేశం.

రాజన్న సిరిసిల్ల, జూలై 29 (ప్రజా కలం ప్రతినిధి): విద్యారంగంలో రాజన్న సిరిసిల్ల జిల్లాను రాష్ట్రంలోనే అత్యుత్తమ జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. పీజీఐ (పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్)తో పాటు విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లా విద్యాధికారి మొండయ్యతో కలిసి పీజీఐ పురోగతి, పాఠశాలల పనితీరు, మౌలిక వసతులు, విద్యా నాణ్యతపై సమీక్షించారు.ప్రతి 15 రోజులకు ఒకసారి మండలాల వారీగా ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులతో సమావేశాలు నిర్వహించి పాఠశాలల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థులకు పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుడు అంకితభావంతో పనిచేసి జిల్లాను విద్యారంగంలో అత్యుత్తమ స్థానంలో నిలపాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, కోఆర్డినేటర్లు సతీష్, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 3లోగా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించాలి

- లేనిపక్షంలో ఓటరు జాబితా నుండి పేర్లు తొలగించే అవకాశం

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా, జూలై 29,(ప్రజా కలం)

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సర్)--2026 కార్యక్రమం ఆగస్టు 3, 2026తో ముగియనున్న నేపథ్యంలో, ఇప్పటివరకు తమ ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసి సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ లకు సమర్పించని ఓటర్లు వెంటనే ఆ ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి, ఐఏఎస్ పిలుపునిచ్చారు.ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం ఓటరు జాబితాను ఖచ్చితమైనది, పారదర్శకమైనది, తాజా వివరాలతో రూపొందించేందుకు ఎన్నికల సంఘం చేపట్టిన

అత్యంత ముఖ్యమైన ప్రక్రియ అని ఆయన తెలిపారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ వివరాలను ధృవీకరించుకొని, ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తిగా నింపి గడువులోగా బీఎల్‌వోకు అందజేయడం తప్పనిసరి అని పేర్కొన్నారు.ఆగస్టు 3లోగా ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించని వారి పేర్లు ఓటరు జాబితా నుండి తొలగించబడే అవకాశం ఉందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. అందువల్ల చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వెంటనే ఫారాలను పూర్తి చేసి బీఎల్‌వోలకు అందజేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ప్రక్రియను నిర్వహిస్తున్నందున ప్రజలు వారికి పూర్తి సహకారం అందించాలని కోరారు. అవసరమైన పత్రాలను జతచేసి ఫారాలను సకాలంలో సమర్పించడం ద్వారా మాత్రమే ఓటరు వివరాలు జాబితాలో సక్రమంగా నమోదు అవుతాయని తెలిపారు.వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు, ఉద్యోగులు, విద్యార్థులు, అద్దె ఇళ్లలో నివసించే వారు, చిరునామా మార్చుకున్న వారు సహా ప్రతి అర్హత కలిగిన ఓటరు ఈ అవకాశాన్ని వినియోగించుకొని గడువు ముగిసేలోపు ఎన్యూమరేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ తమ ప్రజాస్వామ్య హక్కును పరిరక్షించుకునేందుకు ఆగస్టు 3 చివరి గడువుకు ముందే ఎన్యూమరేషన్ ఫారాలను సంబంధిత బీఎల్‌వోలకు తప్పనిసరిగా అందజేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి పునరుద్ఘాటించారు.

భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక పటాన్చెరు

-ఎస్ఐఆర్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

-స్థానికంగా ఓటరు నమోదు చేసుకుని

అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఇతర రాష్ట్రాల ప్రజలకు పిలుపు

పటాన్ చేరు జూలై 29 (ప్రజా కలం)ప్రతినిధి మినీ ఇండియాగా పేరొందిన పటాన్చెరు నియోజకవర్గంలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న ఇతర రాష్ట్రాల ప్రజలు స్థానికంగానే ఓటరుగా నమోదు చేసుకుని నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు మంగళవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో రాజస్థాన్, గుజరాత్, శ్రీకాకుళం, రాయలసీమ ప్రాంతాలకు చెందిన ప్రజలతో పాటు వివిధ రంగాల వ్యాపారవేత్తల కోసం ఎస్ఐఆర్ (ప్రత్యేక ఓటరు జాబితా సవరణ) పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం 25 సంవత్సరాల తర్వాత ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని చేపట్టిం దని తెలిపారు ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రజలు స్థాని కంగా నివసిస్తూ జీవనం కొనసాగిస్తున్నం దున, వారందరూ తమ ఓటరు నమోదును స్థానికంగానే పూర్తి చేసుకో వాలని కోరారు. మినీ ఇండియాగా పేరొందిన పటాన్చెరు నియోజకవర్గంలో భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుతూ ప్రతి ఒక్కరినీ సొంత కుటుంబ సభ్యుల్లా భావించి అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు ఎస్ఐఆర్ ప్రక్రియ ముగియడానికి మరో ఐదు రోజుల సమయం మాత్రమే మిగిలి ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మెట్టు కుమార్ యాదవ్, బాల్ రెడ్డి, విజయ్ కుమార్, భిక్షపతి, పృథ్వీరాజ్, వెంకటేష్, దామోదర్ రెడ్డి, తేజ, రాజు, రామ్మోహన్‌తో పాటు వివిధ సంఘాల అధ్యక్షులు, ప్రతినిధులు పాల్గొన్నారు

బీరంగూడలో భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు

ప్రత్యేక పూజల్లో కాట సుధాశ్రీనివాస్ గౌడ్‌తో కలిసి పాల్గొన్న శశిధర్ రెడ్డి

అమీన్‌పూర్, జూలై 29 (ప్రజా కలం) ప్రతినిధి

పవిత్ర గురుపౌర్ణమి సందర్భంగా అమీన్పూర్ సర్కిల్ పరిధిలోని బీరంగూడ డివిజన్‌లో సాయి కాలనీ, ఎన్ఆర్ఐ కాలనీ, గోశాలలోని సాయిబాబా ఆలయాల్లో గురుపౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ కార్యక్రమాలకు సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధాశ్రీనివాస్ గౌడ్ మరియు అమీన్పూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు, కాలనీవాసులు వారికి ఘన స్వాగతం పలికారు. వేదమంత్రాల నడుమ సాయిబాబాకు అభిషేకం, ప్రత్యేక పూజలు, హారతి నిర్వహించి ప్రజలందరిపై బాబా ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు.అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, ఆలయ డైరెక్టర్లు రమేష్ యాదవ్, మల్లేష్ యాదవ్, కుమ్మరి మహేష్, చంద్రశేఖర్,



జన్ముల శ్రీనివాస్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు సురేష్ నాయక్, భిక్షపతి, కృష్ణ, రామచంద్రారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మనోహర్, మస్తాన్ నాయుడు, రాము, మల్లారావు, ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 10న పటాన్చెరులో ఘనంగా బోనాల పండుగ

-అన్ని దేవాలయాల వద్ద పూర్తి స్థాయి ఏర్పాట్లు

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చేరు జూలై 29 (ప్రజా కలం)ప్రతినిధి

పటాన్చెరు పట్టణంలో ఆషాఢ మాసం సందర్భంగా నిర్వహించే బోనాల పండుగను ఆగస్టు 10వ తేదీ (సోమవారం) ఘనంగా నిర్వహించాలని పట్టణ ప్రముఖుల సమావేశంలో నిర్ణయించినట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు బుధవారం ఉదయం పటాన్చెరు పట్టణంలోని శ్రీ కోదండ సీతారామస్వామి దేవాలయంలో స్థానిక మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అధ్యక్షతన బోనాల పండుగ ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,బోనాల పండుగ సందర్భంగా పట్టణంలోని అన్ని దేవాలయాల వద్ద పూర్తి స్థాయి సౌకర్యాలు,ఏర్పాట్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ఆనందోత్సాహాల మధ్య పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు,పట్టణ ప్రముఖులు,వివిధ కుల సంఘాల ప్రతినిధులు, పురోహితులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు

పారడైజ్ వద్ద డ్రగ్స్ డెలివరీ భగ్నం

హైదరాబాద్ : నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్, ఈగిల్ ఫోర్స్ తెలంగాణ, రామ్‌గోపాల్‌పేట్ పోలీసులతో కలిసి కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రి సమీపంలోని పారడైజ్ సర్కిల్ వద్ద డ్రగ్స్ డెలివరీ ప్రయత్నాన్ని భగ్నం చేశారు.మెఫెడ్రోన్ డ్రగ్‌ను తరలిస్తున్న ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.నిందితుల వద్ద నుంచి 4 గ్రాముల మెఫెడ్రోన్, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న డ్రగ్ విలువ సుమారు రూ.12 వేలుగా అధికారులు వెల్లడించారు.నగరంలో డ్రగ్స్ సరఫరాను అడ్డుకోవడంలో ఈ ఆపరేషన్ కీలకంగా మారిందని, కేసుపై మరింత దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

విజయనగరం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

విజయనగరం : విజయనగరం జిల్లా చెల్లూరు వద్ద బొలెరో వాహనాన్ని లారీ వెనుక నుంచి వేగంగా ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో 15 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. వీరంతా ఒడిశాలోని రాయగడ మజ్జి గౌరమ్మ దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మృతులు విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం బొత్సపేటకు చెందిన చింతపల్లి రాంబాబు, మజ్జి నారాయణరావు, బాలుడు బొత్స మోహన్ (8)గా గుర్తించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన 15 మందిని విజయనగరం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.

ప్రీ-స్కూల్ నిర్వాహకురాలిని కత్తితో బెదిరించి నగదు వసూలు

పోలీసుల అదుపులో విద్యార్థి సంఘ నాయకుకలు, యూ ట్యూబర్లు

కడప : సన్రైజ్ ప్రీ–స్కూల్ నిర్వాహకురాలిని కత్తితో బెదిరించి నగదు వసూలు చేసిన విద్యార్థి సంఘ నాయకులు, యూ ట్యూబర్లు ఐదుగురిని తాలుకా పోలీసులు అరెస్టు చేపాకె, వారినుంచి నేరానికి ఉపయోగించిన కత్తి, రూ.3,000/– నగదును స్వాధీనం చేసుకున్నారు. బుక్కే జగన్ మోహన్ నాయక్, నాగిపోగు ఓబయ్య, చౌడవరం విజయ సాయి ఏ విజయ కుమార్, దారా కమ్మన్న ఏ కంబన్న, సుంకు శ్యామ్ ప్రసాద్ ఏ శ్యామ్ లను అదుపులో తీసుకున్నారు. నిందితులు సన్రైజ్ ప్రీ–స్కూల్కు అనుమతులు లేవనే విషయాన్ని ఆసరాగా చేసుకొని, స్కూల్ నిర్వాహకురాలిని బెదిరించి అక్రమంగా డబ్బులు వసూలు చేయాడానికి ప్లాన్ వేసారు. స్కూల్లోకి ప్రవేశించి వీడియోలు, ఫొటోలు తీసి, స్కూల్ మూయిస్తామని మరియు అంతు చూస్తామని బెదిరిస్తూ డబ్బులు డిమాండ్ చేశారు.

పట్నం సోదరులకు పరామర్శించిన హరీష్ రావు

హైదరాబాద్ : కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాతృమూర్తి పట్నం రుక్కమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించిన నేపథ్యంలో షాబాద్లోని వారి నివాసానికి మాజీ మంత్రి హరీష్ రావు బీఆర్ఎస్ నాయకులతో వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాతృవియోగంతో తీవ్ర విషాదంలో ఉన్న పట్నం నరేందర్ రెడ్డి, వారి సోదరుడు మహేందర్ రెడ్డి ని ఓదార్చారు. రుక్కమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించాను. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

ఆలయంలో దొంగలు పడ్డారు

రంగారెడ్డి : నగర శివారు నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగలు రెచ్చిపోయారు. ఖానాపూర్ పోచమ్మ దేవాలయంలో అర్ధరాత్రి దొంగల బీభత్సం సృష్టించారు. ఆలయంలోని హుండీ,అమ్మవారి పై ఉన్న బంగారు,వెండి ఆభరణాలు, ఇతర పూజ ఎత్తుకెళ్లారు. తాము చేసిన దొంగతనం బయటపడుతుందని సీసీ కెమెరాల డి డి వీఆర్ ను సైతం ఎత్తుకెళ్లారు. ఈ పని తెలిసిన వారి చేసుంటారని గ్రామ ఆలయ కమిటీ అనుమానాలు వ్యక్తం చేస్తుంది. నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా

గౌరవ అధ్యక్షుడిగా కడారి అయిలన్న కురుమ

కరీంనగర్ : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా గౌరవ అధ్యక్షుడిగా కడారి అయిలన్న కురుమను నియమించారు. కరీంనగర్లోని తారక హోటల్లో నిర్వహించిన జిల్లా నాయకుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లా చైర్మన్ జి.ఎస్.ఆనంద్ ఈ బాధ్యతలను అప్పగించారు.ఈ సందర్భంగా జి.ఎస్. ఆనంద్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం అవసరమైతే మరో ఉద్యమానికైనా సిద్ధంగా ఉంటామని అన్నారు. కే.కే. కమిటీ త్వరితగతిన నిర్ణయాలు తీసుకుని ఉద్యమకారుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. నియామకంపై కడారి అయిలన్న కురుమ హర్షం వ్యక్తం చేస్తూ, తనపైఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమకారుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. సమావేశంలో ఫోరం నాయకులు, ప్రతినిధులు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

పొలలలో ఉపయోగించే వాటర్ మోటార్లను

దొంగలిస్తున్న ముద్దాయిల అరెస్టు

ఏడుగురు ముద్దాయిలను అరెస్టు చేసిన పొన్నూరు రూరల్ పోలీసులు

మీడియా ముఖంగా వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

గుంటూరు : పొన్నూరు రూరల్ మండలంలో రాత్రి సమయాల్లో పొలంలో ఉపయోగించే వాటర్ మోటార్స్ లను దొంగలు దోచుకుంటున్నారని రైతులు ఫిర్యాదులు చేశారు.ఫిర్యాదులపై దర్యాప్తు చేపట్టిన పొన్నూరు రూరల్ సీఐ పి కృష్ణయ్య రాత్రి సమయాల్లో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఒక క్రెటా కార్ ని కనుగొన్నారు. ఆ కారు వివరాలు దర్యాప్తు చేసినప్పుడు తాడికొండ మండలం ఉప్పార ఫణిదారం గ్రామానికి చెందిన తాడిశెట్టి నాగేశ్వరరావు మరి కొంత మందితో కలిసి రాత్రి సమయాల్లో వాటర్ మోటర్లను దొంగలిస్తున్నట్లుగా పోలీసులు గుర్తించారు. ఈ దొంగతనాలకు పాల్పడుతున్న తాడిశెట్టి నాగేశ్వరరావు తో పాటు తాడిశెట్టి వంశీ,ఊటుకూరు చరణ్,షేక్ అఖిల్, మిండల సాంబశివరావు, కటారి సాంబశివరావు,మరియు పెద్ద పలకలూరు గ్రామానికి చెందిన చెందిన మరియప్పను పెరియాస్వామి అనే స్క్రాప్ అమ్మే ముద్దాయిని కూడా అదుపులోకి తీసుకున్నాం..వారిని విచారించగా తెనాలి,చుండూరు, పొన్నూరు రూరల్ పరిసర ప్రాంతాల్లో 91 నీళ్ల మోటార్లను దొంగలించినట్లు వారు ఒప్పుకున్నారు. దొంగలించిన నీళ్ల మోటార్ల యొక్క విలువ బహిరంగ మార్కెట్లో 15,47000 రూపాయలు ఉంటుందని ఎస్పీ వెల్లడించారుదొంగలించిన సొత్తుతోపాటు రెండు కార్లని ఒక ఆటోని సీజ్ చేశామని గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన కెమెరాల ద్వారా ముద్దాయిల కదలికలు పై నిగాపెట్టినట్లుగా ఎస్పీ తెలిపారు.

2 ఏళ్ల నమ్మకం.. అభివృద్ధి, సంక్షేమం

బద్వేలు : బద్వేలు నియోజకవర్గంలో నిర్వహిస్తున్న "2 ఏళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం" ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా రెండో రోజు బద్వేలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు అగ్రహారం 35వ వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన తల్లికి వందనం, మహిళా శక్తి, అన్నదాత సుఖీభవ, దీపం?2, ఎన్టీఆర్ భరోసా, సూపర్ సిక్స్ తదితర సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలు, సూచనలు తెలుసుకుని మై టిడిపి యాప్ ద్వారా నమోదు చేశారు.ఈ సందర్భంగా శ్రీ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం గ్రామాల సమగ్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అమలు అవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతో గ్రామాలకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను తీసుకువస్తామని హామీ ఇచ్చారు.

పట్టాలెక్కని కొత్త కారిడార్లు !

హైదరాబాద్ సిటీ: హైదరాబాద్ నగరంలో మెట్రో రైలు విస్తరణ రెండు అడుగులు ముందుకు.. నాలుగు అడుగులు వెనక్కి అన్నట్లుగా.. సాగుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నడుమ సఖ్యత లేని కారణంగా హైదరాబాద్‌లో మెట్రో రైలు కొత్త నిర్మాణానికి నోచుకోవడం లేదు. ఫలితంగా నగరవాసులు ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొంది. దేశవ్యాప్తంగా ఇతర నగరాలతో పోల్చితే 8 ఏళ్లలో నూతనంగా ఒక్క కిలోమీటరు పని కూడా చేపట్టలేదు. దీంతో ఇండియాలో మెట్రో అభివృద్ధిలో నగరం 9వ స్థానానికి పరిమితమైంది. ఆపరేషన్స్‌లో మాత్రం 5వ స్థానంలో కొనసాగుతోంది. నగరంలో 2012లో మూడు కారిడార్లలో 72 కిలోమీటర్ల మేరకు మొదటి దశ మెట్రో రైలు ప్రాజెక్టు పనులను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ పనులను 2017 నవంబర్‌లో పూర్తిచేసి పట్టాలెక్కించారు. ప్రస్తుతం ఆయా మార్గాల్లో రోజుకు 1100 మెట్రో సర్వీసులు నడుస్తుండగా.. సగటున 4.60 లక్షల నుంచి 4.80 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. హైదరాబాద్‌లో రెండో దశ మెట్రో విస్తరణ కోసం సుమారు 8 ఏళ్లుగా నగరవాసులు ఎదురుచూస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నుంచి ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ వరకు ఊరిస్తున్నారే తప్ప అందుబాటులోకి తీసుకురావడం లేదని నగరవాసులు వాపోతున్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రస్తుతం కోటికి పైగా మంది నివసిస్తున్నారని, కాలుష్యం, ట్రాఫిక్ నివారణకు, వేగవంతమైన ప్రయాణానికి మెట్రో రైలు ఒక్కటే మేలైన మార్గమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగా, మొదటి దశలో ఇప్పటికే 69 కిలోమీటర్ల మేరకు రైళ్లు నడుస్తున్నాయి. రెండో దశలోని 7 కారిడార్లలో ప్రతిపాదించిన 122.9 కిలోమీటర్ల పనులు పూర్తయితే మొత్తం నగరంలో 191.9 కిలోమీటర్ల నెట్‌వర్క్ అందుబాటులోకి రానుంది. అలాగే 143 స్టేషన్ల గుండా ఉదయం 6 నుంచి రాత్రి 11 గంటల వరకు రైళ్లు తిరగనున్నాయి.

మొదట్లో ఢిల్లీ తర్వాత హైదరాబాద్

2017లో పనులు పూర్తికావడంతో దేశ రాజధాని ఢిల్లీ తర్వాత హైదరాబాద్ మెట్రో రెండో అతిపెద్ద నెట్‌వర్క్‌గా కొనసాగింది. కాలక్రమేణా ఇతర నగరాల్లో రెండు, మూడో దశల నిర్మాణాలు జరుగుతున్నాయి. కానీ హైదరాబాద్‌లో మాత్రం పనులు జరగకపోవడం తీవ్ర ఆవేదనకు గురిచేస్తోంది. నగరంలో మెట్రో అవసరాలను గుర్తించి కొత్త కారిడార్లకు మోక్షం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం.. కేంద్ర ప్రభుత్వాన్ని తరచూ కోరుతున్నప్పటికీ.. రెండో దశ డీపీఆర్‌లో లోపాలు, సాంకేతిక కారణాలతో అనుమతులు రావడంలేదనే వాదనలు వినిపిస్తున్నాయి. దీంతో ఉన్న మార్గాల్లోనే మెట్రో రైళ్లు తిరగాల్సి వస్తోంది.

విద్యార్థుల వికాసమే ఉపాధ్యాయుల

ఏకైక ధ్యేయం కావాలి

ఉట్నూరు ం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ), ఉట్నూరు నిర్వహిస్తున్న "విద్యా జ్యోతి– సామర్థ్యాభివృద్ధి & సమగ్ర ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమం'' ఐదు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం పి.ఎం.ఆర్.సి. మీటింగ్ హాల్, కె.బి. కాంప్లెక్స్, ఉట్నూరులో ప్రాజెక్టు అధికారి ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ, నాణ్యమైన విద్య అందించడమే ప్రతి ఉపాధ్యాయుని ఏకైక ధ్యేయం కావాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, మంచి ఉపాధ్యాయులను విద్యార్థులు జీవితాంతం గుర్తుంచుకుంటారని అన్నారు.ఉపాధ్యాయులు పాఠ్యాంశాన్ని కేవలం బోధించడం మాత్రమే కాకుండా, పాఠ్య ప్రణాళిక ను లోతుగా అధ్యయనం చేసి, వారాంత ప్రణాళిక ప్రకారం బోధన చేపట్టాలని సూచించారు. తరగతి గదిలో కార్యకలాపాల ఆధారిత బోధన , ఉత్తమ బోధనా పద్ధతులు, వాస్తవ జీవిత ఉదాహరణలను ఉపయోగించి విద్యార్థులకు పాఠ్యాంశాన్ని దృశ్యరూపంలో అర్థమయ్యేలా బోధించాలని తెలిపారు.విద్యార్థుల్లో లక్ష్య నిర్దేశం అలవాటు పెంపొందించి, ఆత్మవిశ్వాసం, జీవిత నైపుణ్యాలు, సమస్య పరిష్కార సామర్థ్యం మరియు సమగ్ర వ్యక్తిత్వ వికాసం పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.ఈఒఔ కార్యక్రమమే విద్యకు బలమైన పునాది అని పేర్కొంటూ, ప్రాథమిక స్థాయిలో బలమైన అభ్యాస నైపుణ్యాలు పెంపొందితేనే ఉన్నత తరగతుల్లో మెరుగైన అభ్యాస ఫలితాలు సాధ్యమవుతాయని వివరించారు.ఈ ఐదు రోజుల శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రతి ఉపాధ్యాయుడు తరగతి గదిలో సమర్థవంతంగా అమలు చేసి, విద్యార్థుల అభ్యాస ఫలితాలు గణనీయంగా మెరుగుపడేలా కృషి చేయాలని సూచించారు.

ఉపాధ్యాయుల నుండి వచ్చే విలువైన సూచనలను శాఖ సానుకూలంగా పరిశీలించి, గిరిజన సంక్షేమ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్య అమలుకు అవసరమైన చర్యలు చేపడుతుందని ప్రాజెక్టు అధికారి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్, నిర్మల్, జగిత్యాల జిల్లాలకు చెందిన తెలుగు, ఆంగ్లం, భౌతిక శాస్త్రం, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేశంలోనే స్కూళ్ల ఫీజుల్లో హై'డర్'బాద్



హైదరాబాద్ : హైదరాబాద్‌లో ప్రైవేట్ పాఠశాలల ఫీజుల మోత మోగుతోంది. ఎలాంటి నిబంధనలు లేకుండా పాఠశాలలు 40 శాతం నుంచి 100 శాతం వరకు ఫీజులను పెంచుతుండటంతో తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక ఒత్తిడికి గురవుతున్నారు. ఫీజుల పెంపుపై దేశవ్యాప్తంగా అత్యధిక ఫిర్యాదులు హైదరాబాద్ నుంచే వస్తున్నట్లు తెలిపింది. గృహ రుణ ఈఎంఐలతో సమానంగా మారుతున్న స్కూల్ ఫీజుల వల్ల విద్య మధ్యతరగతికి భారంగా మారుతోందని, ప్రభుత్వ పాఠశాలల ప్రమాణాలు పెంచితేనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని విద్యా నిపుణులు సూచిస్తున్నారు.ఒకప్పుడు విద్య అంటే జ్ఞాన దానం.. నేడు విద్య అంటే లాభసాటి వ్యాపారం. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు చదువును ఒక సేవగా కాకుండా.. లాభాలు తెచ్చిపెట్టే వ్యాపారంగా మార్చేశాయి. ఫీజుల మోత, డొనేషన్ల బాదుడు, పుస్తకాలు–యూనిఫాంల పేరుతో తల్లిదండ్రుల జేబులకు చిల్లులు పెడుతూ అడ్డగోలుగా దోచుకుంటున్నాయి. దేశవ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల ఫీజులు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో.. ఫీజులకి సంబంధించిన ఫిర్యాదులలో హైదరాబాద్ దేశంలోని అగ్రశ్రేణి నగరాలలో ఒకటిగా నిలిచింది. ఇతర మెట్రో నగరాలలో ఫీజుల పెరుగుదల సాధారణంగా 10 నుంచి 30 శాతం వరకు ఉండగా.. హైదరాబాద్‌లో మాత్రం ఎలాంటి నిబంధనలు లేకపోవడం వల్ల కొన్ని ప్రైవేటు స్కూళ్లు ఏకంగా 40 నుంచి 50 శాతం మేర, కొన్ని సందర్భాల్లో 100 శాతం వరకు ఫీజులను పెంచుతున్నాయని ఇండియన్ వెబ్ ఆఫ్ పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు అనుభా సహాయ్ వెల్లడించారు. హైదరాబాద్‌లోని మెజారిటీ తల్లిదండ్రుల నుంచే తమకు అత్యధిక ఫిర్యాదులు అందుతున్నాయని, బెంగళూరు రెండో స్థానంలో ఉందని ఆమె తెలిపారు.చాలా కుటుంబాలకు పాఠశాల విద్య ఖర్చులు హోమ్ లోన్ ఈఎంఐలను తలపించేలా భారంగా మారుతున్నాయన్నారు. ఇటీవల కెనడా నుంచి నగరానికి తిరిగి వచ్చిన ఓ మహిళ మాట్లాడుతూ.. తన ఏడేళ్ల కూతురి స్కూల్ ఫీజు గురించి ఆశ్చర్యకర విషయాలు వెల్లడించారు. ట్రాన్స్‌పోర్టుతో కలుపుకొని ఏడాదికి రూ. 3 లక్షలకు పైగా చెల్లిస్తున్నట్లు తెలిపారు. తమ ఇంటి లోన్ ఈఎంఐ రూ. 40 వేలు ఉంటే, కూతురి స్కూల్ నెలకు ఫీజు రూ. 22 వేల వరకు ఉందని,10 ఏళ్ల క్రితంతో పోలిస్తే ఫీజులు ఇంతరా పెరిగిపోవటం తనను ఆశ్చర్యపరిచిందని ఆమె వెల్లడించారు. ఫీజులు విపరీతంగా ఉండటం వల్లే తాము కేంబ్రిడ్జ్ సిలబస్ బదులుగా సీబీఎస్ఈని ఎంచుకోవాల్సి వచ్చిందని చెప్పారు.తమ పిల్లల ఫీజులను ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం ఒక్కసారిగా భారీగా పెంచేసిందని పేట్‌బషీరాబాద్‌కు చెందిన మరో మహిళ వాపోయారు. గతేడాది ప్రైమరీ చదువుతున్న ఇద్దరు పిల్లలకు వరుసగా రూ. 23 వేలు, రూ. 22 వేలు చెల్లిస్తే.. ఈ ఏడాది ఆ ఫీజులు రూ. 40 వేలు, రూ. 58 వేలకు పెంచినట్లు తెలిపారు. రసీదుల ఆధారంగా ఒకరి ఫీజు సుమారు 74 శాతం పెరిగితే.. మరో అబ్బాయికి ఏకంగా 164 శాతం పెరిగిందని దీనివల్ల తాము తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని తెలిపారు.ఈ రకమైన ధోరణి కారణంగా విద్య అప్పర్ మిడిల్ క్లాస్ మినహా ఇతరులకు అందని ద్రాక్షలా మారుతోందని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, విద్యావేత్త ఆకునూరి మురళి ఆందోళన వ్యక్తం చేశారు.

ఎన్నికల హామీ నెరవేర్చాలి

అంబేద్కర్ అభయ హస్తం అమలు చేయాలి - మాదిగ శక్తి నేతల హెచ్చరిక

పెద్దపల్లి : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని వెంటనే అమలు చేయాలని, లేని యెడల త్వరలో ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని మాదిగ శక్తి సంక్షేమ సంఘం, భారత ఎరుకల అభివృద్ధి సంఘం నాయకులు హెచ్చరించారు. ఢిల్లీలోని జంతర్ మంథర్ వద్ద అంబేద్కర్ అభయ హస్తం సాధన కోసం నిర్వహించిన దళిత,గిరిజన ధర్నా కార్యక్రమంలో మాదిగ శక్తి సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సురేందర్ సన్ని, భారత ఎరుకల అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కందెల వెంకటేష్లు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్లలో నిర్వహిం చిన బహిరంగ సభలో దళిత, గిరిజన, ఆదివాసీల అభివృద్ధి కోసం చేవెళ్ల ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్' పేరుతో 12 అంశాలతో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే,రేవంత్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, భట్టి విక్రమా ర్క,బెల్లయ్య నాయక్, ప్రీత మ్ తదితరుల సమక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తదుపరి మొదటి మంత్రివర్గ సమావేశంలోనే అమలు పరుస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ప్రభుత్వం ఏర్పడి ఏళ్ళు గడుస్తున్నా ఇప్పటివరకు అంబేద్కర్ అభయ హస్తం అమలు గురించి ఏ ఒక్క ప్రజా ప్రతినిధి కూడా మాట్లాడకపోగా,ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్ల ద్వారా గెలిచి మంత్రులుగా,ఎమ్మెల్యేలుగా,ఎంపీలుగా ప్రాతినిధ్యం వహిస్తున్న దళిత,గిరిజన ప్రతినిధులు సైతం నోరు మెదపడం లేదని మండిప డ్డారు. వారి కళ్లను తెపించ డానికే ఢిల్లీలో ఈ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించా మని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు పరచకుంటే ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయాన్ని ముట్టడి స్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బుల్లెట్ సుజిత్ రావణ్,మద్దెల భవాని, కందెల వెంకటేశ్వర్లు, తగరం రజిత,గంగాధరి లక్ష్మి,వనం పుల్లయ్య,వనం గంగాధర్, వనం కావేరి, బుద్దె సాగర్, బొక్కు శ్రీనివాస్, మేరుగు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం..

ప్రముఖ విద్యాసంస్థ యాజమాని దుర్మరణం!

కృష్ణా : జిల్లాలోని బాపులపాడు మండలం బొమ్మలూరు (కల్లపరు) టోల్‌గేట్ సమీపంలోని జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తెల్లవారు జామున జరిగిన ఈ ప్రమాదంలో రాజమండ్రికి చెందిన ప్రముఖ విద్యాసంస్థ యజమాని నున్న సురేష్ (52) మృతి చెందారు. ఆయన ప్రయాణిస్తున్న రేంజ్ రోవర్ కారు రోడ్డుపై ఆగి ఉన్న లారీని వెనుక నుంచి అత్యంత వేగంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.కృష్ణా జిల్లాలోని బాపులపాడు మండలం బొమ్మలూరు (కల్లపరు) టోల్‌గేట్ సమీపంలోని జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మంగళవారం (జూలై 28) తెల్లవారుజామున జరిగిన ఈ ప్రమాదంలో రాజమండ్రికి చెందిన ప్రముఖ విద్యాసంస్థ యజమాని నున్న సురేష్ (52) మృతి చెందారు. ఆయన ప్రయాణిస్తున్న రేంజ్ రోవర్ కారు రోడ్డుపై ఆగి ఉన్న లారీని వెనుక నుంచి అత్యంత వేగంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.సమాచారం ప్రకారం, నున్న సురేష్ తన కుటుంబ సభ్యులు నున్న విమల దేవితో కలిసి హైదరాబాద్ నుంచి రాజమండ్రికి కారులో బయలుదేరారు. బొమ్మలూరు టోల్‌గేట్ సమీపానికి చేరుకోగానే ముందుగా నిలిపి ఉన్న లారీని కారు బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న తీవ్రతకు కారు ముందుభాగం పూర్తిగా నుజ్జునుజ్జు కాగా, సురేష్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.ఈ ప్రమాదంలో నున్న విమల దేవికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి ఆమెను చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేశారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ఘటనతో మృతుడి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

మహిళ నెంబర్ సోషల్ మీడియాలో పెట్టి..

రంగారెడ్డి : గతంలో జైలుకు వెళ్లి వచ్చినబుద్ధిమారలేదు డబ్బుల కోసం వక్రబుద్ధితో క్యాటరింగ్ పేరుతో టార్గెట్ చేస్తూ బూతుపురాణాన్ని వాడుతున్న యువకుడు, చివరకు కటకటాపాలైనాడు. సోషల్ మీడియాలో ఓ మహిళ డబ్బులు ఇవ్వడం లేదని ఆమె ఫోన్ నెంబర్ కాల్ గర్ల్ అని సోషల్ మీడియాలో అప్లోడ్ చేయడంతో మహిళ తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంది. బాధిత మహిళ ఆర్.జి.ఐ పిఎస్ ఆశ్రయించి ఇతనిపై ఫిర్యాదు చేయడంతో పోలీసులు లోతుగా దర్యాప్తు చేసారు. డబ్బుల కోసం కస్టమర్లను ఫోన్లో తిట్టడమే కాదు. సోషల్ మీడియాలో కులపరంగా దూషించి పరువు తీసే ప్రయత్నం చేశాడు. చివరికి పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు.క్యాటరింగ్ సిబ్బంది సరఫరా పేరుతో దందా చేసి, వివాదం వచ్చేసరికి దుర్భాషలకు దిగినట్లు గుర్తించారు. కులపరమైన దూషణలకు గురవుతున్నామంటూ బాధితులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణ అనంతరం నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు ముదిరాజ్ వన్నూరు స్వామి. మాసబ్యాంక్, షాలిమార్ హోటల్ పక్కన, హైదరాబాద్. ఉంటూ దే పాస్ తీసుకొని రోజంతా తిరుగుతూ ఉంటాడు. ఇతను ఎవరికి చిక్కడు దొరకడు. ఆన్లైన్లో పట్టు సాధించి సోషల్ మీడియా వేదికగా తన ఇష్టం వచ్చినట్టుగా ప్రవర్తించడం ఇతరులను తీవ్ర ఇబ్బందుల గురి చేసినట్టు పోలీసులు తెలిపారు ఇతని స్వస్థలం అనంతపురం జిల్లా, రాయదుర్గం మండలం, వేపరాల గ్రామం. గతంలో2022 నుండి 'జస్ట్ డయల్ 'లో క్యాటరింగ్ బాయ్స్ సప్లై చేస్తామంటూ ప్రకటనఇచ్చివ్యాపారం చేస్తున్నాడు. తాను నిర్ణయించిన ధరలకు వినియోగదారులకు సిబ్బందిని పంపేవాడు. కానీ కొంతకాలానికి సమస్యలు మొదలయ్యాయి. తాను సప్లై చేసిన సిబ్బంది సరిగ్గా దుస్తులు వేసుకోవడం లేదు, ఆలస్యంగా వస్తున్నారు,

ఫ్లై ఓవర్ల కింద విద్యుద్ సబ్ స్టేషన్లు

హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో ఫ్లై ఓవర్స్ కింద ఉన్న ఖాళీ స్థలాలలో సబ్ స్టేషన్ నిర్మాణాలను చేపట్టనున్నట్లు టీజీఎస్పీడీసీఎల్ ఛైర్మన్ ఓ మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఎస్పీడీసీఎల్ ఇంజనీర్లు ఈ వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. హైదరాబాద్ వీఎస్టీ స్టీల్ బ్రిడ్జ్ కింద ఏర్పాటు చేయనున్న సబ్ స్టేషన్ స్థలాన్ని విద్యుత్ శాఖ అధికారులతో కలిసి ఛైర్మెన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫ్లై ఓవర్స్ స్ట్రక్చర్ కు ఎలాంటి హాని కలుగకుండా సబ్ స్టేషన్ నిర్మాణం చేపడుతామన్నారు. వీటి నిర్మాణాల వల్ల ఉన్న సబ్ స్టేషన్ లపై లోడ్ తగ్గడంతో పాటు , కొత్త కనెక్షన్ లకు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. నగరంలో ఐదు చోట్ల ఫ్లై ఓవర్ కింద స్థలాలను గుర్తించామని , త్వరలో అక్కడ సబ్ స్టేషన్ నిర్మాణం చేపడతామని ఆయన వివరించారు.

సంగం లక్ష్మీబాయి కాలేజ్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు

హైదరాబాద్ : ఐ.ఎస్. సదన్లోని సంగం లక్ష్మీబాయి కాలేజ్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సంగం లక్ష్మీబాయి జయంతి సందర్భంగా పుస్తకాల పంపిణీ అంశం వివాదానికి దారితీయడంతో ఆందోళన చెలరేగింది. ఐ.ఎస్. సదన్లోని సంగం లక్ష్మీబాయి కాలేజ్లో సంగం లక్ష్మీబాయి జయంతి సందర్భంగా పుస్తకాల పంపిణీ విషయంలో వివాదం నెలకొంది. ఈ క్రమంలో మన ఆలోచన సాధన సమితి ఆధ్వర్యంలో కళాశాల ఎదుట ధర్నా చేపట్టారు. పుస్తకాల పంపిణీని అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ సమితి సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. దీంతో కాలేజి పరిసరాల్లో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని ఇరు వర్గాలతో చర్చలు జరుపుతూ పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేసారు. కాలేజి వద్ద ఎటువంటి అవాంఛనియా సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భద్రత చర్యలు చేపట్టారు.

ఎస్ఐఆర్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల

ఉద్యోగులను భాగస్వాములను చేయాలి

మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్ : ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వెస్ట్ మారేడ్ పల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం అంతా గందరగోళంగా ఉంది. 6 నెలల పాటు కార్యక్రమాన్ని పొడిగించాలని అన్నారు. కార్యక్రమం సక్రమంగా సాఫీగా సాగేందుకు సిబ్బందిని పెంచాలి.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను నియమించేలా కేంద్ర ఎన్నికల సంఘం ప్రభుత్వాలను ఆదేశించాలి. ఓటర్లకు ఎన్యుమరేటర్ ఫారం లను అందజేయడంలో జాప్యం ఎందుకు జరుగుతుంది. అధికారులు ప్రకటిస్తున్న వివరాలకు, క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులకు పొంతన ఉండటం లేదు. ఆగస్టు 3వ తేదీతో ముగియనున్న గడువు. 24 సంవత్సరాల క్రితం వివరాలతో ఇప్పుడు ఏం పని. ఎస్ఐఆర్ కార్యక్రమం ఎన్నికల సంఘం, రాజకీయ పార్టీలకు మాత్రమే సంబంధించింది కాదు. ప్రతి ఓటరు తప్పనిసరిగా తమ బాధ్యతగా భావించి ఎస్ఐఆర్ లో పాల్గొనాలని అన్నారు.

ఆగష్టు 9 నుండి సెప్టెంబర్ 16 వరకూ నాలుగు దశల్లో చెస్ ఫెస్టివల్

సోమాజీగూడ : ప్రత్యూష ఇంటర్నేషనల్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఆగష్టు 9 నుండి సెప్టెంబర్ 16 వరకూ నాలుగు దశల్లో చెస్ ఫెస్టివల్ ను నిర్వహిస్తున్నట్లు ఉమెన్స్ చెస్ గ్రాండ్ మాస్టర్ ప్రత్యూష బొడ్ద తెలిపారు. సోమాజీగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చెస్ ఫెస్టివల్ కు సంబందించిన వివరాలను ఆర్జే శేఖర్ భాష, ఆర్జే రాజ్, అకాడమీ డైరెక్టర్ రవితేజలతో కలిసి తెలియజేశారు. మియాపూర్ లోని శ్రీ చైతన్య ఫ్యూచర్ పాత్వేస్ గ్లోబర్ స్కూల్స్ లో ఈ చెస్ పెస్టివల్ ను ఘనంగా నిర్వహిస్తున్నామని, 16,26,666 ప్రైజ్ మనీ ని ఈ ఫెస్టివల్లో విన్నర్ లకు అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చెస్ ఫెస్టివల్ కు సంబందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ప్రతిరోజూ లక్కీ డ్రా లో గోల్డ్ కాయిన్స్ క్రీడాకారులకు అందిస్తారని, సినిమా సెలబ్రిటీస్ తో..ఎంటర్టైన్మెంట్ ఉంటుందన్నారు.చిన్నారుల్లో మేధస్సుకు, జ్ఞాపకశక్తికి, సృజనాత్మకతకు చెస్ తోడ్పాటు

అవయవాలు దెబ్బతిన్న రోగులకు అపరసంజీవని

సీఆర్ఆర్టీ : మెడికవర్ వైద్యుల వెల్లడి

కరీంనగర్ : అవయవాలు దెబ్బతిని ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు కంటిన్యూస్ రీనల్ రీప్లేస్మెంట్ ట్రీట్మెంట్ (సీఆర్ఆర్టీ) అపర సంజీవనిలా పనిచేస్తోందని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఆసుపత్రిలో సీఆర్ఆర్టీ యంత్రం పనితీరు, దాని ప్రయోజనాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. తీవ్ర అనారోగ్యంతో ఐసీయూలో చికిత్స పొందుతున్న రోగుల్లో మూత్రపిండాల పనితీరు దెబ్బతిన్నప్పుడు సీఆర్ఆర్టీ ఎంతో కీలకంగా ఉపయోగపడుతుందని వివరించారు. బీపీని మెయింటెన్ చేసే మందులతో 24 గంటలు డయాలసిస్ చేస్తూ ప్రాణాపాయం నుంచి కాపాడే మిషనే సీఆర్ఆర్టీ అని తెలిపారు. సాధారణ డయాలసిస్ను తట్టుకోలేని రోగులకు ఈ అత్యాధునిక చికిత్స విధానం నిరంతరాయంగా రక్తాన్ని శుద్ధి చేస్తూ శరీరంలోని వ్యర్థాలు, అదనపు ద్రవాలను తొలగిస్తుందని తెలిపారు. దీంతో గుండె, ఊపిరితిత్తులు, కాలేయం వంటి కీలక అవయవాలపై ఒత్తిడి తగ్గి కోలుకునే అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. సీఆర్ఆర్టీ యంత్రం పనితీరు, చికిత్స విధానం, రోగులకు కలిగే ప్రయోజనాలను వైద్యులు వివరించారు. మెడికవర్ ఆసుపత్రిలో సీఆర్ఆర్టీ యంత్రాన్ని సమర్థవంతంగా వినియోగించి పలువురు ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులను టీం వర్క్తో కాపాడగలిగామని వైద్యులు వెల్లడించారు. అత్యవసర పరిస్థితుల్లో సమయానికి సరైన చికిత్స అందించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని, ఈ సాంకేతికత ప్రాణరక్షణలో కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నెఫ్రాలజిస్టు డాక్టర్ రాంచందర్, క్రిటికల్ కేర్ నిపుణుడు డాక్టర్ ఉపేందర్ రెడ్డి, ఎమర్జెన్సీ మెడిసిన్ వైద్యుడు డాక్టర్ సత్యనారాయణ, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంక, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, మనోజ్, వకీల్ తదితరులు పాల్గొన్నారు.

గ్రాస్ రూట్‌కు దూరంగా కవిత

హైదరాబాద్ : మొగుడు కొట్టినందుకు కాదు తోటికోడలు నవ్వినందుకే నే ఏడుస్తున్నా" అనే నానుడి తెలంగాణ రాజకీయాల్లో అచ్చం సరిపోతుంది. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన విమర్శలు విన్నప్పుడు ప్రతి ఒక్కరికీ ఇదే నిజమనిపిస్తుంది. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ భవిష్యత్తు గురించి, లాభనష్టాల గురించి లోతుగా లెక్కలు వేసుకున్న తర్వాతే కేటీఆర్ విద్యార్థులతో కలిసి ధర్నాలో పాల్గొన్నారు. కానీ కవిత మాత్రం ఆ మాత్రం ధైర్యం కూడా చేయలేకపోయారు. దాదాపు నెలరోజులుగా ఢిల్లీలో విద్యార్థులు తీవ్రమైన ఆందోళనలు చేస్తున్నా, ఆ పోరాటాలు ఎంతో ఉద్రిక్తంగా మారినా ఆమె ఎప్పుడూ మొక్కుబడిగా స్పందించారే తప్ప విద్యార్థులకు నిజమైన అండగా నిలబడే ప్రయత్నం ఎన్నడూ చేయలేదు ఢిల్లీలో విద్యార్థుల ఆందోళనలు పూర్తిగా ముగిసిన తర్వాత మీడియా ముందుకు వచ్చి తాపీగా మాట్లాడడం ఆమె వైఫల్యానికి నిదర్శనం. ఆ సమయంలో ఊరుకుంటే బాగుండేది కానీ ఆమె అనవసరమైన విమర్శలకు దిగారు. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ మంత్రులు విద్యార్థులతో కలిసి శనివారం సాయంత్రం భారీ ర్యాలీలో పాల్గొనడాన్ని ఆమె తీవ్రంగా తప్పుపట్టారు. సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థుల విజయాన్ని స్వయంగా తన ఖాతాలో వేసుకున్నారని ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వాన్ని కూడా విద్యార్థులు ఎక్కడ ప్రశ్నిస్తారో అనే భయంతోనే రేవంత్ రెడ్డి ఈ కొత్త నాటకాలు ఆడుతున్నారని ఆమె ఆరోపించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి పోరాటాలు చేయకుండా కేవలం మాటలతో కాలక్షేపం చేసే నాయకులకు ఇటువంటి విమర్శలు చేయడం పరిపాటిగా మారింది.కాంగ్రెస్ పార్టీకి మొదట్నుంచీ విద్యార్థుల విషయంలో స్పష్టమైన వైఖరి ఉంది. ఆ పార్టీ ఎలాంటి ఉద్దేశ్యాలు కలిగి ఉన్నప్పటికీ ఈ ఆందోళనలకు బహిరంగంగానే తన సంఘీభావం తెలిపింది. పార్లమెంటు లోపల, బయట విద్యార్థుల తరపున గట్టిగా పోరాడింది. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ముఖ్యమంత్రులు, మంత్రులు, ఆ పార్టీ సీనియర్ నేతలు అందరూ విద్యార్థులకు మద్దతుగా ఆందోళనలు నిర్వహించారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు కూడా ప్రత్యక్షంగా నిరసనల్లో పాల్గొన్నారు. కనుక విద్యార్థుల ఆందోళనలలో కాంగ్రెస్ పార్టీ కూడా ఒక భాగస్వామి అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. కష్టకాలంలో విద్యార్థులకు అండగా ఉన్న పార్టీని ప్రశ్నించే నైతిక హక్కు కేవలం ప్రజలకోసం పోరాడే వారికే ఉంటుంది.ఈ సుదీర్ఘ ఆందోళనలకు పూర్తిగా దూరంగా ఉండిపోయిన కల్వకుంట్ల కవిత, విద్యార్థులకు ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ అండగా నిలబడిన కాంగ్రెస్ పార్టీని, సీఎం రేవంత్ రెడ్డిని ఆక్షేపించడం చూస్తే అసలు విషయం అర్థమవుతుంది. ఈ రాజకీయ క్రెడిట్ అంతా తనకు దక్కలేదు, కేవలం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీకి మాత్రమే దక్కిందనే తీవ్రమైన బాధతోనే ఆమె ఈవిధంగా మాట్లాడినట్లు స్పష్టంగా అనిపిస్తుంది. ప్రజల సమస్యల కంటే రాజకీయ లబ్ధి, క్రెడిట్ కోసమే బీఆర్ఎస్ నాయకులు పాకులాడుతున్నారనే విమర్శలకు ఈ ఘటన మరో ఉదాహరణగా నిలిచింది. కష్టపడి పనిచేసే వారికే ఫలితం దక్కుతుందనే కనీస సత్యాన్ని గ్రహించలేక కవిత ఇలాంటి విమర్శలు చేయడం ద్వారా తన రాజకీయ అపరిపక్వతను మరోసారి బయటపెట్టుకున్నారు.సొంత పార్టీ నాయకులు సైతం క్షేత్రస్థాయిలో ప్రజల్లో ఉంటుంటే, అధ్యక్షురాలి హోదాలో ఉన్న కవిత మాత్రం కేవలం మాటల గారడీకి పరిమితం కావడం తెలంగాణ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. తమ వైఫల్యాలను కప్పిపుచ్చడానికి ఇతరులపై బురదజల్లే సంస్కృతిని బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా మార్చుకోవాలి. విద్యార్థుల భవిష్యత్తును రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం మానేసి నిర్మాణాత్మకమైన సలహాలు ఇస్తే ప్రజలు హర్షిస్తారు. కానీ కేవలం ఈర్ష్య, అసూయలతో మాట్లాడే నాయకులకు భవిష్యత్తులో ప్రజలే సరైన గుణపాఠం చెబుతారు. కవిత చేసిన ఈ వ్యాఖ్యానాలు ఆమె రాజకీయ పరిపక్వత లోపాన్ని ఎత్తిచూపుతున్నాయి తప్ప కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏమాత్రం ఇబ్బంది పెట్టలేవని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

- ప్రజావాణిని పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ : ప్రజా సమస్యలకు వేగవంతమైన పరిష్కారం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని హైదరాబాద్ జిల్లా ఇంచార్జి, బీసీ సంక్షేమం మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రజా భవన్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ప్రజావాణికి వచ్చిన ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించి, సంబంధిత అధికారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ప్రధానంగా భూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, గృహాలు, రెవెన్యూ, మున్సిపల్, సంక్షేమం తదితర వివిధ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులపై సమీక్ష నిర్వహించి, అర్హులైన ప్రతి దరఖాస్తుదారుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రవాసి ప్రజావాణి ద్వారా విదేశాల్లో ఉపాధి, ఉద్యోగాలు, ఇతర కారణాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తెలంగాణ ప్రజల వినతులను కూడా మంత్రి పరిశీలించి, సంబంధిత శాఖల సమన్వయంతో వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజావాణిలో ప్రజల నుంచి ప్రతిరోజూ అందుతున్న వినతులు, వాటి పరిష్కార స్థితి, శాఖల వారీగా తీసుకుంటున్న చర్యలపై మంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి వినతిని బాధ్యతాయుతంగా పరిశీలించి, నిర్ణీత గడువులో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, ప్రజావాణి నోడల్ అధికారి విద్యాసాగర్‌లతో మంత్రి మాట్లాడి ప్రజావాణి నిర్వహణ, సమస్యల పరిష్కార ప్రక్రియపై వివరాలు తెలుసుకున్నారు.ప్రజల సమస్యలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి వినతికి పారదర్శకంగా, వేగవంతంగా పరిష్కారం అందేలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

ఇక ఫ్యామిలీ రిజిస్టర్ విధానం

వరంగల్ : తెలంగాణ ప్రభుత్వం త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఫ్యామిలీ రిజిస్టర్ విధానాన్ని అమలు చేయనుంది. రేషన్ కార్డు డేటా ఆధారంగా ప్రతి కుటుంబానికి ఒకే అధికారిక కుటుంబ రికార్డు రూపొందించనున్నారు. మీసేవా కేంద్రాలు, ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండగా.. 2 రోజుల్లో దినాల్లో సర్టిఫికెట్ జారీ చేసేలా సర్కార్ చర్యలు చేపడుతోంది. ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల కోసం ఒకే కుటుంబ రికార్డును వినియోగించేలా ఈ కొత్త విధానం ఉపయోగపడనుంది. తెలంగాణలో ప్రభుత్వ సేవలను మరింత సులభతరం చేయడంతో పాటు కుటుంబ వివరాల ధ్రువీకరణను ఒకే వేదికపైకి తీసుకురావడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా త్వరలో 'ఫ్యామిలీ రిజిస్టర్' విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఈ విధానం అమల్లోకి వస్తే ప్రతి కుటుంబానికి ఒకే ప్రామాణిక కుటుంబ రికార్డు అందుబాటులోకి రానుంది. రేషన్ కార్డు డేటాను ప్రాతిపదికగా తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం కుటుంబ సభ్యుల వివరాలను ఒకే రిజిస్టర్‌లో నమోదు చేయనుంది.ఆ తర్వాత మీసేవా కేంద్రాలు, ఆన్‌లైన్ పోర్టల్, మొబైల్ యాప్ ద్వారా ప్రజలు ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించనున్నారు. దరఖాస్తు చేసిన తర్వాత కేవలం రెండు పని దినాల్లోనే సర్టిఫికెట్ జారీ చేసే విధానాన్ని తీసుకురావాలని అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ కొత్త విధానం ద్వారా ప్రభుత్వ పథకాలు, ధ్రువీకరణ పత్రాలు, ఇతర పౌర సేవల కోసం పదే పదే కుటుంబ వివరాలు సమర్పించాల్సిన అవసరం తగ్గనుంది.ఒకే కుటుంబ రికార్డుతో వివిధ ప్రభుత్వ సేవలను పొందే అవకాశం కల్పించడం ద్వారా ప్రజలకు సమయం, శ్రమ ఆదా చేయడంతో పాటు సేవల్లో పారదర్శకత పెంచడమే ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. ప్రస్తుతం వేర్వేరు ప్రభుత్వ సేవల కోసం వేర్వేరు ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సి వస్తుండగా.. ఫ్యామిలీ రిజిస్టర్ అమల్లోకి వచ్చిన తర్వాత ఒకే అధికారిక కుటుంబ రికార్డు ఆధారంగా అనేక సేవలు పొందే వీలు కలగనుంది.

త్వరలోనే ఈ సేవలను రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా ప్రారంభించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.ఈ కొత్త విధానం అమలై ఫ్యామిలీ రిజిస్టర్ అందుబాటులోకి వస్తే ప్రభుత్వ పథకాలు, సర్టిఫికెట్లు, ఇతర సేవల కోసం పదే పదే కుటుంబ వివరాలు సమర్పించాల్సిన అవసరం ఉండదని అధికారులు పేర్కొంటున్నారు. ఈ ఫ్యామిలీ రిజిస్టర్‌లో కుటుంబ పెద్ద పేరుతోపాటు.. అందరు కుటుంబ సభ్యుల వివరాలు, కుటుంబ పెద్దతో వారి సంబంధం, వయసు, పుట్టిన తేదీ, కుటుంబం పూర్తి నివాస చిరునామా కూడా ఉండనున్నాయి.ఇది ఆస్తిపై ఎలాంటి చట్టపరమైన హక్కును, యాజమాన్యాన్ని కల్పించదని.. చట్టబద్ధమైన వారసత్వానికి రుజువుగా కూడా పరిగణించలేమని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. అంతేకాకుండా ఈ ఫ్యామిలీ రిజిస్టర్ ఎవరినీ సంక్షేమ పథకాలకు అర్హులుగా చేయదని స్పష్టం చేస్తున్నారు.

రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్ కె. హైమావతి

సిద్దిపేట : ఎల్ నీనో ప్రభావం వలన ఆగస్టు చివరి వారం నుండి సెప్టెంబర్ అక్టోబర్ మాసాల్లో వర్షాలు కురవవని, భూగర్భ జలాలు అడుగంటిపోతాయని, వరి సాగు చేయకుండా ఆరుతడి పంటల సాగు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి జిల్లా రైతాంగానికి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నుండి రైతు నేస్తం 100వ ఎపిసోడ్ కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ లో పంట మార్పిడి ఎల్ నీ నో ప్రభావం, వాతావరణ పరిస్థితులు, వర్షాపాతం, భూ గర్భ జలాల స్థితి మరియు ఆయిల్ ఫామ్ సాగు గురించి రాష్ట్రంలోని అన్ని రైతువేదిలలోని రైతులు మరియు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ రైతు నేస్తం 100 ఎపిసోడ్ కార్యక్రమంలో జిల్లాలోని నంగునూరు మండలం నర్మేట రైతువేదిక నుండి జిల్లా కలెక్టర్ కె. హైమావతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ రైతు నేస్తం కార్యక్రమం అనంతరం రైతులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.ఎల్ నీ నో ప్రభావం తో వర్షాకాలంలో జూన్, జూలై లో అనుకున్నంత వర్షాలు పడలేదు. ఇప్పుడు చిన్న చితక వర్షాలు పడుతున్నాయి కానీ ఆగస్టు ఆఖరు వారం నుండి సెప్టెంబర్ లో లోటు వర్షపాతం ఉంటుందని వాతావరణ శాస్త్రవేత్తలు సూచించారు.జిల్లాలో రైతులు సంప్రదాయంగా వరి ఒక్కటే పండిస్తున్నారని తగ్గించి నీరు తక్కువ తీసుకోవే పంటలు వేసుకోవాలి. ఒక ఎకరం వరి పండించే నీటితో 5 ఎకరాల ఆరుతడి పంటలు పండించవచ్చు. మాకు నీరు లభ్యత ఉందని వరి పండించే రైతులు ఈ నెలలోనే రోజురోజుకి భూ గర్భ జలాలు పడిపోతున్నాయని, వరి ఏపుగా పెరిగే ఆగస్టు చివర, సెప్టెంబర్ మాసాలలో ఎక్కువ మొత్తంలో భూ గర్భ జలాలు తగ్గుతాయని, వరి ఎండిపోయే ప్రమాదం ఉందని దయచేసి వరి జోలికి పోకుండా ఆరుతడి పంటల సాగు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఏఓ మల్లయ్య, నంగునూరు ఏఎంసి ఛైర్మన్ యాదగిరి, స్థానిక సర్పంచ్ స్వాతి, పిఏసిఎస్ ఛైర్మన్ కోలా రమేష్, మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్ లు వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

2029 లో పోలవరం జిల్లాలో కాషాయ జెండా ఎగరవేస్తాం

- జిడుగు సాగుతో గిరిజనులకు ఆదాయం

- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

రంపచోడవరం : పోలవరం జిల్లా రంపచోడవరం పట్టణంలో బీజేపీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం ఘనంగా జరిగింది.ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎం మాధవ్, అరకు మాజీ పార్లమెంట్ సభ్యురాలు కొత్తపల్లి గీత ముఖ్య అతిథులుగా హాజరై కార్యకర్తల్లో జోష్ నింపారు.2029 లక్ష్యంగా పని చేయండి మాధవ్‌సమావేశంలో మాట్లాడిన రాష్ట్ర అధ్యక్షుడు పివియన్ మాధవ్ గారు "2029 ఎన్నికల్లో పోలవరం జిల్లాలో ఖచ్చితంగా కాషాయ జెండా ఎగరవేస్తాం. అందుకు ఇప్పటి నుంచే బూత్ స్థాయి నుంచి కష్టపడాలి" అని పిలుపునిచ్చారు.గిరిజన ప్రాంతాల్లో జీవనోపాధి కోసం జిడుగు చెట్ల సాగును విస్తృతంగా చేపట్టాలని సూచించారు. "జిడుగు చెట్లు పెంచితే గిరిజనులకు శాశ్వత ఆదాయ మార్గం ఏర్పడుతుంది" అన్నారు.కూటమి ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి'గత నాలుగు రోజుల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ పోలవరం జిల్లాలో పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారని తెలిపారు. "కూటమి ప్రభుత్వం పోలవరం జిల్లాను అద్భుతంగా అభివృద్ధి చేస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గిరిజన సంక్షేమం సాధిస్తాం" అని భరోసా ఇచ్చారు.పార్టీని బలోపేతం చేయాలి కొత్తపల్లి గీత'మాజీ ఎంపీ కొత్తపల్లి గీత మాట్లాడుతూ మహిళా సాధికారత, గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో బిజెపి ప్రభుత్వం ముందుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలవరం జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు బల్లికొండలు దొర.రాష్ట్ర కార్యదర్శి స్వప్న కుమారి, మాజీ ఎమ్మెల్యేలు, వివిధ మోర్చాల రాష్ట్ర నాయకులు, సోషల్ మీడియా కన్వీనర్ వంగూరి చక్రవర్తి, జిల్లా వివిధ మోర్చా రాష్ట్ర నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

లీగల్ నోటీసులతో సరి

హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మధ్య సాగుతున్న ప్రత్యక్ష పోరు సరికొత్త మలుపులు తిరుగుతోంది. ఇంటర్మీడియట్ మార్కుల వివాదంతో ముడిపడిన గ్లోబ్ ఎరీనా సంస్థ కేటీఆర్‌దేనని, అది ఆయన బినామీ కంపెనీ అని సీఎం రేవంత్ రెడ్డి చేసిన సంచలన ఆరోపణలపై కేటీఆర్ మరోసారి లీగల్ నోటీసు అస్త్రాన్ని ప్రయోగించారు. 48 గంటల్లో బేషరతుగా క్షమాపణ చెప్పకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. అయితే, రేవంత్ రెడ్డి విసురుతున్న తీవ్రమైన రాజకీయ ఆరోపణలను కేటీఆర్ మైదానంలో రాజకీయంగా తిప్పికొట్టకుండా, పదే పదే న్యాయస్థానాలు, లీగల్ నోటీసుల వెనుక దాక్కుంటున్నారనే చర్చ తెలంగాణ రాజకీయ వర్గాల్లో తీవ్రంగా సాగుతోంది.గతాన్ని పరిశీలిస్తే కేటీఆర్ ఈ తరహా లీగల్ రూట్‌ను ఎంచుకోవడం ఇదే మొదటి సారి కాదు. గతంలో పీసీసీ చీఫ్‌గా ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి వైట్ ఛాలెంజ్ విసిరినప్పుడు , డ్రగ్స్ వ్యవహారంలో కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకున్నప్పుడు కూడా ఆయన రాజకీయ సభల్లో రేవంత్‌ను గట్టిగా దెబ్బతీయడం కంటే కోర్టుల్లో కేసులు వేయడానికే ప్రాధాన్యత ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్ వివాదం, బావమరిది ఫామ్‌హౌస్ రచ్చ, ఫార్ములా–ఈ రేస్ లీగల్ ప్రాసెస్, ఫోన్ ట్యాపింగ్ ఆరోపణల సమయంలోనూ పదుల సంఖ్యలో నాయకులకు లీగల్ నోటీసులు పంపారు. ఒక నాయకుడిగా తన ఇమేజ్‌ను కాపాడుకోవడానికి ఇది చట్టపరంగా సరైన మార్గమే అయినప్పటికీ, ప్రజాక్షేత్రంలో మాత్రం ఇది ఒక రకమైన రక్షణాత్మక శైలి గా కనిపిస్తోంది.రాజకీయాల్లో ఆరోపణలు వచ్చినప్పుడు ప్రజా క్షేత్రంలోనే వాటిని ఖండించాలి. రేవంత్ రెడ్డి ప్రజాదరణ పొందిన మాస్ లీడర్ శైలిలో ఘాటైన భాషతో, మీడియా వేదికలపై బహిరంగ దాడి చేస్తుంటే, కేటీఆర్ కూడా తన పద్ధతిలో కౌంటర్ ఇస్తున్నపటికీ అదనంగా కార్పొరేట్ పద్ధతిలో లీగల్ నోటీసుల కాగితాలను ముందుకు తెస్తున్నారు. రేవంత్ చేసే ప్రతి ఆరోపణకు మైక్ ముందుకు వచ్చి గంటల తరబడి ఆధారాలతో కౌంటర్ ఇవ్వకుండా, కేవలం లీగల్ టీమ్‌తో నోటీసులు పంపడం వల్ల.. కేటీఆర్ దగ్గర రాజకీయంగా రేవంత్‌ను ఢీకొట్టే కంటెంట్ లేదా పవర్ లేదా అనే సందేహం సామాన్య ప్రజల్లోకి వెళ్తోంది. ప్రజాస్వామ్యంలో కోర్టు నోటీసుల కంటే ప్రజా కోర్టులోనే నిజానిజాలు తేలాలనేది మెజారిటీ ఓటర్ల భావన. ఈ లీగల్ నోటీసుల స్ట్రాటజీ వల్ల రేవంత్ రెడ్డికి రాజకీయంగా మరింత మేలు జరుగుతోందనేది రాజకీయ విశ్లేషకుల అంచనా. కేటీఆర్ నోటీస్ ఇవ్వగానే.. నేను దేనికైనా సిద్ధం, విచారణ జరిపిస్తాం అని రేవంత్ రెడ్డి ఆ ఆరోపణలను మరింత గట్టిగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ఫలితంగా, గ్లోబ్‌ఎరీనా లేదా ఇతర ఆరోపణలు మీడియాలో రోజుల తరబడి నానుతూ, కేటీఆర్‌కు ప్రతికూల ప్రచారంగా మారుతున్నాయి. ఒక రకంగా కేటీఆర్ పంపే నోటీసులే రేవంత్ రెడ్డి ఆరోపణలకు మరింత పబ్లిసిటీ తెచ్చిపెడుతున్నాయనే సత్యాన్ని బీఆర్ఎస్ వ్యూహకర్తలు గుర్తించలేకపోతున్నారనే విమర్శలు ఉన్నాయి.మాజీ మంత్రిగా, ఒక సమర్థవంతమైన పాలకుడిగా ఐటీ రంగాన్ని నడిపిన కేటీఆర్.. చట్టపరమైన ప్రక్రియల ద్వారా తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలనుకోవడం సాంకేతికంగా సరికావచ్చు. కానీ, తెలంగాణ వంటి హై-ఓల్టేజ్ రాజకీయాలు నడిచే రాష్ట్రంలో కార్పొరేట్ తరహా లీగల్ బెదిరింపులు పాలిటిక్స్‌లో పనిచేయవు. శత్రువు విసిరిన బాణాన్ని చట్టంతో కాకుండా, అంతకంటే పవర్ ఫుల్ పొలిటికల్ అస్త్రంతో తిప్పికొట్టినప్పుడే కేడర్‌లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. రేవంత్ రెడ్డి లేవనెత్తుతున్న ప్రతి అంశంపై సభలు, సమావేశాలు పెట్టి ఆధారాలతో ప్రజాక్షేత్రంలోనే ఎండగట్టకపోతే.. ఆయనకు రాజకీయంగా రేవంత్‌ను ఎదుర్కొనే సత్తా తగ్గుతోందనే ప్రచారం నిజమేనని ప్రజలు నమ్మే ప్రమాదం ఉందని ఎక్కువ మంది భావిస్తున్నారు.

కూటమి ప్రభుత్వంలో ప్రజల ముంగిట రెండేళ్ల సుపరిపాలన

- ఇంటింటికి సంక్షేమం,అభివృద్ధి

తుగ్గలి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నందు ఏర్పడిన కూటమి ప్రభుత్వం ద్వారా ఇంటింటికి సంక్షేమం మరియు అభివృద్ధిని అందజేసి సుపరిపాలనను అందించారని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియజేశారు.పత్తికొండ శాసనసభ్యులు కేఈ శాంబాబు ఆదేశాల మేరకు తుగ్గలి మండల పరిధిలోని గల పగిడిరాయి కొత్తూరు గ్రామం నందు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు పగిడిరాయి కొత్తూరు గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి రెండు సంవత్సరాల పాలనలో కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిలను వారు కరపత్రాలు అందజేసి ప్రజలలోకి తీసుకువెళ్లారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చిందని వారు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడు,క్లస్టర్ ఇంచార్జ్ మసాలా శ్రీను,మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు,ఉపాధ్యక్షుడు వెంకటరాముడు చౌదరి,మాజీ ఎంపీపీ కొమ్ము వెంకటేష్,టిడిపి నాయకులు చక్రపాణి,శివరాముడు,సంఘాల కృష్ణ,తిమ్మప్ప, నాగార్జున సీనియర్ మేట్ చంద్రమోహన్ తదితర టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని గల బొందిమడుగుల గ్రామం నందు తెలుగుదేశం పార్టీ ఆరవ యూనిట్ క్లస్టర్ ఇంచార్జ్ ప్రతాప్ యాదవ్, సొసైటీ డైరెక్టర్ మోహన్, బూత్ ఇన్చార్జ్ వీరేంద్ర,నరేష్,మాబు తదితర టిడిపి నాయకులు గ్రామంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందజేసి కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి లబ్ధిదారులకు వారు వివరించారు. పభుత్వం ప్రతి గడపకు అందజేసిందని వారు ప్రజలకు తెలియజేశారు.

'ఆమె'కు అండగా జీఆర్‌సీలు!

హైదరాబాద్ : రాష్ట్రంలో ఏదో ఒక చోట చిన్నారులు, మహిళలపై దారుణాలు, గృహహింస, పని ప్రదేశాల్లో వేధింపులు వంటి జరుగుతూనే ఉన్నాయి. వీటిని కట్టడి చేసేందుకు రాష్ట్రంలో జెండర్ రిసోర్స్ సెంటర్ల(జీఆర్‌సీల)ను ఏర్పాటు చేయనున్నారు. పట్టణాల్లోనే కాదు... గ్రామీణ ప్రాంతాల్లోనూ ఏ ఒక్కరికి ఆపద వచ్చినా... జీఆర్‌సీ సభ్యులంతా తామున్నామనే భరోసా కల్పిస్తూ అండగా నిలవనున్నారు. బాధితురాలికి రక్షణ కల్పించడంతోపాటు చట్టప్రకారం న్యాయం దక్కేలా అవసరమైన మార్గదర్శనం చేస్తారు. ఆపద సమయంలో ఎక్కడికి వెళ్లాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నవారికి అన్నీ తామై వ్యవహరించి.. భరోసా కల్పించనున్నారు. వేధింపులు, గృహ హింస వంటి ఘటనల్లో బాధితులకు సహాయం చేసేందుకు భరోసా, సఖి వంటి ప్రభుత్వ విభాగాలు ఉన్నప్పటికీ మారుమూల గ్రామీణ ప్రాంత ప్రజలకు అవసరమైన సహాయం అందడం లేదన్న అపవాదు ఉంది. ఈ నేపథ్యంలోనే గ్రామాల్లోని ప్రతి మహిళకు తామున్నామనే భరోసా కల్పించే విధంగా జీఆర్‌సీ సభ్యులు పని చేయనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 553 జీఆర్‌సీల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయగా... 143 కేంద్రాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించింది. ఒక్కో కేంద్రం నిర్వహణకు ప్రతి మూడేళ్లకు ఒక సారి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించనుంది. వీటితోపాటు సీఎస్ఆర్ నిధులు, ఇతర విరాళాలతో జీఆర్‌సీ కేంద్రాలు నిర్వహించనున్నారు. కేవలం లింగ వివక్షకే పరిమితం కాకుండా మహిళా భద్రత, ఉపాధి, ఆర్థిక సాధికారతకోసం జీఆర్‌సీలు పని చేయనున్నాయి.సెర్ప్, మెప్మా, మహిళా శిశు సంక్షేమ, పోలీస్ శాఖలతో జీఆర్‌సీ సభ్యులు సమన్వయం చేసుకుని పనిచేస్తారు. జిల్లా కేంద్రం, మండలాలు, గ్రామీణ ప్రాంతాలు, మారుమూల ప్రాంతాలు, తండాలు... ఇలా ఎక్కడికక్కడ మహిళలు, యువతులు ఎదుర్కొనే సమస్యలు వేర్వేరుగా ఉంటాయి. అయితే... బాధితులు తమను ఆశ్రయించినప్పుడు ఏయే అంశాలపై వివరాలు సేకరించాలి? సమస్య పరిష్కారానికి ఎవరి దృష్టికి తీసుకెళ్లాలి? అనే దానిపై జీఆర్‌పీ సభ్యులకు జిల్లాల వారీగా శిక్షణ ప్రారంభమైంది. ఏ సమస్యను ఏ ప్రభుత్వ విభాగం దృష్టికి తీసుకెళ్లాలి? తండాలు, గ్రామాల్లో స్థానిక పెద్దల ప్రమేయం, పాత్ర సమస్య పరిష్కారంలో ఎంత వరకు ఉంటుంది? అనే అంశాలపైనా జీఆర్‌పీ సభ్యులకు శిక్షణ ఇస్తున్నారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే డేటా ప్రకారం తెలంగాణలో పెళ్లి అయిన మహిళల్లో 37.2శాతం మంది గృహహింసను ఎదుర్కొంటున్నారు. ఈ సర్వే ప్రకారం దక్షిణాది రాష్ట్రాల్లో గృహహింస కేసులు తెలంగాణలోనే అత్యధికంగా నమోదు అవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి మరీ తీవ్రంగా ఉంది. నివేదిక ప్రకారం గ్రామీణ మహిళల్లో 33శాతం మంది గృహహింస ఎదుర్కొంటున్నారు.

పొగాకు రైతుల నిరసన కార్యక్రమం

రైతు సంఘాల నాయకులతో సమావేశం

నిర్వహించిన జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు

ప్రకాశం జిల్లా : పొగాకు రైతులు చేపట్టనున్న నిరసన కార్యక్రమం నేపథ్యంలో, జిల్లా పోలీస్ క్యాంపు కార్యాలయంలో రైతు సంఘాల నాయకులతో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మరియు పోలీసు అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, శాంతియుతంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేసేందుకు ప్రతి ఒక్కరికీ హక్కు ఉన్నప్పటికీ, నేషనల్ హై రోడ్డు దిగ్బంధం చేయడం, ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగించడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కార్యక్రమాలకు పోలీసు శాఖ నుంచి ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు.రైతుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లే ప్రక్రియలో పోలీసు శాఖ అవసరమైన సహకారం అందిస్తుందని తెలిపారు. నిరసన కార్యక్రమంలో పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని, అసాంఘిక శక్తులు చొరబడే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని రైతు సంఘాల నాయకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అలాగే, జాతీయ రహదారులు దిగ్బంధం చేయకుండా, సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ పద్ధతుల్లో తమ నిరసనను వ్యక్తం చేయాలని సూచించారు. ప్రస్తుతం సెక్షన్?30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున, శాంతియుతంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. దీనికి స్పందించిన రైతు సంఘాల నాయకులు, శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా, పోలీసు శాఖ సూచనలను పాటిస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.

మండలి రేసులో ఆ నలుగురు

విజయవాడ : ఆంధ్రప్రదేశ్‌లోఖాళీగా ఉన్న గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాల భర్తీపై అధికార కూటమి ప్రభుత్వం కసరత్తును అత్యంత ముమ్మరం చేసింది. రాష్ట్ర శాసనమండలిలో ఖాళీ అవుతున్న ఈ నామినేటెడ్ స్థానాలను భర్తీ చేసేందుకు వీలుగా ప్రభుత్వ పెద్దలు ఇప్పటికే అర్హులైన అభ్యర్థుల పేర్లపై సుదీర్ఘంగా చర్చలు జరుపుతున్నారు. సుదీర్ఘ కాలంగా పార్టీకి నమ్మకంగా సేవలు అందిస్తూ, గత ఎన్నికల్లో రాజకీయ సమీకరణాల వల్ల అవకాశాలు కోల్పోయిన సీనియర్ నాయకులతో కూడిన తుది జాబితాను సిద్ధం చేసే పనిలో టీడీపీ అధిష్టానం నిమగ్నమైంది.ప్రస్తుతం ఈ ఎమ్మెల్సీ రేసులో తెలుగుదేశం పార్టీ కి చెందిన పలువురు హేమాహేమీల పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. అందులో ముఖ్యంగా టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి వర్ల రామయ్య, రాయలసీమకు చెందిన సీనియర్ నేత, కడప జిల్లా అధ్యక్షుడు రెడ్డప్పగారి శ్రీనివాసులురెడ్డి, కొమ్మాలపాటి శ్రీధర్, మరియు కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి పేర్లు ప్రధానంగా ప్రచారంలో ఉన్నాయి. గతంలో రాజ్యసభ స్థానాలను ఆశించి భంగపడిన వర్ల రామయ్య వంటి నేతలకు ఈసారి ఖచ్చితంగా అవకాశం కల్పించి శాసనమండలికి పంపాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు సమాచారం.వీరితో పాటు మాజీ ఎమ్మెల్యేలు వంగవీటి రాధాకృష్ణ, దేవినేని ఉమామహేశ్వరరావు పిఠాపురం వర్మ కూడా రేసులో నిలిచారు. శాసనమండలిలో డిప్యూటీ ఛైర్మన్ మేయానా జాకియా ఖానం, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ పండుల రవీంద్రబాబుల పదవీకాలం ముగియడంతో ఏర్పడిన ఈ ఖాళీలను భర్తీ చేయడం ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి ప్రతిష్ఠాత్మకంగా మారింది. ఒకవైపు సామాజిక సమీకరణాల లెక్కలు చూస్తూనే, మరోవైపు ప్రాంతీయ సమతుల్యత దెబ్బతినకుండా ఎంపిక ప్రక్రియను నిర్వహిస్తున్నారు.ముఖ్యంగా దళిత, బీసీ మరియు మైనారిటీ సామాజిక వర్గాలకు ఈ పదవుల్లో సముచిత స్థానం కల్పించే దిశగా కసరత్తు సాగుతోంది. గవర్నర్ కోటా కింద భర్తీ చేసే ఈ అత్యున్నత స్థానాలకు సంబంధించిన అధికారిక ప్రకటన నేడు రాజ్‌భవన్ నుండి వెలువడే అవకాశం ఉందని విశ్వసనీయ సమాచారం అందుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర మంత్రివర్గం సిఫారసు చేసిన అభ్యర్థుల జాబితాకు గవర్నర్ ఆమోద ముద్ర వేసిన వెంటనే అధికారిక నోటిఫికేషన్ విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఎవరికి ఏ పదవి దక్కుతుందనే దానిపై అమరావతి రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ క్లైమాక్స్‌కు చేరింది.

వంగవీటి రాధకు క్లియర్

విజయవాడ రాజకీయం ఎప్పుడూ రసవత్తరంగానే ఉంటుంది. ముఖ్యంగా వంగవీటి కుటుంబానికి ఇక్కడ ఉన్న క్రేజ్, ఫాలోయింగ్ ఎలాంటిదో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. గడిచిన ఎన్నికల్లో వంగవీటి రాధాకృష్ణను ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి దింపాలని తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం శతవిధాలా ప్రయత్నించింది. మచిలీపట్నం ఎంపీ సీటుతో పాటు ఇతర అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేసేందుకు పలు ఆకర్షణీయమైన ఆఫ్షన్లను ఇచ్చింది. అయినప్పటికీ, రాధా మాత్రం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం నుంచి మాత్రమే పోటీ చేయడానికి ఆసక్తి చూపించారు. అయితే, అక్కడ అప్పటికే నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యేగా ఉండి.. స్వల్ప తేడాతో ఓడిపోయిన బొండా ఉమామహేశ్వరరావు ఉండటంతో.. పార్టీ ప్రయోజనాల దృష్ట్యా బొండాను కాదనలేక, రాధా సైలెంట్ అయ్యి పోటీకి దూరంగా ఉండిపోయారు.తెలుగుదేశం పార్టీకి, వంగవీటి రాధాకు కాగల కార్యాన్ని ఇప్పుడు బొండా ఉమనే స్వయంగా నెరవేరుస్తున్నారు ఇటీవల గుంటూరు సభ వివాదం, వైఎస్ఆర్‌సీపీ నేతలతో ఒకే వేదికను పంచుకోవడం, నియోజకవర్గంలో తలెత్తిన కొన్ని అంతర్గత వివాదాల కారణంగా బొండా ఉమ గ్రాఫ్ క్రమంగా తగ్గుతోందనే టాక్ వినిపిస్తోంది. అధిష్టానం దృష్టిలో ఆయనపై నమ్మకం సడలడం, వివాదాస్పద అంశాల్లో ఇరుక్కోవడంతో బొండా స్థానం ఇరకాటంలో పడింది. ఏ మాటకు ఆ మాటే చెప్పుకోవాలి.. విజయవాడ సెంట్రల్ పరిధిలో వంగవీటి కుటుంబానికి ఉన్న మాస్ ఇమేజ్, వర్గీకరణలకు అతీతంగా ఉన్న అభిమానం ముందర, రాధా ప్రత్యక్ష బరిలో నిలబడితే ప్రత్యర్థి ఎవరైనా సరే గెలుపు సాధించడం అసాధ్యమనేది బహిరంగ రహస్యమే.ఇన్నాళ్లూ సెంట్రల్ నియోజకవర్గం సీటు విషయంలో బొండా ఉమ అడ్డుగోడగా ఉన్నారని భావించిన వారికి, ఇప్పుడు ఆయన స్వయంకృతాపరాధాలు, మారిన రాజకీయ సమీకరణలు సరికొత్త అవకాశాన్ని ఇస్తున్నట్లు కనిపిస్తోంది. అధిష్టానం కూడా సెంట్రల్‌లో ప్రత్యామ్నాయ నాయకత్వం వైపు లేదా క్లీన్ ఇమేజ్ ఉన్న బలమైన నేత వైపు మొగ్గు చూపే పరిస్థితిని బొండా ఉమనే స్వయంగా కల్పించినట్లయింది. పార్టీ కోసం, నియోజకవర్గంలో మళ్లీ తిరుగులేని ఆధిపత్యం కోసం రాధా లాంటి మాస్ లీడర్‌ను రంగంలోకి దింపితే తిరుగుండదనే భావన టీడీపీ క్యాడర్‌లోనూ వ్యక్తమవుతోంది. రాధా పోటీ చేసేందుకు ఉన్న ఏకైక అడ్డంకి తొలగిపోయినట్లేనని, వచ్చే ఎన్నికలు లేదా పొలిటికల్ రీ-ఆర్గనైజేషన్ నాటికి విజయవాడ సెంట్రల్ నుంచి వంగవీటి రాధాకృష్ణ పోటీకి మార్గం సుగమం అవుతుందని భావిస్తున్నారు.

నిన్న కర్నూలు.. ఇవాళ చిత్తూరు

రాయలసీమలో బంగారు గనులు

తిరుపతి : కర్నూలు జిల్లా జొన్నగిరిలోని బంగారు గనిలో విజయవంతంగా బంగారం ఉత్పత్తి మొదలైంది. దీంతో రాష్ట్రంలో మరో భారీ బంగారు గని అభివృద్ధికి ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది.. చిత్తూరు జిల్లా చిగురుగుంట-బి. సానత్తం బంగారు గనులను దక్కించుకునేందుకు ఏపీ ఖనిజాభివృద్ధి సంస్థ (ఏపీఎండీసీ) ఈ-వేలంలో పాల్గొనేందుకు సిద్ధమైంది. ఈ గనుల్లో సుమారు 22 లక్షల టన్నుల బంగారు ఖనిజ నిల్వలు ఉన్నట్లు అంచనా. మొత్తం 12,500 కిలోల వరకు బంగారం వెలికితీసే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ గనులను నేరుగా ఏపీఎండీసీకి రిజర్వ్ చేయాలని కేంద్రాన్ని కోరేందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రయత్నాలు ప్రారంభించింది. కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇస్తే.. ఏపీకి ఆర్థికంగా భారీగా స్థాయిలో మేలు జరిగే అవకాశాల ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.చిగురుగుంట-బి సానత్తంలో 22లక్షల టన్నుల బంగారు ఖనిజ నిల్వలున్నట్లు అధికారులు గుర్తించారు. టన్ను ఖనిజాన్ని తవ్వితీసి శుద్ధి చేస్తే సగటున 5.64గ్రాముల బంగారం వస్తుందని అంచనా వేశారు. దీంతో ఈ గని నుంచి 12,500 కిలోల బంగారాన్ని వెలికితీయొచ్చునని అధికారులు భావిస్తున్నారు ఇక్కడ గతంలో భారత్ గోల్డ్ మైన్స్ ఆధ్వర్యంలో తవ్వకాలు జరిగాయి. 2001 సంవత్సరంలో తవ్వకాలను నిలిపివేశారు. 2018లో నిర్వహించిన ఈ-వేలంలో జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ (ఎన్ ఎండీసీ) వీటిని దక్కించుకుంది. అయితే, కొన్ని ఇబ్బందల వల్ల లీజును వదలుకుంది. ప్రస్తుతం ఇక్కడి గనులకు టెండర్లు పిలిచారు. దీంతో ఏపీ ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఈ గనుల లీజును ఏపీఎండీసీ దక్కించుకొని బంగారం వెలికితీయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈనెలాఖరు వరకు బిడ్ల దాఖలుకు అవకాశం ఉండగా.. ఈ-వేలంలో పాల్గొనేందుకు ఏపీఎండీసీ సిద్ధమైంది.బంగారం, బొగ్గు, బాక్సైట్ వంటి మేజర్ మినరల్స్ ను వేలం ద్వారా కేటాయిస్తున్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైనా వేలంలో పాల్గొని లీజులు పొందాల్సిందే. అయితే, ఇటీవల తెలంగాణ రాష్ట్రంలోని రెండు బొగ్గు బ్లాక్ లకు వేలం లేకుండా సింగరేణికి నేరుగా రిజర్వు చేశారు. ఒడిశాలోనూ ఓ బాక్సైట్ లీజును ఒడిశా ఖనిజాభివృద్ధి సంస్థకు కేటాయించారు. దీంతో చిగురుగుంట -బి సానత్తం గనులను వేలం లేకుండా ఏపీఎండీసీకి రిజర్వ్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధమవుతోంది. కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇస్తే ఇక్కడి మైన్స్ ద్వారా ఏపీఎండీసీకి ఆర్థికంగా మేలు జరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

జెన్ జీ దిశగా జగన్ పార్టీ వ్యూహాలు

విజయవాడ : జెన్ జీ పోరాటాలతో ప్రధాన్ రాజీనామా చేయడంతో అదే వ్యూహాన్ని ఆంధ్రప్రదేశ్‌లో పునరావృతం చేసేందుకు ప్రతిపక్ష వైసీపీ ప్రయత్నాలు ప్రారంభించింది. ఏపీ మెగా డీఎస్సీ నిర్వహణపై గతంలో చేసిన అక్రమాల ఆరోపణలనే మళ్లీ తెరపైకి తెస్తూ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలనే డిమాండ్‌ను వినిపిస్తోంది. పూర్తి పరీక్ష ప్రక్రియ ఆన్‌లైన్ విధానంలో పారదర్శకంగా జరిగిందని ప్రభుత్వం స్పష్టం చేస్తున్నప్పటికీ, పేపర్ లీకేజీలు జరిగాయంటూ వైసీపీ నాయకులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.డీఎస్సీ ప్రక్రియలో అక్రమాలు జరిగాయంటూ వేసిన పిటిషన్లలో న్యాయస్థానానికి కనీస ఆధారాలు కూడా సమర్పించలేక పిటిషనర్లు తమ దరఖాస్తులను ఉపసంహరించుకోవాల్సి వచ్చింది. అయినప్పటికీ, జాతీయ స్థాయిలో నీట్ , ఇతర పరీక్షల వివాదాల ద్వారా పెల్లుబుకిన యువత ఆందోళనల తరహాలోనే, ఏపీలోనూ జెన్ జీ, నిరుద్యోగ యువతను ఏకం చేసి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచవచ్చని వైసీపీ వ్యూహరచన చేస్తోంది. సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన తరహా దీక్ష చేస్తే చాలు కదలిక వస్తుందని నమ్ముతున్నారు.వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రంగంలోకి దిగి ఆమరణదీక్షకు కూర్చోవాలంటూ ఆ పార్టీ అంతర్గత వర్గాలు సలహాలు ఇస్తున్నట్లు తెలుస్తోంది. డీఎస్సీలో ఉద్యోగాలు రాని లక్షలాది మంది దరఖాస్తుదారులు, వారి కుటుంబాలు ఈ దీక్షకు మద్దతుగా కదిలివస్తే, అది రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా మారుతుందని పార్టీ అంచనా వేస్తోంది. కేడర్‌లో కొత్త ఉత్సాహం నింపడానికి , ప్రతిపక్షంగా నిలబడటానికి ఇలాంటి ప్రత్యక్ష పోరాటమే ఏకైక మార్గమని భావిస్తున్నారు. గతంలో తాము కాక్రోచ్‌లమని జగన్ ప్రకటించుకున్నారు. కానీ కాక్రోచ్‌లకు మద్దతు ప్రకటించలేదు. కనీసం వారి తరహాలో దీక్ష అయినా చేయాలని పార్టీ నేతలు కోరుకుంటున్నారు. ఆన్‌లైన్ పరీక్షల పారదర్శకతపై న్యాయపరంగా , సాంకేతిక ంగా బలమైన ఆధారాలు లేకపోయినా నిరుద్యోగ సమస్యను రాజకీయ అస్త్రంగా మలచుకోవాలనే వైసీపీ ఆకాంక్ష స్పష్టంగా కనిపిస్తోంది. మరి పార్టీ నేతల సలహాల మేరకు జగన్ ఆమరణదీక్ష అనే రిస్క్‌తో కూడిన నిర్ణయాన్ని తీసుకుని ధైర్యం చూపుతారా, లేక యథావిధిగా మీడియా ప్రకటనలు, ప్రెస్ మీట్లకే పరిమితమవుతారా అనేది రానున్న రోజుల్లో తేలనుంది.

ఢిల్లీ పర్యటనపై జగన్ మైండ్ గేమ్

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేయబోతున్నట్లుగా ప్రచారం జరుగుతున్న ఢిల్లీ పర్యటన , ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాల అపాయింట్‌మెంట్‌లు ఎప్పుడూ అత్యంత ఆసక్తికరమైన రాజకీయ చర్చలకు దారితీస్తున్నాయి. ఇంత వరకూ అపాయింట్ మెంట్ ఖరారైనట్లుగా స్పష్టత లేదు కానీ.. భేటీ ఉంటుందని వైఎస్ఆర్‌సీపీ వర్గాలంటున్నాయి. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా.. కేంద్ర పెద్దలకు తమపైనే ప్రత్యేక అభిమానం ఉందనే సంకేతాలను కేడర్‌లోకి పంపడంలో వైఎస్సార్‌సీపీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ వస్తోంది. క్షేత్రస్థాయి ప్రచారంలో టీడీపీ, జనసేనలతో బీజేపీ, కేవలం ఎన్నికల పొత్తు మాత్రమే పెట్టుకుంది, కానీ మోదీ-షాలకు జగన్ అంటేనే ప్రత్యేక ఇష్టం అనే భావనను నిలబెట్టే ప్రయత్నం నిరంతరం సాగుతుంటుంది. కూటమి ప్రభుత్వంపై ఫిర్యాదు చేసేందుకు జగన్‌కు మోదీ-షాలు అపాయింట్‌మెంట్ ఇస్తే ఏపీ రాజకీయ సమీకరణాలు ఎలా మారుతాయనేది ఆసక్తికరంగా మారింది.వైఎస్సార్‌సీపీ వ్యూహాన్ని లోతుగా పరిశీలిస్తే.. ఢిల్లీలో కేంద్ర పెద్దల భేటీ లభిస్తే దాన్ని వెంటనే కూటమిపై మైండ్ గేమ్ ఆడేందుకు ఉపయోగించుకుంటుంది. తమ నేతపై కేంద్ర దర్యాప్తు సంస్థల కదలికలు మందగించడానికి, కూటమి ప్రభుత్వం పగటిపూట చేసే విచారణలకు కేంద్రం వద్ద మద్దతు లభించడం లేదని నిరూపించడానికి ఈ అపాయింట్‌మెంట్‌ను ఒక రుజువుగా చూపే అవకాశం ఉంది. జగన్ విజ్ఞప్తులను వినడానికి ప్రధాని లేదా హోంశాఖ మంత్రి సమయం కేటాయిస్తే.. చూశారా! కూటమి ఎన్ని ఆరోపణలు చేసినా కేంద్రం జగన్ మాటకే ప్రాధాన్యం ఇస్తోంది అని క్షేత్రస్థాయిలో జోరుగా ప్రచారం చేసుకోవడం ద్వారా సొంత కేడర్‌లో ధైర్యం నూరిపోసేందుకు వైసీపీకి అవకాశం లభిస్తుంది. ఇక కూటమి పరంగా చూస్తే.. ప్రధాని లేదా హోంశాఖ మంత్రి జగన్‌కు ముఖాముఖి సమయం ఇవ్వడం కూటమి శ్రేణుల్లో సాంకేతికంగా కొంత గందరగోళాన్ని సృష్టించే ముప్పు ఉందనేది కొట్టిపారేయలేని నిజం. ముఖ్యంగా టీడీపీ, జనసేన శ్రేణులు సుదీర్ఘ పోరాటం చేసి సాధించిన చారిత్రాత్మక విజయం తర్వాత, వైసీపీ శ్రేణులకు అంతర్గతంగా పొందే ఒక నైతిక విజయం గా ఇది రూపాంతరం చెందే ప్రమాదం ఉంది. కూటమి ప్రభుత్వం చేపడుతున్న విచారణలు, అరెస్టులపై జగన్ ఇచ్చే వినతిపత్రాలు ఢిల్లీ స్థాయిలో చర్చనీయాంశమైతే, అది కూటమి ఐక్యత , ప్రభుత్వ ఇమేజ్‌పై స్వల్ప ప్రభావం చూపవచ్చనే ఆందోళన స్థానిక నేతల్లో వ్యక్తమవుతుంటుంది. ఢిల్లీ రాజకీయాల యంత్రాంగాన్ని డీకోడ్ చేస్తే.. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ అగ్రనాయకత్వం నరేంద్ర మోదీ, అమిత్ షాలు అంత సులభంగా విపక్షాల ట్రాప్‌లో పడే అవకాశాలు లేవని స్పష్టమవుతోంది. రాజకీయ వ్యూహకర్తగా అమిత్ షా వైఖరి ఎప్పుడూ స్పష్టంగా ఉంటుంది. ప్రాంతీయ పార్టీల అంతర్గత కలహాల్లో దూరి తమ మిత్రపక్షాలకు ఇబ్బంది కలిగించే రాజకీయాలకు వారు దూరంగా ఉంటారు. ప్రస్తుతం ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అత్యంత బలమైన మెజారిటీతో, చంద్రబాబు సీఎంగా, పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎంగా సుస్థిర పాలన అందిస్తోంది. ఇటువంటి సమయంలో కూటమి ఐక్యతకు హాని కలిగించే లేదా మిత్రపక్షాల్లో అనుమానాలు రేకెత్తించే సంకేతాలను అధిష్టానం ఇవ్వాలనుకోదు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక రాష్ట్రానికి చెందిన ప్రధాన ప్రతిపక్ష నాయకుడు లేదా మాజీ ముఖ్యమంత్రి సమయం కోరినప్పుడు, నిబంధనల ప్రకారం లేదా సాధారణ ప్రోటోకాల్ ప్రకారం వినతిపత్రాలు స్వీకరించడం కేంద్ర మంత్రుల విధి. అయితే, దాన్ని ప్రత్యేక రాజకీయ సంబంధంగా చిత్రీకరించే వైసీపీ ప్రయత్నాలను అటు బీజేపీ జాతీయ వర్గాలు కూడా గమనిస్తూనే ఉన్నాయి. అందుకే ఒకవేళ అపాయింట్‌మెంట్ ఇచ్చినప్పటికీ, అది కేవలం ప్రజాస్వామ్యబద్ధమైన వినతుల స్వీకరణకే పరిమితమని, ఎన్డీయే భాగస్వామ్య పక్షాలైన టీడీపీ, జనసేనలకు ఇచ్చే ప్రాధాన్యతలో ఎలాంటి మార్పూ ఉండదని స్పష్టమైన సంకేతాలను బీజేపీ ఇస్తోంది. మోదీ, షాలు ఇచ్చే సాధారణ అపాయింట్‌మెంట్‌ను రాజకీయ ప్రచారానికి వాడుకోవాలని చూసినప్పటికీ, అది కూటమి పునాదులను కదిలించే స్థాయికి వెళ్లకపోవచ్చని భావిస్తున్నారు. చంద్రబాబు రాజకీయ అనుభవం, పవన్ కళ్యాణ్ బీజేపీతో కొనసాగిస్తున్న దృఢమైన బంధం ముందు జగన్ భేటీలు తాత్కాలిక సంచలనాలకే పరిమితమవుతాయి. ఎన్డీయే కూటమి తన పరిపాలనాజెండాతో ముందుకు సాగుతున్నంత కాలం, ఢిల్లీ భేటీల పేరుతో సాగే పొలిటికల్ మైండ్ గేమ్‌లు ఏపీ అసలు రాజకీయ సమీకరణాలను మార్చలేవని ఎక్కువ మంది భావిస్తున్నారు

వైసీపీ సీనియర్లలో అసంతృప్తులు

నెల్లూరు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎటు వెళ్తుందో తెలియడం లేదు. ఆ పార్టీ సీనియర్లలో ఆందోళన అదే. ప్రజా పోరాటాలు చేయడం లేదు. ప్రజా ఆందోళనలు నిర్వహించడం లేదు.. జాతీయస్థాయిలో జరుగుతున్న పెద్ద ఉద్యమాలకు మద్దతు తెలపడం లేదు. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు చుట్టూ వివాదాలు, కేసులు నడుస్తున్నాయి. అలాగని గత ప్రభుత్వ హయాంలో జరిగిన కేసులు కావు. ఇందులో నేరుగా కూటమి ప్రభుత్వం కలుగజేసుకోవడం లేదు. కానీ ఒక్క వైసీపీ నేతపై కేసు నమోదు అవుతుంది. అరెస్టుల పర్వం నడుస్తోంది. దీనిపైనే వైసీపీలో సీనియర్లు ఆందోళన చెందుతున్నారు. వ్యక్తిగత వ్యవహార శైలితో పార్టీని కొంతమంది నేతలు డ్యామేజ్ చేస్తున్నారన్న ఆందోళన వారిలో కనిపిస్తోంది. ఇది పార్టీ పై ప్రతికూలత చూపుతోందన్న ఆవేదన సీనియర్లలో ఉంది. ఇన్ని రోజులు అధినేత జగన్మోహన్ రెడ్డి ఏం చేసినా ఊరుకున్నామని.. ఇకనుంచి ఊరుకోబోమని వారు చెబుతున్నారు. హెచ్చరించినంత పని చేస్తున్నారు.కొద్ది రోజుల కిందట సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. పార్టీలోనే పవర్ఫుల్ నేత ఆయన. మరి ఎందుకు ఆ స్థాయిలో మాట్లాడడం లేదు అని రిపోర్టర్ ప్రశ్నించేసరికి పెద్దిరెడ్డి వింత సమాధానం చెప్పారు. తమ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై ఆవేదనతో సంకేతాలు ఇచ్చారు. రాజకీయాల్లో హుందాతనం ఉండాలని.. తాను అటువంటిదే కోరుకుంటానని.. తమ పార్టీ నేత అంబటి రాంబాబు లా మాట్లాడను అంటూ చురకలు అంటించారు. అయితే అది అంబటి రాంబాబు నువ్వు ఉద్దేశించింది కాదు. తెర వెనుక జగన్ వైఖరిని తప్పు పట్టడమే దాని ముఖ్య ఉద్దేశం. ఒక్క పెద్దిరెడ్డి మాత్రమే కాదు బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు లాంటి సీనియర్ నేతలు వైసీపీలో అనవ సర వ్యాఖ్యలు చేసే నాయకుల వైఖరిని తప్పుపడుతున్నట్లు తెలుస్తోంది.మొన్నటి వరకు కూటమి ప్రభుత్వం పాత కేసులను తెరపైకి తెచ్చి వెంటాడింది అని వైసిపి ఆరోపించింది. కానీ ఇప్పుడు ఒక్కో నేత అరెస్టు తీరు చూస్తే మాత్రం భిన్నంగా ఉంది. కేసులు నమోదు కావడం వెనుక చూస్తుంటే వ్యక్తిగత వ్యవహార శైలి కనిపిస్తోంది. మాజీ మంత్రి అప్పలరాజు వ్యవహరించిన తీరుతో ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యాయి. తన కుమారుడు బైక్ రైటింగ్ కారణంగా ఓ మనిషి ప్రమాదానికి గురయ్యారు. కానీ అది తన కొడుకు మెడకు చుట్టుకోకుండా మరో వ్యక్తిని బలిపశువు చేయడానికి చూశారు. దానిని కూడా సక్రమంగా హ్యాండిల్ చేయలేక పోయారు. చివరకు ఆయన అరెస్టు కూడా జరిగిపోయింది. పార్టీకి డ్యామేజ్ మిగిల్చింది. తమ్మినేని సీతారాం గురించి అయితే చెప్పనవసరం లేదు. స్పీకర్ గా ఉంటూనే ఒక భూమి యజమాని బతికుండగానే ఆయన వారసుల పేరుతో నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి.. తన కుమారుడి పేరుతో నాలుగు కోట్ల విలువైన భూమిని రాయించుకున్నారు.. సామాన్యులు సైతం దీనిని తప్పుపడుతున్నారు.తాజాగామాజీ మంత్రి జోగి రమేష్ ఫ్యామిలీ కేసుల బారిన పడింది. జోగి రమేష్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులు 11 మందిపై కోడలు మేఘన పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదనపు కట్నం, గృహహింస, హత్యాయత్నం వంటి ఆరోపణలు చేస్తూ ఆ ఫిర్యాదుల్లో పేర్కొన్నారు. దీంతో జోగి రమేష్ ఫ్యామిలీ కేసుల బారిన పడింది. వీటిని రాజకీయ కక్ష్యలో చూపించే ప్రయత్నం జరుగుతోంది. కానీ ఇది వ్యక్తిగత కేసులు అన్నది ప్రజలకు తెలుసు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రజా పోరాటాలు చెయ్యకపోగా ఇలా వ్యక్తిగత వైఖరితో పార్టీని డ్యామేజ్ చేస్తు న్నారు అనేది సీనియర్ల అభిప్రాయం. అంతకుమించి జగన్ వారిని వెనుకేసుకు రావడం పై కూడా పార్టీలో భిన్న స్వరం వినిపిస్తోంది. ఇక తేల్చుకోవాల్సింది జగన్మోహన్ రెడ్డి మాత్రమే.

బాధ్యతలు తీసుకుంటామంటున్న 36 వేల మంది

జనసేనలో సునామీ దరఖాస్తులు

కాకినాడ : ఆంధ్రప్రదేశ్ రాజకీయంలో జనసేనాని, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తన శైలిని వేగంగా మార్చుకుంటూ పరిపూర్ణ రాజకీయ నాయకుడిగా రూపాంతరం చెందుతున్నారు. గతంలో కేవలం ఎన్నికల సమయానికే పరిమితమవుతారనే విమర్శలకు చెక్ పెడుతూ, లభించిన అధికారాన్ని పార్టీ క్షేత్రస్థాయి విస్తరణకు అత్యంత వ్యూహాత్మకంగా వాడుకుంటున్నారు. అధికారంలో భాగస్వామిగా ఉన్న సమయాన్నే పార్టీని కేడర్ బేస్డ్ వ్యవస్థగా మార్చేందుకు ఆయన వేస్తున్న అడుగులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అందులో భాగమే రాష్ట్రవ్యాప్తంగా వివిధ స్థాయిల నాయకత్వ బాధ్యతల కోసం జనసైనికులు, వీరమహిళలు, క్రియాశీలక కార్యకర్తల నుంచి ఆహ్వానించిన దరఖాస్తుల ప్రక్రియ. ఏకంగా 36,000కు పైగా అప్లికేషన్లు వెల్లువెత్తడం జనసేన పార్టీ పెరుగుతున్న రాజకీయ గ్రాఫ్‌కు నిదర్శనంగా మారింది.ఈ భారీ స్పందన నుంచి కేవలం గుడ్డిగా నియామకాలు చేయకుండా, వడపోత ద్వారా నిఖార్సైన, సిద్ధాంత ప్రాతిపదికన పనిచేసే సైనికులను ఎంపిక చేసే పనిలో పవన్ పడ్డారు. పంచాయతీ నుంచి అసెంబ్లీ నియోజకవర్గాల స్థాయి వరకు బలమైన కమిటీలను నిర్మించడం ద్వారా, స్థానిక సంస్థల ఎన్నికల నాటికి గ్రామీణ స్థాయిలో జనసేనకు తిరుగులేని పునాది వేయడమే ఆయన ప్రధాన లక్ష్యం. డిప్యూటీ సీఎంగా గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ వంటి కీలక శాఖలు తన వద్దే ఉండటం పవన్‌కు మరో పెద్ద ప్లస్ పాయింట్. పాలనలో తన ముద్ర వేస్తూనే, కేడర్‌కు పనులు చేసిపెట్టే అవకాశాన్ని ఆయన సమర్థవంతంగా వినియోగించుకుంటున్నారు.కూటమిలో ప్రస్తుతం తక్కువ సీట్లతో చిన్న భాగస్వామిగా ఉన్నప్పటికీ, భవిష్యత్తులో తన వాటాను సమానంగా లేదా అంతకంటే ఎక్కువ స్థాయిలో క్లెయిమ్ చేసేందుకు పవన్ నిరంతరం శ్రమిస్తున్నారు. ఓటు బ్యాంకు మార్పిడిని ఎన్నికల్లో నిరూపించిన ఆయన, ఇప్పుడు సంస్థాగత బలం ద్వారా కూటమిలోనే అత్యంత డిమాండింగ్ ఫోర్స్‌గా మారాలని చూస్తున్నారు. రాజకీయంలో ఏ పార్టీ కూడా శాశ్వతంగా రెండో స్థానంలో ఉండటానికి ఇష్టపడదు. పవన్ కళ్యాణ్ సుదూర వ్యూహం కూడా జనసేనను ఏపీలో ప్రధాన రాజకీయ శక్తిగా నిలబెట్టడమే అనడంలో ఎలాంటి సందేహం లేదు. జనసేన పుంజుకుంటున్న ఈ వేగం అంతిమంగా మిత్రపక్షమైన తెలుగుదేశం పార్టీకి సాంకేతికంగా పెద్ద సవాలుగానే మారే అవకాశముంది. దశాబ్దాలుగా బలమైన గ్రాస్‌రూట్ నెట్‌వర్క్ ఉన్న టీడీపీకి, అదే క్షేత్రస్థాయిలో జనసేన పోటీదారుగా మారడం భవిష్యత్ ఎన్నికల్లో సీట్ల పంపిణీపై తీవ్ర ప్రభావం చూపుతుంది.

గతంలో టీడీపీకి ఏకపక్షంగా ఉన్న కొన్ని వర్గాల ఓటు బ్యాంకు, ఇప్పుడు జనసేన వైపు బలంగా మొగ్గుతుండటం మేజర్ పార్టీగా ఉన్న టీడీపీకి అంతర్గతంగా కొంత ఆందోళన కలిగించే అంశమే.ఈ రాజకీయ పరిణామాలకు టీడీపీ కూడా ఊరికే ప్రేక్షకపాత్ర వహించే అవకాశం లేదు. పవన్ కళ్యాణ్ అడుగులకు చెక్ పెట్టడానికి లేదా తమ ఆధిపత్యాన్ని కాపాడుకోవడానికి చంద్రబాబు నాయుడు తనదైన రీతిలో వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఒకవైపు కూటమి ధర్మాన్ని పాటిస్తూనే, మరోవైపు తమ శ్రేణులను కాపాడుకునేందుకు సభ్యత్వ నమోదు, నియోజకవర్గ స్థాయి ఇన్చార్జుల మార్పులు, కార్యకర్తలకు ప్రభుత్వ పథకాల నామినేటెడ్ పదవుల కేటాయింపు వంటి చర్యలను టీడీపీ వేగవంతం చేస్తోంది. జనసేన ఎంతగా బలపడినా, కూటమిలో పెద్దన్న పాత్ర ఎప్పటికీ తమదేనని నిరూపించేలా పాలనాపరమైన మైలేజీని క్రెడిట్ చేసుకునే పనిలో పచ్చజెండా ఉంది.కూటమి ఐక్యత పైన కనిపిస్తున్నప్పటికీ.. లోపల మాత్రం టీడీపీ, జనసేనల మధ్య సంస్థాగత బలాన్ని పెంచుకునే రహస్య పోటీ అత్యంత ఆసక్తికరంగా సాగుతోంది.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు

నరసరావుపేట : పల్నాడు జిల్లా కోటప్పకొండ పరిసర ప్రాంతంలోని గోనెపూడి కొండ ప్రాంతంలో అటవీశాఖ ఆధ్వర్యంలో మంగళవారం సీడ్ బాల్స్ డిస్పర్సల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా డ్రోన్ సాంకేతికత ద్వారా కొండ ప్రాంతంలో సీడ్ బాల్స్‌ను వెదజల్లడంతో పాటు మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రకృతి మనిషికి గాలి, నీరు, వర్షం, ఎండ, పండ్లు, ఆహారం వంటి అనేక వరాలను అందిస్తోందని, కానీ మనిషి మాత్రం చెట్లను నరికి కొండలను ధ్వంసం చేస్తూ పర్యావరణ సమతుల్యతను దెబ్బతీస్తున్నాడని అన్నారు. పర్యావరణ మార్పుల ప్రభావంగా ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడి వర్షపాతం అస్థిరంగా మారుతోందని, అందువల్ల ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. మన పండుగలు, సంస్కృతి అన్నీ ప్రకృతితో ముడిపడి ఉన్నాయని, ప్రకృతిని కాపాడుకోవడం అంటే భవిష్యత్ తరాలను రక్షించడమేనని పేర్కొన్నారు. మనం నాటిన మర్రిచెట్టు భవిష్యత్తులో భారీ వృక్షంగా ఎదిగి తరతరాలకు నీడనిస్తుందని, చిన్నప్పటి నుంచే ప్రకృతి పరిరక్షణపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. డ్రోన్ టెక్నాలజీ ద్వారా సీడ్ బాల్స్ వెదజల్లడం వినూత్న కార్యక్రమమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇదే సాంకేతికతను వరదలు, విపత్తుల సమయంలో ఆహారం, మందులు వంటి అత్యవసర వస్తువులను చేరవేయడానికి కూడా విజయవంతంగా వినియోగిస్తున్నామని తెలిపారు. ఆధునిక సాంకేతికతను పర్యావరణ పరిరక్షణకు ఉపయోగించడం అభినందనీయమన్నారు. పల్నాడు జిల్లా అటవీశాఖ అధికారి కృష్ణప్రియ మాట్లాడుతూ, అటవీ విస్తీర్ణాన్ని పెంచేందుకు సీడ్ బాల్స్ డిస్పర్సల్ వంటి కార్యక్రమాలు సమర్థవంతంగా ఉపయోగపడతాయని చెప్పారు. ప్రజలు ముఖ్యంగా విద్యార్థులు ప్రకృతి పరిరక్షణలో భాగస్వాములు కావాలని, మొక్కల సంరక్షణను సామాజిక బాధ్యతగా స్వీకరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు సీడ్ బాల్స్ తయారీ, వాటి వినియోగం, డ్రోన్ ద్వారా విత్తనాల పంపిణీ విధానంపై ఆసక్తి కనబరిచారు.



నా ఇష్టమైన ప్రదేశానికి మళ్లీ వచ్చేశా..

టాలీవుడ్‌లో ఎన్నో హిట్ చిత్రాలతో స్టార్ హీరోయిన్‌గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కథానాయిక రకుల్ ప్రీత్ సింగ్. ఫిట్‌నెస్‌కు ఎంతో ప్రాధాన్యమిచ్చే ఈ భామ, తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో రాయల్ బ్లూ స్పోర్ట్స్ బ్రా, కంప్రెషన్ లెగ్గింగ్స్‌లో అదిరిపోయే వర్కవుట్ పిక్స్ షేర్ చేశారు. దాదాపు ఏడాదిన్నర క్రితం వర్కవుట్ సమయంలో తీవ్ర గాయానికి గురై జిమ్‌కు దూరమైన రకుల్, మళ్లీ జిమ్‌లో అడుగుపెట్టిన సందర్భంగా సుదీర్ఘమైన ఎమోషనల్ నోట్‌ను పంచుకున్నారు. ఆ వివరాలు ఇలా వున్నాయి. తన గాయం, రికవరీ ప్రయాణం గురించి పంచుకుంటూ.. “ప్రతి ఒక్కరి జీవితంలో ఊహించని అధ్యాయాలు ఉంటాయి. నా విషయంలో అది ఒక గాయం రూపంలో వచ్చింది. రోజురోజుకూ నా శరీరాన్ని దృఢంగా మార్చుకోవాలనుకుంటున్న సమయంలో ఒక గాయం నన్ను పూర్తిగా ఆపేసింది. కేవలం నొప్పే కాదు, నా జీవితంలో ఎంతో కీలకమైన జిమ్‌కు దూరమవ్వడం నన్ను తీవ్రంగా కలిచివేసింది. ఇక జిమ్ అంటే కేవలం వర్కవుట్ చేసే ప్రదేశం మాత్రమే కాదు, నా మైండ్‌ను క్లియర్ చేసుకునే ప్రశాంతమైన చోటు” అని రకుల్ ఎమోషనల్ అయ్యారు. ఓపిక, కోలుకోవడం నేర్పిన పాఠాలు: గాయం నుంచి కోలుకునే క్రమంలో తానెంతో నిరాశకు గురయ్యానని, కానీ శరీరం కోలుకోవడానికి సమయం పడుతుందని అర్థం చేసుకున్నానని రకుల్ తెలిపారు. “వర్కవుట్స్ నేర్పని అనేక విషయాలను నా రికవరీ సమయం నేర్పించింది. ఇక మనసుకు ఎంత వేగంగా వెళ్లాలని ఉన్నా ఓపిక పట్టడం నేర్చుకున్నాను. బలం అనేది కేవలం భారీ బరువులు ఎత్తడంలోనే ఉండదు, ఒక్కోసారి శరీరం కోరుకునే విశ్రాంతిని ఇవ్వడంలోనూ ఉంటుందని గ్రహించాను. చిన్న చిన్న మార్పులనే విజయాలుగా భావించడం మొదలుపెట్టాను” అని రాసుకొచ్చారు. జిమ్‌లోకి మళ్లీ అడుగుపెట్టిన అనుభూతిని వివరిస్తూ.. “దాదాపు ఏడాదిన్నర తర్వాత మళ్లీ జిమ్‌లోకి అడుగుపెట్టడం చాలా సుపరిచితంగా, సుదీర్ఘ ప్రయాణం తర్వాత సొంత ఇంటికి తిరిగొచ్చినట్టుగా ఉంది. అయితే ఐదేళ్ల క్రితం జిమ్ బయటకు వెళ్లిన రకుల్, ఇప్పటి రకుల్ ఒకరు కారు. సరికొత్త అనుభవాలు, పాఠాలతో కొత్త దృక్పథంతో మళ్లీ ప్రయాణం మొదలుపెడుతున్నాను. ఇక పాత రకుల్‌ను నేనేమీ ఛేజ్ చేయడం లేదు.. ఆ చాప్టర్ ముగిసింది. ఒక బలమైన ఆలోచనతో మళ్లీ కొత్తగా మొదలుపెడుతున్నాను” అని రకుల్ స్పష్టం చేశారు.

‘దేశముదురు’ ఛాన్స్ వదులుకోవడం అక్కినేని హీరో తప్పిదమా?

తెలుగు చిత్రసీమలో నటులు కథల ఎంపిక విషయంలో ఎన్నో నిర్ణయాలు తీసుకుంటారు. కొన్నిసార్లు మిస్ అయిన కథలు వేరే హీరోల వద్దకు వెళ్ళి బ్లాక్‌బస్టర్ హిట్స్‌గా నిలుస్తుంటాయి. అలాంటి ఘటనే అక్కినేని హీరో సుమంత్ కెరీర్‌లోనూ జరిగింది. మాస్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ తెరకెక్కించిన సంచలన చిత్రం దేశముదురు కథ ముందుగా సుమంత్ దగ్గరకే వచ్చింది. అయితే ఈ కథను తాను వదులుకోవడంపైనా.. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటనపైనా సుమంత్ తాజాగా చేసిన వ్యాఖ్యలు ఫిలిం వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీశాయి. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో సుమంత్ మాట్లాడుతూ.. పూరి జగన్నాథ్ తనకి దేశముదురు కథ చెప్పిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ సినిమా బహుశా నేను చేసి ఉంటే అంతగా ఆడేది కాదేమో! అది కేవలం అల్లు అర్జున్ చేస్తేనే ఆ స్థాయిలో ఆడుతుంది! అని సుమంత్ చాలా నిజాయితీగా.. నవ్వుతూ చెప్పారు. తన బలాలు, పరిమితులపై సుమంత్‌కి ఉన్న అవగాహనను ఈ సమాధానం స్పష్టం చేస్తోంది. సాధారణంగా సుమంత్ వర్సనాలిటీ చాలా క్లాస్‌గా, సెన్సిటివ్‌గా ఉంటుంది. మరి అలాంటి హీరో దేశముదురు లాంటి పూర్తిస్థాయి మాస్ పాత్రను ఛాలెంజింగ్‌గా తీసుకుని చేసి ఉంటే ఆయన కెరీర్ మరోలా ఉండేదేమో అనే అభిప్రాయాలు కూడా ఉన్నాయి. పూరి జగన్నాథ్ ఎలాంటి హీరోనైనా తనదైన శైలిలో మాసీగా ఎలివేట్ చేయగల దిట్ట. అయితే అల్లు అర్జున్‌లోని ప్రత్యేకమైన ఎనర్జీ, డ్యాన్స్‌లు, బాడీ లాంగ్వేజ్ ఆ పాత్రకు ప్రాణం పోశాయనడంలో ఎలాంటి సందేహం లేదు. అదే సమయంలో తన తదుపరి చిత్రం న్యూటన్స్ థర్డ్ లా ప్రమోషన్ల గురించి అడిగిన ప్రశ్నకు కూడా సుమంత్ అంతే వేగంగా.. బ్యాలెన్స్‌డ్‌గా సమాధానమిచ్చారు. ప్రమోషన్లలో అతిగా స్టేట్‌మెంట్లు ఇవ్వడం సినిమాపై భారం (బర్డెన్) కాదా అని జర్నలిస్ట్

అడగ్గా.. నేను ఎప్పుడూ కొంచెం మోడరేట్‌గా, బ్యాలెన్స్‌డ్‌గా మాట్లాడే రకాన్ని. కానీ మా దర్శకుడు రాజేష్ సినిమాపై చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. అందరి వ్యక్తిత్వాలు ఒకేలా ఉండవు.. కొందరు తమ నమ్మకాన్ని బయటకు బిగ్గరగా చెప్తారు అని వివరించారు. ఏది ఏమైనా... సినీ పరిశ్రమలో సక్సెస్ సాధించడం ఎంత ముఖ్యమో... ఇతరుల ప్రతిభను గుర్తించి గౌరవించడం కూడా అంతే ముఖ్యం. దేశముదురు విజయంలో అల్లు అర్జున్ కష్టాన్ని, ఎనర్జీని మనస్ఫూర్తిగా అంగీకరించిన సుమంత్ నిజాయితీ ప్రశంసనీయం. తన స్వభావాన్ని కాపాడుకుంటూనే... తోటి కళాకారులను, దర్శకుల ఉత్సాహాన్ని గౌరవించే సుమంత్ ఆలోచనా విధానం నేటితరం హీరోలకు ఆదర్శంగా నిలుస్తుంది. న్యూటన్స్ థర్డ్ లా టీజర్, ట్రైలర్ ఆకట్టుకున్నాయి. సుమంత్ కి నటుడిగా మంచి పేరొస్తుందని కూడా అంచనాలు ఏర్పడ్డాయి.

అబ్బవరం నేర్పిస్తున్న పాఠం

ఏ రంగంలో అయినా సరే సక్సెస్ సాధించడం కంటే దాన్ని నిలబెట్టుకోవడమే చాలా కష్టం. అందులోనూ సక్సెస్ రేట్ చాలా తక్కువగా ఉండే, సక్సెస్ అన్నది గాల్లో దీపంలా ఉండే ఫిలిం ఇండస్ట్రీలో ఇది ఇంకా కష్టం. ఒక దశలో మంచి ఫాలోయింగ్ తెచ్చుకుని ఆ తర్వాత కనుమరుగైపోయిన హీరోలు చాలామందే ఉన్నారు. 2000 ప్రాంతంలో యూత్‌లో తిరుగులేని ఫాలోయింగ్ తెచ్చుకున్న తరుణ్, ఉదయ్ కిరణ్ తర్వాత ఎలా డౌన్ అయిపోయారో ముందుతరం ప్రేక్షకులకు బాగానే గుర్తుంటుంది. వారికి ముందు, తర్వాత కూడా అలాంటి హీరోలున్నారు. ఇక్కడ కీలక పాత్ర పోషించేది జడ్జిమెంట్ స్కిల్సే. ఎలాంటి కథలు ఎంచుకుంటారన్న దాన్ని బట్టే కెరీర్ నిర్ణయమవుతుంది. డబ్బు కోసమో లేదంటే మొహమాట పడో లేదా కథలను సరిగా అంచనా వేయకపోవడం వల్లో తప్పటడుగులు పడితే.. కెరీర్ తిరగబడిపోతుంది. టాలీవుడ్ యువ కథానాయకుడు కిరణ్ అబ్బవరం కూడా ఒక దశలో ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొన్నాడు. రాజావారు రాణివారు, ఎస్ఆర్ కళ్యాణమండపం చిత్రాలతో మంచి గుర్తింపు సంపాదించిన తర్వాత సెబాస్టియన్, నేను మీకు బాగా కావాల్సిన వాడిని, మీటర్, రూల్స్ రంజన్ లాంటి పేలవమైన సినిమాలు చేశాడు. మధ్యలో సమ్మతమే, వినరో భాగ్యము విష్ణు కథ సినిమాలతో పర్వాలేదనిపించినా.. పైన చెప్పుకున్న చిత్రాలు మాత్రం అతడి కెరీర్‌ను బాగా దెబ్బ తీశాయి. ముఖ్యంగా మీటర్, రూల్స్ రంజన్ సినిమాలు చూసిన ప్రేక్షకులు హాహాకారాలు చేస్తూ బయటికి వచ్చారు. కిరణ్ మీద నమ్మకం కోల్పోయారు. సోషల్ మీడియాలో తనపై విపరీతంగా ట్రోలింగ్ జరిగింది. ఆ దశలో బ్రేక్ తీసుకుని కెరీర్‌ను చక్కదిద్దుకున్న తీరు స్ఫూర్తిదాయకం. బాగా టైం తీసుకుని చేసిన ‘క’ సినిమాతో కిరణ్ మళ్లీ బలంగా బౌన్స్ బ్యాక్ అయ్యాడు. దాని కంటే ముందు కెరీర్ పేలవ దశలో ఉండగా ఓకే చేసిన ‘దిల్ రుబా’ దెబ్బ కొట్టినా.. ‘కే ర్యాంప్’తో మళ్లీ సక్సెస్ సాధించాడు. ఇప్పుడు ‘చెన్నై లవ్ స్టోరీ’తో కెరీర్లో అతి పెద్ద విజయం దిశగా అడుగులు వేస్తున్నాడు. ఒక దశలో కిరణ్ సినిమా అంటే పట్టించుకోని ప్రేక్షకులు.. ఇప్పుడు తన సినిమా అంటే ఏదో ప్రత్యేకత ఉంటుందనే నమ్మకంతో థియేటర్లకు వస్తున్నారు. క.. కే ర్యాంప్.. చెన్నై ల‌వ్ స్టోరీ.. ఈ మూడు చిత్రాల్లో ఒకదానికి ఇంకోదానికి పోలిక లేని విధంగా వైవిధ్యం చూపించి కిరణ్ తన ప్రత్యేకతను చాటుకున్నాడు. తనకంటూ ఫ్యాన్ ఫాలోయింగ్, మార్కెట్ క్రియేట్ అయ్యాయి. మిడ్ రేంజ్ స్టార్లలో ఒకడిగా ఎదుగుతున్నాడు. తర్వాత తన లైనప్ కూడా ఆసక్తికరంగా ఉంది. స్వీయ దర్శకత్వంలో ఒక డిఫరెంట్ మూవీ చేస్తున్న కిరణ్.. తర్వాత సుకుమార్ క్యాంపులోకి అడుగు పెడుతున్నాడు. సుక్కు అసిస్టెంట్ వీర కోగటం దర్శకత్వంలో రాయలసీమ బ్యాక్ డ్రాప్ లో ఒక థ్రిల్లర్ చేస్తున్నాడు. డియర్ కామ్రేడ్ ఫేమ్ భరత్ కమ్ముల దర్శకత్వంలో గువ్వల చెరువు ఘాట్ అనే వెబ్ సిరీస్ కూడా చేస్తున్నాడు. ఒకసారి కింద పడ్డాక అబ్బవరం లేచి నిలబడ్డ తీరు.. కథల ఎంపికలో చూపిస్తున్న నైపుణ్యం ఇండస్ట్రీలో యువ కథానాయకులకు ఒక స్ఫూర్తి పాఠమే.

స్టార్ హీరోయిన్ల కొత్త ట్రెండ్‌లో మహానటి కూడా!

తెలుగు సినీ పరిశ్రమలో ఒకప్పుడు స్పెషల్ సాంగ్స్ అంటే స్పెషల్ గా ఆ ఇమేజ్ ఉన్న హీరోయిన్లకే పరిమితమయ్యేవి. అయితే గత కొన్నేళ్లుగా ఆ పరిస్థితి పూర్తిగా మారుతోంది. కథలో ప్రాధాన్యం ఉంటే, స్టార్ హీరోయిన్లు కూడా స్పెషల్ సాంగ్స్ కు ముందుకు రావడం ఇప్పుడు కొత్త ట్రెండ్‌గా కనిపిస్తోంది. కమర్షియల్ సినిమాల్లో ఒక స్పెషల్ సాంగ్ ఆడియన్స్ ను థియేటర్లకు రప్పించే మెయిన్ ఎట్రాక్షన్ గా మారడంతో, అగ్ర హీరోయిన్లు కూడా అలాంటి ఛాన్సుల‌ను పూర్తిగా రిజెక్ట్ చేయడం లేదు. ఈ మార్పుకు గతంలో పలువురు స్టార్ హీరోయిన్లు నాంది పలికారు. పుష్ప సినిమాలో సమంత చేసిన ఊ అంటావా అనే స్పెషల్ సాంగ్ దేశవ్యాప్తంగా ఎంతటి ఆదరణ పొందిందో తెలిసిందే. తర్వాత పుష్ప2 లో కిస్సిక్ సాంగ్ చేసి శ్రీలీల కూడా దేశవ్యాప్తంగా మంచి క్రేజ్ ను అందుకుంది. అదే విధంగా తమన్నా కూడా కమర్షియల్ సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ ద్వారా తన డ్యాన్స్ సామర్థ్యాన్ని నిరూపించుకుని, కొత్త తరహా అవకాశాలను అందుకుంది. ఈ నేపథ్యంలో ఇప్పుడు కీర్తి సురేష్ కూడా అలాంటి అడుగు వేయబోతుందనే డిస్కషన్ ఇండస్ట్రీలో ఆసక్తికరంగా మారింది. కీర్తి సురేష్‌ను ఇప్పటివరకు యాక్టింగ్ కు ప్రాధాన్యమున్న క్యారెక్టర్లలోనే ఆడియన్స్ ఎక్కువగా చూశారు. నేషనల్ అవార్డు అందుకున్న తర్వాత కూడా ఆమె తన పాత్రల ఎంపికలో కథకే ఎక్కువ ప్రాధాన్యమిస్తూ వచ్చారు.అయితే ఇటీవల ఆమె సెలెక్ట్ చేసుకుంటున్న ప్రాజెక్టులను గమనిస్తే, కమర్షియల్ ఎంటర్‌టైనర్ల పై కూడా ఈక్వల్ గా ఫోకస్ పెట్టినట్లు కనిపిస్తోంది. అలాంటి సమయంలో నేచురల్ స్టార్ నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ది ప్యారడైజ్ లో కీర్తి స్పెషల్ సాంగ్ చేస్తున్నట్టు వినిపిస్తున్న వార్తలు ఆమె కెరీర్‌లో కొత్త మలుపుగా మారే అవకాశాన్ని సూచిస్తున్నాయి. ప్రస్తుతం పాన్ ఇండియా మార్కెట్‌లో సినిమాల ప్రమోషన్ విధానాలు కూడా వేగంగా మారుతున్నాయి. ఒక మంచి సాంగ్, వైరలయ్యే డ్యాన్స్ నంబర్ లేదా సోషల్ మీడియాలో ట్రెండ్ అయ్యే విజువల్ సాంగ్ ఆ సినిమాకు రిలీజ్ కు ముందే భారీ హైప్ ను తీసుకురాగలుగుతోంది. అందుకే దర్శకనిర్మాతలు కూడా స్పెషల్ సాంగ్స్‌ను కేవలం అడిషినల్ ఎట్రాక్షన్ గా కాకుండా మార్కెటింగ్ స్ట్రాటజీలో భాగంగా ఉపయోగిస్తున్నారు. స్టార్ హీరోయిన్ల భాగస్వామ్యం ఈ సాంగ్స్ కు మరింత వాల్యూని తీసుకొస్తోంది. అయితే ఇలాంటి డెసిషన్ ఒక్కోసారి రిస్క్ కూడా అవుతుంది. ఆడియన్స్ దానిని కథకు అవసరమైన దానిగా చూస్తే సదరు హీరోయిన్ ఇమేజ్‌కు అది ప్లస్ అవుతుంది. అదే కేవలం కమర్షియల్ హంగుల కోసమే అనిపిస్తే విమర్శలు ఎదురయ్యే అవకాశమూ ఉంటుంది. అందుకే స్పెషల్ సాంగ్ సక్సెస్ అనేది కేవలం స్టార్ హీరోయిన్ స్టేటస్ పైన మాత్రమే కాకుండా, ఆ సాంగ్ సినిమాలో ఎంత వరకు సరిపోయిందనే దానిపైనే ఆధారపడి ఉంటుంది. అందుకే కీర్తి సురేష్ తీసుకున్న ఈ డెసిషన్ సాధారణ కమర్షియల్ స్టెప్‌గా మిగిలిపోతుందా, లేక ఆమె కెరీర్‌లో మరో కొత్త దశకు నాంది పలికే టర్నింగ్ పాయింట్‌గా నిలుస్తుందా అన్నది ఇప్పుడు ఇండస్ట్రీలో ఇంట్రెస్టింగ్ డిస్కషన్ గా మారింది. ఈ ట్రెండ్‌ను ఆమె ఎంత సమర్థంగా ఉపయోగించుకుంటారో, ఆడియన్స్ దాన్ని ఎలా స్వీకరిస్తారో రాబోయే రోజుల్లో క్లారిటీ రానుంది.

స్టన్నింగ్ మేకోవర్: అగ్గి రాజేసిన రాశీ ఖన్నా

టాలీవుడ్, బాలీవుడ్‌లలో తనదైన నటన, గ్లామర్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కథానాయిక రాశీ ఖన్నా. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే ఈ అందాల భామ... తన లేటెస్ట్ ఫొటోషూట్‌లతో అభిమానులను అలరిస్తుంటుంది. తాజాగా రాశీ తన ఇన్‌స్టాగ్రామ్ లో షేర్ చేసిన బ్లాక్ అండ్ బోల్డ్ లుక్ ఫోటోలు ప్రస్తుతం ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. నలుపు రంగు దుస్తుల్లో రాశీ ఖన్నా ఒలికించిన సొగసులు అభిమానులను, నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ ప్రత్యేకమైన ఫొటోషూట్ కోసం ఈ దిల్లీ బ్యూటీ ధరించిన అవుట్‌ఫిట్... మేకప్ తన అందాన్ని మరింత రెట్టింపు చేశాయి. ఫర్ యువర్ రిఫరెన్స్! అనే క్యాప్షన్‌తో పాటు తన స్టైలిస్ట్ శీఫా జే గిలానీ, మేకప్, హెయిర్ అండ్ ఫొటోగ్రఫీ టీమ్‌కి కృతజ్ఞతలు తెలుపుతూ టేక్స్ ఏ విలేజ్‌అని పోస్ట్ చేశారు. బ్లాక్ డ్రెస్‌లో రాజసం ఉట్టిపడేలా రాశీ ఇచ్చిన ఫోజులు, స్టైలింగ్ న భూతో నభవిష్యతి అన్నట్లుగా ఉన్నాయని అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఈ ఫొటోలు పోస్ట్ చేసిన కొద్ది నిమిషాల్లోనే సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అందాల రాశీఖన్నా అభిమానులు, నెటిజన్లు వేల సంఖ్యలో లైకులు, కామెంట్లతో రీ-పోస్ట్‌లు చేస్తున్నారు

సెకండ్ ఇన్నింగ్స్ కలిసిరాని హీరోయిన్స్.. మరి కాజల్...

చిత్ర పరిశ్రమలో ఒకప్పుడు స్టార్ హీరోయిన్లుగా ఏలిన భామలు పెళ్లి లేదా లాంగ్ గ్యాప్ తర్వాత సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించడం సహజం. అయితే రీఎంట్రీలో పూర్వ వైభవాన్ని, అనుకున్న స్థాయి విజయాలను అందుకోవడం అందరికీ సాధ్యపడటం లేదు. భూమిక, లైలా, మీరా జాస్మిన్, లయ లాంటి సీనియర్ హీరోయిన్ల జాబితాలోనే ఇప్పుడు చందమామ కాజల్ అగర్వాల్ కూడా చేరిపోయారా అనే చర్చ టాలీవుడ్‌లో వేడెక్కిస్తోంది..పూర్తి వివరాల్లోకి వెళితే.. గతంలో స్టార్ హీరోయిన్లుగా వెలిగిన భూమికా చావ్లా పెళ్లి తర్వాత క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా రీఎంట్రీ ఇచ్చినా లీడ్ రోల్స్ దక్కలేదు ఇక మొన్న వచ్చిన యుఫోరియా కూడా ఆశించినంత రిజల్ట్ రాలేదు. లైలా, మీరా జాస్మిన్ లాంగ్ గ్యాప్ తర్వాత తిరిగొచ్చినా ఆశించిన అవకాశాలు రాలేదు. ఇక ఇటీవల లయ రెండు సినిమాలతో ఒకే రోజు వచ్చినా, పెద్దగా గుర్తింపు తెచ్చుకోలేకపోయింది. సెకండ్ ఇన్నింగ్స్ ఈ ముద్దుగుమ్మలందరికీ అనుకున్నంతగా కలిసిరాలేదనే చెప్పాలి. పెళ్లి, తర్వాత రీఎంట్రీ ఇచ్చిన కాజల్ అగర్వాల్.. కేవలం కమర్షియల్ పాత్రలకే పరిమితం కాకుండా పర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్ పాత్రలను ఎంచుకున్నారు. అయితే దురదృష్టం ఆమెను మొదటి నుంచీ వెంటాడుతోంది. ‘ఆచార్య’లో ఆమె నటించిన సీన్లు మొత్తానికే ఎడిటింగ్ లో ఎగిరిపోగా, ‘ఇండియన్ 2’ డిజాస్టర్ అవ్వడంతో తదుపరి పార్ట్‌పై ఆశలు అడుగంటిపోయాయి. బాక్సాఫీస్ వద్ద దెబ్బకొట్టిన ప్లాప్‌లు: కాజల్ ప్రధాన పాత్రలో నటించిన ‘సత్యభామ’ చిత్రం ఆమె క్రేజ్‌ను తిరగరాయలేకపోయింది. ఇక ‘కన్నప్ప’ సినిమా కూడా ఆమె కెరీర్‌కు పెద్దగా ఉపయోగపడలేదు. ఇక ఇటీవల వచ్చిన ‘ది ఇండియా స్టోరీ’పై కాజల్ కొండంత ఆశలు పెట్టుకుని, మునుపెన్నడూ లేని విధంగా ప్రమోషన్లు చేసినప్పటికీ ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద తీవ్రంగా నిరాశపరిచింది. రెండో ఇన్నింగ్స్‌లో కాజల్‌కు ‘భగవంత్ కేసరి’ మినహా మరో చెప్పుకోదగ్గ హిట్ పడలేదు. ఇక ప్రస్తుతం ఆమె ఆశలన్నీ నందమూరి బాలకృష్ణ కాంబినేషన్‌లో రాబోతున్న తదుపరి చిత్రంపైనే ఉన్నాయి. మరి ఈ సినిమా అయినా ఆమెకు డ్రీమ్ కమ్‌బ్యాక్ సక్సెస్‌ను అందిస్తుందో లేదో చూడాలి. ఎంతోమంది హీరోయిన్లకు సెకండ్ ఇన్నింగ్స్ సవాళ్లతో కూడుకున్నదిగా మారింది.

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from 6-5-41/A, Arundelpet 5/1, Pasumalai Complex, 1st Floor, Guntur, Andhra Pradesh -522002 Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI. No. APTEL/26/A6182,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com